REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

1-7-66 శుక్రవారం

ఆంధ్రరాజ్యం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 26

మంత్రివర్గ విస్తరణ - శాఖల పునర్విభజన

కామరాజ్‌తో ఏ. సి. సలహాపడ్డారా?

(మా రాజకీయ పరిశీలకుడు)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తన మంత్రివర్గాన్ని విస్తరింప జేస్తారా? మంత్రులమధ్య శాఖలను పునర్వ్యవస్థీకరిస్తారా? ఈ విషయంమై వూహాగానాలు, వదంతులు చాలకాలంగా వినిపిస్తున్నవి. ఈ విషయం మొన్న శాసనసభలోకూడా ప్రస్తావనకు వచ్చింది. ఒక సభ్యుడు నిజమేనా అని ప్రశ్నిస్తే, ముఖ్యమంత్రి మందహాసం జేసి మౌనం వహించాడట. కాని తర్వాత ఈ వదంతులు ఆధారరహితాలని పత్రికల వారికి చెప్పినట్లు వార్తలొచ్చాయి.

పరిస్థితులు, ముఖ్యమంత్రి వర్గంవారిలో కనిపిస్తున్న ఆలోచనలు చూచినప్పుడు మంత్రివర్గ విస్తరణ జరగదు అని ఖండితంగా చెప్పేటీలు లేదేమోననిపిస్తుంది. మంత్రివర్గవిస్తరణ జరగకుండడంకంటే, జరుగుటకే ఎక్కువ అవకాశాలున్నవేమో ననికూడా అనిపిస్తుంది.



హైదరాబాదు దినపత్రికలు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ప్రకటించడమే కాక, కాబోయే మంత్రులంటూ రెండు పేర్లుకూడా ఇచ్చాయి. ఒక దినపత్రిక ప్రధాన విలేఖరి ముఖ్యమంత్రిగారిని కలసుకొని, మంత్రివర్గ విస్తరణనుగూర్చి తన పత్రికలో వచ్చినవార్తను ఎందుకు ఖండించకూడదు అని ప్రశ్నిస్తే, నీవువ్రాస్తే నేనెందుకు ఖండిందాల అనేరకంగా జవాబిచ్చారట. కేవలం దీన్నిబట్టే విస్తరణజరిగి తీరుతుందని చెప్పటకు వీలులేకపోయినా, దీన్ని ఒక సూచనగా తీసుకుంటే పొరపాటు కాబోదు.

ఢిల్లీకి పోతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు

—కొరవ 7 వ పేటీలో



అంధ్ర ప్రజల మధ్య మూడురోజులపాటు గడపిపోయిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

రాష్ట్ర రాజకీయాలలో గోపాలరెడ్డిగారి వైఖరి?

బూర్గుల సానుభూతీ బ్రహ్మానందరెడ్డి పట్లనే?

(మా రాజకీయ పరిశీలకుడు)

ఆ మధ్య ఒక రాష్ట్రస్థాయి రాజకీయ వాది అన్నారు—మాజీ ముఖ్యమంత్రులు, వున్నతస్థాయి ఆంధ్రనాయకులైన శ్రీ వెదా గోపాలరెడ్డి - బూర్గుల రామకృష్ణ రావుగారలు నేటి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిపట్ల సుహృద్భావ

—కొరవ 7 వ పేటీలో

కథ రక్తికట్టిబోతున్నది!

పార్టీపైన, సంస్థపైన తన పలుకుబడిని సుస్థిరంజేసుకుంటున్న ముఖ్యమంత్రి

లక్ష్మీనరసయ్య సంజీవరెడ్డిని విసర్జించక తప్పకపోవచ్చు

(మా హైదరాబాదు విలేఖరి)

బ్రహ్మానందరెడ్డి వర్గంలో, ఇప్పటికీ సంజీవరెడ్డి, సంజీవయ్యగార్ల కలయిక పొసగేదికాదు; త్వరలో విచ్చిన్నం కాక తప్పదన్న విశ్వాసముంది. ఇందుకు చూచుబడుతున్న కారణాల్లో గమనించ దగినది ఒకటుంది: గత ఐదారు సంవత్సరాల్లో సంజీవరెడ్డిగారు, రాష్ట్రంలోని ఫ్యాక్షనులకు, అసైవరులకు (రాయలసీమ, తెలంగాణా జిల్లాల్లో వీరెవరో అందరికీ తెలిసినదే) నాయకుడుగా వారికి సన్నిహితుడయారు. ఇందుకు భిన్నంగా సంజీవయ్య, హరిజనులు అలాంటి ఇతర శ్రామికవర్గాలకు నాయకుడుగా, వారిలో ఆశాజనకుడుగా రూపొందారు. మార్క్సిజంలో నమ్మకం లేకపోయినప్పటికీ, ఈ రెండు వర్గాలు సమైక్యం కావాలనీ, పరస్పర సంఘర్షణ వీరికి కృత్యానుభవాలు అని గుర్తించడం కష్టంకాదు. కాగా రాయలసీమలోని అసైవరులు, సాంఘికంగా వున్నతులైన సంపన్న కుటుంబాలు సంజీవరెడ్డిపైన వత్తిడి తీసుకొని వస్తారు; తీసుకొని వస్తున్నారుకూడా. వారందరికీ హరిజనులు ఇతర శ్రామికులు విశ్వసించడం మిక్కిలి ముండదు కాబట్టి సంజీవయ్యతో మిలాఖత్ వినర్తించమంటారు. పైగా ఇంతవరకు ఏ ఆర్థికసాంఘికవర్గాలు రాజకీయాధికారాన్ని రాష్ట్రమంతటా చలాయిస్తున్నా యో, అవి



తమ అధికారానికి భంగం వాటిల్లకుండా వుండేటందుకు సంజీవరెడ్డి – బ్రహ్మానంద రెడ్డిమధ్య ఐక్యతను, వైరుధ్యాన్ని సహించవు.

ఇలా భావించడానికి కొంత ఆధారం లేకపోలేదు. సంజీవరెడ్డి, సంజీవయ్య వుభయులుకూడా తమ అనుచరవర్గంతో ముందుగా సంప్రదించకుండానే కలిసి పని చేయాలనే నిర్ణయానికి వచ్చారు. వుభయుల అనుచరుల్లోను ఈ నిర్ణయంపట్ల విస్మయం జెందినవారు, నమ్మశింపలేక పోతున్నవారు వలువురు వున్నారు. ఇది ఒకరకంగా గడబిపోశే భాగుండుననుకుంటున్నారంపే కూడా అతిశయోక్తి కాదు. సంజీవరెడ్డివర్గం చేత, నాగా బాధలకు, ఇబ్బందులకు గురి యైన సంజీవయ్య అనుచరులు కర్నూలు, అనంతపురం, కడప, మహబూబునగర్, నిజామాబాదు మొదలైన జిల్లాలోవున్నారు. వీరిని తమతో సమానంగా ఆదరపూర్వకంగా చూడడం సంజీవరెడ్డి అనుచరులకెంతకష్టమో, ఇలాంటి ఆదరణను తమను నిన్నామొన్నటివరకు బాధలకు లోనుచేసిన వారితో పొందడం, సంజీవయ్య అనుచరులకూ అంతే అయిష్టంగా వుంటుంది.

గతవారం సంజీవయ్య, తరువాత సంజీవరెడ్డిగారు హైదరాబాదు వచ్చినప్పుడు, వారిని కలుసుకున్న వారి అనుచరులు ఇలాంటి భావాన్నే వ్యక్తంచేశారు.

—కొరవ 12 వ పేటీలో

క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ట్రైనింగ్, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు సర్టిఫికేటు కోర్సులకు

ప్రవేశ దరఖాస్తులు

Auththorised by the Director of Technical Education Govt. of A. P. HYDERABAD.

(1) వీవింగు - స్పిన్నింగు (కం) అగ్రికల్చర్ (బాలురకు.)

(2) కటింగ్ - టైలరింగ్ - యంబ్రాయిడరీ - నిటిల్‌వర్క్ అండ్ డ్రస్ మేకింగ్ (బాలికలకు.)

అర్హతలు:- 8-వ తరగతిస్థాయి వయస్సు బాలురకు 13 నుండి 18 సం॥ వరకు – బాలికలకు 12 సం॥ నుండి 17 సం॥ వరకు వుండవలెను. అధిక వయస్సుగలవారి విషయమై డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (హైదరాబాద్) వారి వుత్తరువులకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశములీయబడును. శిక్షణపూర్తిచేసి ఉత్తీర్ణులైనవారికి టెక్నికల్ డైరెక్టర్ హైదరాబాదు వారు స్కూలు సూపరింటెండెంటు యొక్క రిపోర్టును బట్టి సర్టిఫికేటు యిచ్చెదరు. వీరు జిల్లా పరిషత్‌లోనూ, పంచాయితీ సమితులలో గవర్నమెంటు సంస్థలలో, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టరు వుద్యోగములకు అర్హులగుదురు. రూ. 1-00 M. O. చేసి దరఖాస్తులు ప్రాస్పెక్టసు పొందవచ్చును. దరఖాస్తు ఫారములు పూర్తిచేసి 10-7-66 తేదిలోగా పంపవలయును. దరఖాస్తులు పూర్తి చేసి పంపినవారు 15-7-66 తేది ఉదయం 10 గంటలకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు సెలక్షన్ కమిటీవారి యెదుట వారి వారి స్కూలు సర్టిఫికేట్లతో హాజరుకావలయును.

హాస్టలువసతికూడా కలదు - ట్రైనింగు కాలపరిమితి 2 సంవత్సరములు.

టి. జయవాణి – ప్రిన్సిపాల్ ఇంచార్జి.

ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌స్కూలు - **కావలి** - నెల్లూరుజిల్లా.

ఒంగోలులో
జమీన్‌రైతు
ప్రతులు
ఈ క్రిందిచోట దొరకును.
శ్రీ పి. సుబ్బయ్యనాయుడు
ఊమానిపాలెం – ఒంగోలు.

సెంట్రింగు సామానులు అమ్మకం వేలం ప్రకటన

ఆదినారాయణ కాంట్రాక్టర్సు కనుపూరు కెనాల్ రెండవమైలుదగ్గర కట్టియుండు అండరుటన్నల్ తాలూకు పూర్తిసెంట్రింగ్ సామానులు సదరు టన్నల్‌వద్ద-పి. రాధా కృష్ణగుప్త, B. L., కమీషనరుగారి సమ క్షములో 7-7-66 తేది వుదయము 9 గంటలకు బహిరంగ వేలం వేయబడును. పాటదారు రూ. 100/- లు ధరావతు కట్ట వలెను. పాట తెగినతోడనే పూర్తిమొత్తం కట్టి వస్తువులను స్వాధీనము చేసుకొనేది. సరియైనపాట (ధర) రానిచో పాట రద్దు చేయుటకు హక్కు గలిగియుండును.

ఉపయోగపెట్టుకొన్న సామానులవివరం:-

తారాపుడ్డు చెక్కలు: 400 C. F. T.
మామిడి చెక్కలు: 1600 చ. అ.
మద్దిరన్నర్లు: 200 C. F. T.
తారాపుడ్డు రన్నర్లు: 14 పురుపులు.
పై వాటికి ఉపయోగ పెట్టిన సపోర్ట్సు చౌకలు.

ఇట్లు - మేనేజింగ్ పార్టనర్:
పి. ఆదినారాయణరెడ్డి.

విజయనగరం డి॥ము॥ కోర్టులో

O. S. No. 14 of 1966.

శ్రీమతి బొల్లేపల్లి రంగనాయకమ్మ—వాది.
శ్రీ వంకధార రామస్వామిశెట్టి—ప్రతివాది.

శ్రీ వంకధార రామస్వామిశెట్టిగారికి
నెల్లూరు.

పై నెంబరు వాది ప్లయింటు పరిహారం నిమిత్తం నీమీద వ్యాజ్యము తెచ్చినందున సదరు దావాకు వ్రాత్యుత్తరం చెప్పగలందు లకు 20-7-66 తేది పగలు 10–30 గంటలకు నీవు స్వతహాగా గాని, వకీలు ద్వారాగాని హాజరై నీ ప్రతివాదమునకు ఆధారముగా నీవు నమ్మదలచిన ఉద్దే శించే దస్తావేజులన్నియు అరోజున హాజరు పర్చవలెను. పైన చెప్పబడిన దినమందు నీవు హాజరు అగుటకు తప్పిపోయే యెడల నీ పరోక్షమందు ఆ వ్యాజ్యము విమర్శచేసి తీర్మానించబడునని తెలుసుకోవలెను.

—జి. బదరీనారాయణమూర్తి,
వాది అడ్వకేటు.

In the Court of the Estates Abolition Tribunal, (District Judge), NELLORE.

T. A. No. 57 of 1965.

వవని లక్ష్మీనరసయ్య —అపిలెంటు.
(3) కోనూరు సుబ్బయ్య (పురప్) ఉరఫ సుబ్బయ్య వగైరాలు – పూరేటిపల్లి – కందుకూరు తాలూకా —రెస్పాండెంట్లు.

ఈ నెంబరున అపిలెంటు 3-8-1965 తేదిన అడిషనల్ అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసరు-నెల్లూరువారు L. Dis 1296/65 నెంబరున స్కాను చేసిన ఉత్తరువుమీద అపీలు దాఖలు చేసుకొన్నందులకు 3-వ ప్రతివాదికి అపీలు నోటీసు నిమిత్తము 11-7-1966 తేదికి వాయిదా వేయబడి యున్నది. కావున సదరు ప్రతివాది ఆనాడు పై కోర్టులో ఖుద్దునగాని, వకీలు ద్వారాగాని హాజరై యేమైన అక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

—యస్. వి. శర్మ,
అపిలెంటు అడ్వకేటు.

★ జమీన్‌రైతు ★

శ్రీ పరాభవ ఆషాఢ శుద్ధ చతుర్దశి ★ శుక్రవారం 1–7–1966

ఇందిరమ్మ పర్యటన

ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ ఈవారంలో మూడురోజులపాటు ఆంధ్రదేశంలోపర్య టించి పోయారు. ఆమె పర్యటన అన్ని విధాల విజయవంతమైనది, ప్రయోజన కరమైనది. ఇందిరమ్మ ఇదివరలో ఎన్నో సార్లు ఆంధ్రకువచ్చింది. కాని ఆరావడం తన తండ్రికి తోడుగామాత్రం జరిగింది. ప్రధానిగా ఆమె రాక ఇది మొదటిది. రాష్ట్రంలో పరిస్థితులు, ప్రజల అభిమ తాలు తెలుసుకునే అవకాశాన్ని ఈ పర్యటన అమెకు పూర్తిగా కల్గించింది.

రాజధానికాక, ఆమె మూడుచోట్లకుపోతే మూడు ముఖ్య సమస్యలు ఆమె దృష్టికి రావడం, వాటిపై ప్రజాభిప్రాయం వెల్లడి కావడం, అవి ఆమె మనసులో నాటు కోనడం జరిగింది. కడపలో క్షామ ప్రాంతాల సమస్య ప్రాముఖ్యం వహిం చింది. అంతకుమునుపే నలుగురు ముఖ్య మంత్రులు తిరుపతిలో సమావేశమై క్షామ ప్రాంతాల సముద్ధరణకు సమష్టి చర్యలు సూచించి వుండడం; రాయల సీమ, నెల్లూరు జిల్లాపరిషత్తు అధ్యక్షులు, శాసనసభ్యులు నివేదికలు సమర్పించడం; ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఈ విష యాన్ని ప్రస్తావించడంవల్ల, ఇందిరా గాంధి ఈసమస్య ప్రాధాన్యతనుగుర్తించే అవకాశం కలిగింది; క్షామ నివారణకు తప్పక సహాయపడగలనని వాగ్దానం చేసింది. అందువల్ల ప్రధాని కడప సందర్శనం, క్షామప్రాంతాలకు లాభ దాయకం కాగలదనే ఆశించవచ్చు.

కడప సభలో నెల్లూరుజిల్లాకు సంబంధించి ఒక శుభసూచన కానవచ్చింది. కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు సోమశిల ప్రాజెక్టు అవసరాన్ని, లాభా లనుగూర్చి ప్రత్యేకంగా వివరించి, కడప జిల్లాకు కొంత నష్టదాయకమైనా, అత్యంత ప్రయోజనకరమైన ఈ ప్రాజె క్టును వ్యతిరేకించకూడదని విజ్ఞప్తిచేశారు. ప్రధాని సమక్షంలో, కేంద్ర మంత్రి సోమశిలనుగూర్చి ప్రస్తావించడం, దాని ప్రాధాన్యతను వివరించడం శుభసూచ కంగా భావిస్తున్నాము; ఆ ప్రాజెక్టుకు, నెల్లూరు జిల్లాకు మంచిరోజులు సమీపిం చాయని అభిప్రాయపడుతున్నాము.

విజయవాడలో డెల్టా జిల్లాల ప్రత్యేక సమస్య ముంపునివారణ. దీనికి ఇది వరకు ఒక కమిటీ నియమింపబడి, 25 కోట్లరూపాయల పథకాన్నొకదాన్ని సూచించివున్నది. ఈ పథకానికి కేంద్రం సహాయంచేస్తే, దేశానికి ఇంకాఎక్కువగా ఆహారధాన్యాలను ఇవ్వగలమని ముఖ్య మంత్రి చెప్పారు. దేశానికి బియ్యం అవ సరాన్ని గుర్తించిన ప్రధాని ఈ ముంపు నివారణ పథకాన్ని అమలు జరపవల సిన అవసరాన్ని గుర్తించకుండా వుండే వీలులేదు. దీనికి సహాయ పడగలనని ఆమె మాటయిచ్చింది.

ఇక ప్రధాని పర్యటన ఆద్యంతాలు పెన్నం బిన సమస్య విశాఖపట్టణం భారీఉక్కు ఫ్యాక్టరీ. హైదరాబాదులో భారీఫ్యాక్టరీ. స్థాపన సాధ్యంకాదని తేల్చిచెప్పివేసిన శ్రీమతి ఇందిరాగాంధి, తన పర్యటనలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈసమస్యకు ఇస్తున్న ప్రాముఖ్యతను గ్రహించి; విశాఖపట్టణ ప్రజల గాఢాభిప్రాయాన్ని ఆందోళనను గమనించి, విశాఖపట్టణ ములో అంత గట్టిగా కాదుఅని చెప్ప లేకపోయింది. విశాఖపట్టణంలో స్త్రీలు, పురుషులు, పిల్లలు, అబాలగోపాలం ఉక్కుఫ్యాక్టరీ కావాలి అనే నినాదంతో దిక్కులు పిక్కటిల్లజేశారు. ఆమెపువమ్మ సించిన వేదికకు ఎదురుగా, అనుక్షణం ఆమెదృష్టిని ఆకర్షిస్తూ, రక్తవర్ణ విద్యుత్ దీపలిఖిత ఉక్కుఫ్యాక్టరీనినాదం మినుకు మినుకుమంటూ జ్ఞాపకం చేస్తుండినది. అందువల్లనే తాను విశాఖ ఉక్కుఫ్యాక్ట రీకి వ్యతిరేకిని కానని, ప్రజల గాఢాభిమ తాన్ని తన మంత్రివర్గ సహచరులకు, ప్లానింగ్‌కమిషన్ సభ్యులకు నివేదించ గలనని చెప్పింది.

విశాఖలో భారీఫ్యాక్టరీ సాధ్యం కాదను టకు ఆమె చెప్పిన కారణం ఎక్కువగా విదేశాలమీద ఆధారపడి, వారిచేతిలో చిక్కుకొనుటకు కాంగ్రెస్‌లోని అతివాద, మితవాదవర్గాలు వ్యతిరేకిస్తున్నవనేది. అందువల్లనే ఈ సమస్య నాల్గవప్రణాళి కకు నిర్ణయమయ్యే మొత్తాన్ని బట్టి వుంటుందని ఆమె వెలిబుచ్చింది. ప్రధాని చెప్పిన ఈ కారణంమాత్రం వాస్తవ మైనదేనని ఒప్పుకోక తప్పదు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కూడా మన శక్తి నిబట్టి పోవడం మంచిదని, అమెరికా దయా దాక్షిణ్యాలమీద ఆధారపడడం శ్రేయస్కరంకాదనే అభిప్రాయాన్ని వ్యక్తంజేశారట. కాని భారీ విద్యుత్ పరి కరాలు ఫ్యాక్టరీవలె, దీన్నిబీబ్బి, ఉత్తర రాష్ట్రాలను సంతృప్తిపరచుటకు ఆంధ్రకు అన్యాయం చేస్తున్నారనే అపోహ తెలుగు ప్రజల్లో, నాయకుల్లో గాఢంగా ఏర్పడి వుంది. అందువల్లనే ఇంతగా ఆందోళన చెందడం, ప్రధానికి ఇంతగా చెప్పు కోవడం. ఏమైనా, ముఖ్యమంత్రి, అఖిల పక్షంగా శ్రీ తెన్నేటి విశ్వనాథం, అన్ని టికిమించి తెనుగు ప్రజలు భారీ ఉక్కు ఫ్యాక్టరీస్థాపన ప్రాణప్రదంగా భావిస్తు న్నట్లు ప్రధానికి చాటారు. ఈ విషయంలో నిర్ణయం జరిగేటప్పుడు, ఆంధ్రను విస్మరించ వీలులేని అభిప్రా యాన్ని ప్రధానిలో కల్గించారు. ఇక దీన్ని క్లిష్టసమస్యజేసి, మైసూరు – మహా రాష్ట్ర సరిహద్దు ఆందోళనవలె అరాజక రూపం ధరింపజేయకుండా, ప్రధాని న్యాయనిర్ణయానికి ఆ సమస్యను వదలి పెట్టడం సముచితంగా వుండగలదని మా అభిప్రాయం.

ఆంధ్రలో సంచరించి, తెలుగు ప్రజలను కలుసుకొని, వారి సమస్యలను అభిప్రా యాలను అవగాహన జేసుకున్న ప్రధాని ఇందిరమ్మకు ధన్యవాదములు చెప్తు న్నాము. ఆమె నాయకత్వంలో ఉక్కు ఫ్యాక్టరీకాని, లేక పరిశ్రమలుకాని, లేక ఏ అభివృద్ధి పథకం విషయంలోకాని ఆంధ్రదేశానికి ఎలాంటి అపకారం జరగ దని ఆశిస్తాము.

ఈవారం విశేషాలు

మైసూరు–మహారాష్ట్ర సరిహద్దు వివా దాలు విస్తారంగానే తయారై కూర్చు న్నాయి. మైసూరులో సత్యాగ్రహాలు, ప్రదర్శనలు, అల్లర్లు, కాల్పులు కొనసా గేంత శోచనీయమైన స్థితి యేర్పడింది. కాంగ్రెస్ శాసనసభ్యులే వీటికి నాయకత్వం నెరపే అధ్వాన్నస్థితికి దారితీసింది. ఒక మైసూరు మంత్రిగారు రాజీనామా గోకి పారేసేంత అనాలోచిత స్థాయికి చేరు కున్నది. ముందు రైళ్ళు ఆపివేశారు, ఆ తర్వాత గుల్బర్గావద్ద రైలు లూటీచేశారు, క్రమంగా ఆందోళన బొర్జ్వారూపందాల్చి అల్లరులు జరగడంతో దావణగిరి, హరి హర్‌లలో పోలీస్ కాల్పులుజరిగి నలుగురు వ్యక్తులుదుర్మరణంపాలుగావడం జరిగింది.

ఇంతకూ ఎందుకు జరుగుతున్నట్లు యీ వుద్యమాలు? మైసూరు – మహారాష్ట్ర సరి హద్దువివాదం పరిశీలించేందుకు దర్యాప్తు సంఘాన్ని నియమించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీసుకున్న నిర్ణయం యీ అలజడికి కారణం. ఇంకా సంఘాన్ని నియ మించాలేదు, యే సిఫారసూ చేయాలేదు. కేంద్రం యే నిర్ణయమూ చేయనూలేదు. ఇంతలోనే ఏదో కొంపమునిగిపోయినట్లు యీ వుద్యమం, యీఆందోళన! స్థూలంగా భాషా ప్రాతిపదికపై మైసూరు – మహా రాష్ట్రాల పునర్నిర్మాణం యెప్పుడో జరిగిపోయింది. మహారాష్ట్ర వాదిపై తిరిగి పరిశీలన జరపాలని నిర్ణయించడంలో నబబులేదు. తిరిగి యిప్పుడు దీన్ని తిరగదోడాలనే ఆలోచనలో అంతకన్నా సబబులేదు. సరిహద్దు సంఘాన్ని నియ మించాలనే నిర్ణయం యిప్పుడు మళ్ళీ మార్చుకుంటే మహారాష్ట్రలో ఒక ఆందోళ నోద్యమం తలెత్తదా? దీనికి అంతెక్కడ? అక్కడ మళ్ళీ కాల్పులు, మరణాలు జరగవా?

ఈ సందర్భంలో ఒక రచయిత వ్రాసిన పుస్తకం జ్ఞాపకం వస్తున్నది. "The Politics of Agitation" అని దాని పేరు. "ఆందోళనోద్యమ రాజకీయాలు". ఇట్లాంటి చిల్లర ఆందోళనల పేరుతో స్వాతంత్ర్యం వచ్చిన యీ పదిహేనేళ్లలో ఎన్ని ప్రదర్శనలు, ఎన్ని ఆందోళనలు, అల్లరులు జరిగి యెందరో లక్షలాది అమా యకులు మరణించిన వుదంతాలను ఆయన పేర్కొన్నారు! వీటికి విముక్తిలేదా?

* * *

ఒరిస్సా కాంగ్రెస్ రాజకీయాలు మళ్ళీ వొక మలుపుతిరిగి కూర్చొన్నవి. పి.సి.సి. కార్యవర్గంనుండి 7 మంది శాసనసభ్యులను అరేళ్లపాటు కాంగ్రెస్‌నుండి బహిష్కరిం చేశారు. డాక్టర్ హరేకృష్ణమెహతాబ్‌పై చర్యతీసుకోవాలని ఎ.ఐ.సి.సి.కి సిఫార్సు చేస్తూ ఉత్కళకాంగ్రెస్ తీర్మానంచేసింది. అంతేకాదు ప్రదేశ్ ఎన్నికల సంఘానికి ఎంతమంది సభ్యుల్ని ఎన్నుకోవాల్నో నిర్ణయించి నియమించేందుకు శ్రీ బిజూ పట్నాయక్‌కు సర్వాధికారాలు దఖలు పరుస్తూ, బిజూను ఆకాశానికి పొగిడేస్తూ మరో తీర్మానం; ఒరిస్సా మాజీ ముఖ్య మంత్రి శ్రీ బీరేన్‌మిత్రాను ఎ.ఐ.సి.సి. సభ్యుడుగా ఎన్నుకొంటూ మరో తీర్మానం ఆమోదించేసుకొన్నారు. ముకాముకిరాజ కీయాలు అక్కడయిద్దాకాండ విస్తున్నాయి.

—తరువాత 12 వ పేజీలో

అంతరిస్తున్న నెల్లూరు అందచందాలు

"ఎదుగుతున్న పేద పిల్లలతో
ఎదగలేని గౌనులాగ
పెరుగుతున్న జనాభాతో
పెరగలేని మనటౌను"—

ఒక ఆధునిక కవిగారి గేయంలోని వొక చరణం యిది. ఆంధ్రనగరాలల్లో దేని ముఖమైనా చూచినప్పుడు చటుక్కున జ్ఞాపకమొచ్చే చరణం యిది. ఇప్పుడు నెల్లూరు నగరంకూడా దాదాపు యీ అవస్థలోకే దిగజారిందనడంలో అతిశయోక్తి లేదేమోననిపిస్తుంది.

'నెల్లూరు చాల అందమైన నగరం, ఆంధ్ర నగరాల్లో నెల్లూరు నిజంగా నాజూకైన నగరం'–అని యిటీవలదాక యితరుల చాలమంది చాలా తరచుగా అంటుంటే, మనం వింటుండేమాట. 'నెల్లూరుటవుణ్ ది బెస్ట్'–అని కాబోలు అలనాడు శ్రీ సి. ఎం. త్రివేది అంతటివారు అన్న మాట. ఇప్పుడు యీ మాటల్లో యేవొక్క దానికీ అర్థంపర్థం లేకుండా పోతున్న దేమోననిపిస్తుంది.

ఈ వాస్తవాన్ని చెప్పడానికి నెల్లూరులోని లోలోపలి వీధులు, రోడ్లకు వెళ్లనక్కర లేదు; నెల్లూరు నాజూకుకు దర్పణప్రాయ మైన నెల్లూరునగర జీవననాడికి కీలక కేంద్రమైన ట్రంకురోడ్డు మొఖంచూస్తేనే చాలు–యీ గడ్డుసత్యం వెంటనే బోధ పడకపోదు. నెల్లూరునగరం పొలిమేరలు లేకుండా యెంతగానో పెరిగిపోతున్నం దువల్ల యీ ట్రంకురోడ్డుమీద నానాటికీ రద్దీ రాపిడియెక్కువవుతూ యిరుకైపోతు న్నది. పేరుకు ఫుట్‌పాత్‌లు వున్నాయి గాని, వాటిమీద తాటాకు పందిళ్ళువేసి, సైకిళ్లుపెట్టి, నానారకాల సామంకాలపు సంచారషాపులుపెట్టి యధేచ్ఛగా ఆక్రమి స్తుండడంవల్ల యిది నానాటికీ క్రిక్కిరిసి పోతున్నది, నడవడానికే వీలుగాకుండా పోతున్నది.

ఈ ట్రాఫిక్ రద్దీ యిబ్బందులను గమనించే కాబోలు – నేతాజీ విగ్రహం కూడలివద్ద రోడ్డుకు యిరుపైపులా ఆక్రమణలుతీసేసి వెడల్పు చేయాలనడం, పుయ్యాలకాల్వను పూర్తిగా పూడ్చివేసి రోడ్డును సువిశాలం చేసివేయ ప్రారంభించడం, సెంట్రల్ బ్యాంకు ప్రాంతంలో మల్లప్ప మురుగు కాల్వనుపూడ్చి రోడ్డును బాగా వెడల్పు చేసే కార్యక్రమాన్నికూడా కొనసాగిం చడం చూస్తుంటే మున్సిపాల్టీవారు యిన్నాళ్లకైనా ట్రంకురోడ్డును విశాల పర్చే వుద్యమాన్ని ప్రారంభించారనే చెప్పవల్సి వస్తున్నది. ఈ పనులన్నీ పూర్తయిననాడు యీ రాచబాట కొంచెం విశాలమై, ట్రాఫిక్‌కు కొంత సౌకర్యం యేర్పడగలదనే ఆశ జనిస్తున్నది.

అయితే యీ ఆశ మరుక్షణమే అడియాశ కావల్సివస్తున్నది. కాల్వలుపూడ్చి ఆక్ర మణలు తొలగించి, యీ విశాలం చేయ బడినచోట్ల మున్సిపాల్టీవారు వరసగా కొన్నిగదులు నిర్మించి షాపులు, పగై రాలు పెట్టుకునేందుకు బాడుగలకిచ్చి ఆదాయం పెంచుకునే కక్కుర్తి ఆలోచ నలు చేస్తున్నట్లున్నారు. మున్సిపాల్టీ ఆదాయం యితోధికంగా పెరిగినప్పుడు తమకు మరిన్ని సౌకర్యాలు కలుగజేసే స్తోమత వుంటుందని వాదించుకోవచ్చు గాని, దీనివల్ల రోడ్డు షాపులమయమై పోయి మరింత రద్దీకి దారితీసే దురవస్థ యేర్పడి తీరుతుంది. రోడ్ల అందచందాలు అంతరించిపోతాయి, తొను మళ్ళీ మున నష్టంగా తయారై తీరుతుంది. నిరంతరం పెరుగుతున్న నగరం జనాభా కనీసం రోడ్డుమీదనడిచేదానికి వీలులేకుండా పోతుందేమోననిపిస్తుంది.

కనుక పెరుగుతున్న నగరం అవసరాలను దృష్టిలో వుంచుకొని మన మున్సిపాల్టీ వారు యీరకం కక్కుర్తి ఆలోచనా పర త్వని మానుకోవడం వుచితంగా కనపడు తుంది. ఒక దూరదృష్టితో తొమను అందంగా, సర్వసౌకర్యయుతంగా చేయా లనేధోరణిలో వ్యవహరించడం మంచిది. మమ్మల్ని అడిగితే, యీరకంగా ట్రంకు రోడ్డును విశాలపర్చినచోట్ల రోడ్డును విశా లంగానేవుంచి, అక్కడక్కడా ఖాళీ స్థలాల్లో అవసరమైనచోట్ల యూరినల్సు, మరుగుదొడ్లు యేర్పరిచి రోడ్ల పారిశుద్ధ్యా నికి తోడ్పడవల్సిందిగా విజ్ఞప్తి చేస్తు న్నాము. ప్రస్తుతం యివిలేని కొరత నగరంలో ఎంతగానో కనపడుతున్న దని మన మున్సిపాల్టీవారు దృష్టిలో వుంచుకొని వ్యవహరిస్తారాలు.

లోకసంచారి

★ బర్మాకు కమ్యూనిస్టు చైనా ప్రమాదాన్ని నియంత నెవిన్ గుర్తించాడు!

★ తూర్పు బంగాళాన్ని చైనాకు దత్తం చేసి కూర్చుంటాడా ఆయూబ్?

★ డీగాల్‌కు రష్యా బ్రహ్మరథం!

★ రష్యా-అమెరికాలు కలిసి వీత్నాం సమస్యను పరిష్కరించుకుంటాయి

★ సుహర్తాయే సర్వాధికారి!

మనం సమీక్షించే వారంలోని ముఖ్యాంశం: బర్మాలో మార్పు. సాక్ష్యం: 'హిందూ' 24 జూన్ 1966 పత్రికలో రంగూన్‌నుంచి 'ఒక ప్రత్యేక విలేఖరి' పంపిన వృత్తాంతం. ఇందులో అనేకమైన అంశములున్నవి. మనం ముఖ్యంగా గమనించదగినదీ అంశం: "బర్మాకు కమ్యూనిస్టు చైనావల్లవుండే ప్రమాదం నియంత నెవిన్ అందరికంటె స్పష్టంగా తెలుసుకుని వున్నాడు; దానిని ప్రకటిస్తున్నాడు. బర్మాలోవుండే చైనీయుల సమస్య తానెరుగును. తనసీతినిగూర్చి అమెరికాలో, పాశ్చాత్యరాజ్యాలలో అపోహ కలిగింది. అట్టి అపోహను తొలగించడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడు."

• • •

బర్మాదాటితే సింగపూర్, మలేషియా సీమలున్నవి. ఇవి మనకు సన్నిహితము లైనవి. సింగపూర్ బర్మావలె, మనవలె అలీనంగా వున్నది. మలేషియా అట్లా లేకున్నా చైనా దుర్మార్గాన్ని బహిరంగంగా ఖండిస్తూ వున్నది.

మనపక్కలో బల్లెంమాత్రం చైనాతో పొత్తు మానలేదు. రుమేనియాలో శృంగభంగం పొంది, చైనా ప్రధాని పాకిస్తాన్ వస్తున్నాడు. ఇప్పటికే పాక్ ప్రభువులపై అమెరికా-రష్యాల ఒత్తిడి ఎక్కువైవున్నది. భుట్టో తత్ఫలితంగానే మాయమైనాడు. అంతమాత్రాన అమెరికా-రష్యాలు తృప్తి చెందగలవని అయూబ్ అనుకుంటే పొరపడుతున్నారని త్వరలో తేలిపోతుంది.

తన తూర్పుసీమలో స్వేచ్ఛకై జరిగే ఆందోళనను అణచడంకోసం చైనా సాయంతో అక్కడనే యుద్ధప్రక్రియ కనుకూలమైన చర్యలను పాక్ నియంత చేయిస్తున్నాడు.

తూర్పుబంగాళం పశ్చిమ బంగాళంలో కలిసి పోరాడనే తలంపుతో అయూబ్ ఇదంతా చేస్తున్నాడు. పర్యవసానం ఆ భాగం చైనా శక్తుల వశమై పోతుందేమో?

అది మనకూ ప్రమాదమే. అప్పుడు తూర్పుపాక్‌సీమలో గల దేశాభిమానులు, భారతదేశంలోని దేశభక్తులంతా కలిసి చైనాశక్తుల దురాక్రమణతో పోరాడవలసి వుంటుంది.

• • •

చైనాలో 'పొత్తు'గల ఫ్రెంచిసీమకు నియంతయైన డీగాలుకు రష్యలో బ్రహ్మరథం పడుతూ వుంటే, దాని వర్తమానం సైతం చైనాకు అందలేదట. చైనా పత్రికలలో ఫ్రెంచినియంత రష్యా రాకడను గూర్చి వృత్తాంతం లేనేలేదట.

ఈ డీగాల్ పర్యటన(12 రోజులపాటు) వలన జర్మనీ ఏకమై పోవడం, యూరప్ రాజ్యాలలో తూర్పు-పడమరల ఎర్ర-తెల్ల భేదాల వల్ల పేచీలు రాకుండా అన్నీ కలిసి కృషి చేసుకొనే పథకం రావడం, వీత్నాం సమస్యాకొకపరిష్కారం రావడం సంభవములు.

—కొరవ 10 వ పేజీలో



బిడ్డ లివర్ వ్యాధిని ముదరనీయ వద్దు

వ్యాధి లక్షణాలు కనిపించగానే జమ్మివారి లివర్ తీసుకొంటే పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు చికిత్స చేయుటలో వారికి 60 ఏళ్లకు పైగా అనుభవమున్నది.

జమ్మివారి

లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు.

వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు: మద్రాసు-1.

బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-1 — ఢిల్లీ-6 — ఉంగోలు — లక్నో-1 — నాగపూర్-1 — హౌరా-1 — తిరుచిరాపల్లి-2 — విజయవాడ-2 — విజయనగరం.

పాకిస్థాన్‌తో రష్యా రహస్యానుబంధం!

3కోట్ల రూపాయల వాహనాల సరఫరా!

పాకిస్తాన్ అని మొత్తానికి వంతగమాదిరిగానేవుంది. ప్రపంచంలోని అన్ని వర్గాలవారినుండి జారుకొంటున్నది. అన్ని కాపతులవారినుండి రాబట్టుకొంటున్నది. అది పుట్టిన లగాయతూ యీ 17 యేళ్లల్లో అమెరికావారినుండి కమ్యూనిజాన్ని ఎదిరించాలనే పేరుతో కోట్లకొలది డాలర్లను లోంచేసింది.

మరి గత రెండేళ్లనుండి కమ్యూనిస్టు చైనా వంచన చేరి చైనా సాయం పొందుతూనే, మతంపేరు జపిస్తూ ఇరాన్, టర్కీ, సౌదీ అరేబియాల ప్రక్కన చేరి వారి దగ్గరనుండికూడా దాణా తద్దున్నది.

పాకిస్తాన్ జరిపే యీ లోజన్ముడలో యిప్పుడు రష్యాకూడా జతకల్సింది. పాకిస్తాన్-రష్యాలమధ్య బిగుసిస్తున్న సంబంధ బాంధవ్యాలను గురించి కొన్ని దిగ్భ్రాంతికరమైన వార్తలే వినవస్తున్నాయి.

1965 నవంబర్‌లో, అంటే ఇండో-పాకిస్తాన్ యుద్ధం ప్రారంభమైన నెల రోజులతర్వాత, మూడువేల మిలిటరీ సంబంధమైన ట్రక్కులు, జీపులను రష్యా పాకిస్తాన్‌కు సరఫరా చేసింది. ఖరీదు దాదాపు 3 కోట్ల 30 లక్షలదాక వుండవచ్చునంటున్నారు. ఇదే సమయంలో పాకిస్తాన్‌లోకి కొందరు సోవియట్ మిలిటరీ నిపుణులుకూడా పంపబడినారంటున్నారు.

అదిగత రహస్యంగా జరిగిన యీ విషయం పాక్ ప్రావిన్షియల్ అసెంబ్లీ సభ్యులైన ఎ. ఎం. ఖురేషీ అనే ఆయన కరాచీ హైకోర్టులో రష్యామీద దావావేయడంతో బయటపడింది. పాకిస్తాన్‌లో యీ జీపుల సప్లయికిగాను రష్యావారు తనకు సోల్ ఏజన్సీ యిచ్చినట్లున్న, ఆ ఒప్పందాన్ని వారు దరిమిలా భగ్నంచేసినట్లున్న తనకు వారుకొన్నిలక్షలు కమీషన్, నష్టపరిహారరూపంలో కట్టివ్వాల్సినట్లున్న ఆయన కోర్టులో రష్యావారిమీద కేసుపెట్టారట.



కోసిగిన్

అమెరికాకేకాదు, రష్యాకూ ఇండియా-పాకిస్థాన్ ఒకటే!

తనకొచ్చే కమీషన్‌లోనుండి పాకిస్తాన్‌లోని కామేర్లకు కొంత దబులవర్నే వరకు ఒప్పుకోనందువల్లనే యీ రభస జరిగిందంటారు విజ్ఞులు.

అట్లాంటి కీలకమైన సమయంలో రష్యావారు పాకిస్తాన్‌కు యీ మిలటరీ ట్రక్కులు సప్లయిచేయడం ఆశ్చర్యకరమైన పరిణామం. ఒకటిమాత్రం న్యాయం, రష్యా విధానంలో, వైఖరిలో-ప్రముఖమైన, ప్రబలమైన మార్పు కనపడుతున్నది. టర్కీ, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్-యీ రాజ్యాలతో వారు యిప్పుడు స్నేహాన్ని నెరపుకోవాలనుకొంటున్నారు. పశ్చిమంలో అణుశక్తియుతమైన 'నాటో' వునికిరష్యాకు గిట్టదు; తూర్పునవరే అరాచకమైనా చైనా

—కొరవ 10వ పేజీలో

వారం.. వారం... దేశభ్రమ్మరి

రూపాయ విలువ తగ్గింపు

దేశంలో తర్జన భర్జనలు

రూపాయ విలువ తగ్గిందా? రూపాయకు యిప్పటికీ నూరు నయాపైసలే. అతే రూపాయ విలువ తగ్గలేదా? కాదు, తగ్గింది, రూపాయ విదేశీమారకం విలువతగ్గింది. ఈ తగ్గింపుమీద బ్రహ్మాండంగా తర్జనభర్జన జరుగుతున్నది. ఎన్నికలు సమీపంలో వున్నదిగనుక వ్యాఖ్యాతల పోకడలు చిత్రవిచిత్రంగా వుంటున్నవి. ఎన్నికలే గాక యితరమైన ప్రయోజనాలున్నదిగనక వ్యాఖ్యలు మరింత చిత్రంగా వుండడం సహజం.

ఈ సందర్భంలో ఈ ఆరోపణ వినండి: "ఇది మనదేశానికి మహాద్రోహం. ఇంత పనిచేసిన ఇందిరాగాంధి ప్రభుత్వం ప్రజలకు విశ్వసనీయం కారాదు."—న్యూఏజ్ (జూన్ 18) - రైటిస్టు కమ్యూనిస్టుపార్టీ (మన రష్యనులు, ఆధీనులు) నడిపే పత్రిక.

ఇందుకు సమాధానం: "ఇటీవలివరకు మాస్కోలో మన రాయబారిగా వుండిన టి. యన్. కౌల్ పత్రికలవారితో నేడు యిష్టాగోష్ఠి సమావేశంలో అన్నదానినిబట్టి ఇండియాలో ఆర్థికరంగంలోజరిగే సంఘటనలకు, ఇండియా ప్రభుత్వం అవలంబించే చర్యలకు సోవియట్ యూనియన్ వైముఖ్యం కన్పించదు. సంపదను వృద్ధిచేయడానికి, ఉత్పత్తిని పెంచడానికి రూపాయ మారకం విలువ తగ్గింపు సమంజసమైనదని రష్యా భావిస్తున్నది. భారత-సోవియట్ యూనియన్ వ్యాపారంలో ఈ మారకం తగ్గింపువల్ల ఆటంకంరాదు. సోవియట్ సీమ ఇండియా అంతరంగిక విషయాలలో కల్పించుకోదని, మన ప్రధాని జూలైలో మాస్కో వెళ్లడానికీ రూపాయ మారకం తగ్గింపుకూ సంబంధం లేదని శ్రీ కౌల్ స్పష్టీకరించినారు..." పి. టి. ఐ వార్తాసంస్థద్వారా జూన్ 21 న అందిన వృత్తాంతం.

ఈ విషయమై జూన్ 22 న వ్యయంగా మన ప్రధాని హైదరాబాద్ బహిరంగ సభలో ఈ విధంగా ప్రసంగించింది: "కమ్యూనిస్టుల విమర్శ నేనెరుగుదును. రష్యా, యుగోస్లావియా సీమలు తమ నాణెముల మారకం విలువను తగ్గించిన సంగ

—కొరవ 10వ పేజీలో



EVEREADY

SREE RAMA GENERAL STORES,

Phone : 207.

Chinna Bazar, NELLORE.

The following varieties of Eveready Batteries are available with us for retail sales at the suggested Consumer Prices fixed by the Union Carbide India Ltd., as noted against each including sales Tax.

950	Batteries	0—68 Ps.	each.
935	Do.	0—60 Ps.	each.
915	Do.	0—68 Ps.	each.
712	Do.	0—60 Ps.	each.

Atmakur Sreeramulu, Proprietor.

USE ALWAYS
SRIND
SOAP
POWDER

బాడుగకు
రెండు భవనాలు
నెల్లూరులో రైల్వేస్టేషన్ స్టోన్
హవుస్‌పేట సమీపంలో
బస్టాండు నానుకొని
* * *
హోటల్, లాడ్జి, హాస్పిటల్, ఆఫీసు
లకు అనువైన పెద్దభవనాలు రెండు
బాడుగకు యివ్వబడును.
వివరములు క్రింది అడ్రసులో
తెలిసికోవచ్చును.
15/144, జేమ్సుగార్డెన్,
నెల్లూరు-2.

తెనాలి డి॥ ము॥ కోర్టులో
O. S. 131 of 63. E. P. 157 of 66
భట్టిపూడి కృష్ణమూర్తి — డిక్రీహోల్డరు.
చుండూరు సుబ్బారావు వగైరాలు
—జెడ్జిమెంటు డెటర్సు.
గుంటూరు డి॥ తెనాలి సబు డి॥ ఇలాకా, చుండూరు గ్రామము తాలూకు జెడ్జిమెంటు డెటర్సు తాలూకు జప్తుకాబడి, యీ లము కావలసిన స్థిరాస్తి వయినము:-
(1) డి. నెం. 64/B-1 రు, యె 4-02 సెంట్లు యిందుమలె తూర్పువైపు యె 0-51 సెంట్లు మాగాణిభూమికి హద్దులు:- [తూ] 1-వ ప్రతివాది భూమి [ద] డిటో [ప] చుండూరు వెంకట్రామయ్య [ఉ] గుద్దేటి రామిరెడ్డి.
(2) చుండూరు గ్రామము తాలూకు కాపురపు యింటికి - నివేశన స్థలమునకు హద్దులు:- [తూ] చుండూరు వెంకట్రామయ్య వగైరా [ద] ప్రతివాద్దు తాలూకు యింటిగోడ [ప] గల్లీబజారు [ఉ] చుండూరు వెంకట్రామయ్య. యీ హద్దుల లోగా సుమారు చ. 50 గజముల నివేశన స్థలం. అందులోని పెంకుటియిల్లు.
గుంటూరు డి॥ చేబ్రోలు సబు డి॥ యిలాకా, వేటపాలెం గ్రామము తాలూకు డి॥ నెం. 478-7 రు యెకరు యె 0-16 ట్లు శేరిమెరకభూమికి హద్దులు:- [తూ] 1-వ ప్రతివాది భూమి [ద] కొననా బావయ్య [ప] యీ నెంబరు భూమి [ఉ] పదాల వీరయ్య. వేలంపాయిదా 8-8-66 తేది.
—యం. రామదాసు - ప్లీడరు.

కుష్టు-బొల్లి
సర్వమేహాదులకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు-నెల్లూరు.
వేలుమొదలియార్ వర్కుషాపు ప్రక్కన

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
•
డాక్టరు సి. రంగయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు

రైతులోకం

చికోరి

(పాతపైర్లను, పాతపంటలను, పోబాయికాలంనాటి పద్ధతులనే పట్టుకొని వూగులాడ్డమే మన రైతులుచేస్తున్న పని. కొద్దో గొప్పో చదువుకొని వ్యవసాయం చేస్తున్నవారిలో సైతం తగిన చైతన్యం, ప్రయోగశీలత్వం కానరావడంలేదు. కొత్తకొత్త పంటలను అన్వేషిస్తూ, కొత్త విధానాలను అమలు పరుస్తూ వ్యవసాయాన్ని వొకచిన్న వుద్యమంగా చేస్తున్న శ్రీ ఆల్తూరు కోటారెడ్డి నెల్లూరుజిల్లా అభ్యుదయ రైతుసోదరుల్లో వొకరు. మన ప్రాంతాల్లో 'చికోరి'ని వేసి మంచి ఫలసాయాన్ని, లాభాలను పొందవచ్చునని వారు యీ వ్యాసంలో సూచిస్తున్నారు. —సం. జ. రై.)

శ్రీ ఆల్తూరు కోటారెడ్డి

ప్రపంచమందలి ముఖ్యమైన వాణిజ్య పంటల్లో యీ 'చికోరి' వొకటి. దీని పొడి రుచికి, సువాసనకు (flavour) కాఫీ పొడిలో కలుపుతుంటారు. విదేశాల్లో కూడా మంచి గిరాకీ వున్నందున విదేశీమారక ద్రవ్యం ఆర్జించే పంటగా కూడా పరిగణించవచ్చు. విదేశాలనుండి మనం సాలుకు 1500 టన్నులకు మించి చికోరిపొడిని, దాదాపు 251 టన్నుల విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నాం. ఇందుకుగాను 15 లక్షల రూపాయల విదేశీ మారకద్రవ్యం వ్యయమవుతున్నది. ప్రతి యేడూ యీ మొత్తం పెరుగుతూనేవుంది. మనం సైతం యీ 'చికోరి'ని పండించి విదేశీమారక ద్రవ్యం సంపాదించుకోకపోయినా కనీసం మనవాడుకకైనా పండించుకుంటే యీటా ఖర్చు తగ్గుతుంది.

ఆంధ్ర, పంజాబ్ రాష్ట్రాల్లో యీ మొక్కలు అక్కడక్కడా రోడ్లప్రక్కనా అడవుల్లోను తమంతటాము (wild) పెరుగుతుండేవి. స్థానిక పరిభాషలో చికోరి దుంపలను కచ్చూరాలంటారు. మనవారు పోబాయికాలంనుండి యీ చికోరిని ఔషధంగా (Tonic)గా వాడడం పరిపాటే.

1918 సంవత్సరంలో యీ పైరును మొట్టమొదట కోయంబత్తూరులో గడ్డ పైరుగాదున్ని సాగుచేయబడింది. ఆతర్వాత యీ తృణధాన్యం సాగు నీలగిరి, కేరళ, గుజరాత్ రాష్ట్రాలకు యొగబ్రాకింది.

సెప్టంబరు, అక్టోబరులలో ప్రారంభించి జనవరి, ఫిబ్రవరి వరకు యీ పంటను పండించవచ్చును.

ఏ నేలలు మంచివి?

నీరుపోవు, తెల్ల, తేలిక నేలలు యీ పైరుకు వుత్తమం. అవసరమైనపుడు నీరు పెట్టుకొని, అక్కరలేనపుడు ఆరగట్టుకొనే సదుపాయాలున్న వూటు ఎక్కనితోట నేలలు యీ పైరుకు ప్రశస్తం. ఇంకమన్నుకాస్త అధికంగావుండే మంచికండగల భూముల్లో యీ పంట దిగుబడి హెచ్చుగా వుంటుందని పరిశోధకు లంటారుగాని, బిరుసుగా, గడుసుగావుండే నేలల్లో గడ్డలు త్రవ్వి శుభ్రపర్చాలంటే కూలీలు యెక్కువవుతాయని పాఠకులు మరువరాదు. కోయంబత్తూరు ప్రాంతాల్లో కాస్త తేలిక, యిసుకకల్పిన, బలమైన పాటివరుస నేలలందు పుష్కలంగా బాగా గడ్డలూరుతున్నట్లు తెలుస్తున్నది. మన ప్రాంతాల్లో వనుపు, గెణుసు మున్నగు పైర్లకను గుణ్యమైన నేలల్లో యీ పైరు పెట్టడం శ్రేయస్కరం.

ఎరువులు

పశువుల ఎరువు ఈ పైరుకు అమృతం వంటిది. ఎంత యెక్కువ వేస్తే అంత మంచిది. అధమం 20 బళ్ళయినా బాగా చివికిన పశువుల ఎరువు వేయడం బాగుంటుంది.

—కొరవ 11 వ పేజీలో



డాక్టరు వేణుంబాక శ్రీనివాసులురెడ్డి - సౌభాగ్యవతి వనమ్మ.
వీరి వివాహం గత 12 తేది కావలిలో జరిగింది.

వనితావేదిక

భావ కెరటాలు-

మనిషి మనిషిగా బ్రతికితేచాలు
మనిషిని మనిషిగా బ్రతకనిస్తేచాలు!

శ్రీ బుచ్చిబాబు వ్రాసిన 'చివరకు మిగిలేది' తెలుగుదేశం నవలల్లో ఒకగొప్ప నవలాగ్రంథం. అందులో 'అమృతం' అనే పాత్రవస్తుంది. జీవితంలోని అప్యాయతకు మారుపేరు 'అమృతం'. ఆ పాత్రను గురించి చెప్తూ వొకవిమర్శకుడు- ప్రతిజీవితానికి వొక అమృతమూ, వొక అపవామా వుండక తప్పదేమో అనిపిస్తుంది-అని అంటాడు. ఎంత అర్థవంతమైనమాట!

భర్తృహరి పూరకే అనలేదు-

"తమ కార్యంబు పరిత్యజించియు
పరార్థప్రాపకుల్ సజ్జనుల్
దమకార్యంబు ఘటించుచున్
పరహితార్థవ్యాపృతుల్ మధ్యముల్
దమకై యన్యహితార్థ ఘాతుకజనుల్
దైత్యుల్ వృథాన్యార్థతం
గముగావించెడు వారలెవ్వరో
యెరుంగంగా శక్యమే యేరికిన్"

తమపనులు సైతం విడిచి పరులకు ప్రయోజనం చొనగూర్చేవారు వుత్తములు; తమ పనులకు యేమీ భంగంలేకుండా నెరవేర్చుకొంటూనే యితరుల కార్యాలను నిర్వహించవూనుకునేవారు మధ్యములు; తమ పనులు నెరవేర్చుకొనేందుకు పరులకార్యాలను చెడగొట్టవూనుకొనేవారు అధమాధములు-అని తాత్పర్యం. బాసనే శాసించగలిగిన కవి చంద్రునికి ఆ అక్షరచరణంలో సరిఅయినమాట దొరకలేదా? వారు ఎంత నిశ్చష్టులో, పరమనీచులో ఆలోచించుకోమనివదిలేశారు. ఎట్లాంటి మహానుభావులు ఆయన జీవితంలో తటస్థించనిదే, ఎన్ని మానసిక గాయాలు కలిగించనిదే, ఎన్ని అనుభూతులు పొందనిదే ఆణిముత్యాలవంటి సత్యాలను మనకందించ గలిగేవారా?

ఎన్ని మానవాకృత్యాలు తన జీవితంలో చూసాడో 'గాలిబ్' కవిగారు 'నరుడు నరుడౌట దుష్కరము' అనేమాట అంటాడు?

కొందరికి కొన్ని జీవితానుభవాలు మధురంగానూ, మరికొందరికి గుండెల్లో మాయని గాయాలుగాను నిలిచిపోతవి. గాయాలు మానినా మచ్చలు మిగిలిపోతాయి, చెరిగిపోవు జీవితాంతంవరకూ.

శ్రీమతి రేబాల దమయంతీదేవి

అందుకేనాబోలు ఉమర్ ఖయ్యాం అంటాడు-భగవంతుడు నాపాపాల లెక్క అడిగితే నా గాయాల మచ్చలు లెక్క చూపుతానని. మనిషిని, అతని మనస్సునూ చూసినప్పుడు నిలువునా మోసపోవడం వొకటి; స్వార్థంకోసం, కేవలం స్వీయ ప్రయోజనంకోసం భగవంతుని శిరస్సు మీదైనా పాదం మోపను సంకోచించరనేది రెండోది; నిర్మలంగా జీవించడానికి దానుండా కక్షతో, క్రోధానూయంతో క్షణికావేశానికి బానిసలై శాశ్వత మానవత్వపు విలువనేపొగొట్టుకోవడం మూడోది- యిలాంటివి చూసినప్పుడు మానవునికి మానవత్వం అంత సులభసాధ్యమా అనిపిస్తుంది.

మనుష్యుల అలవాట్లు, ఆచారాలు మార్చడం సులభమేమోకాని, స్వభావాల్ని యుగాలు మార్చవలసిందేనేమో. ద్వేషాన్ని యెందరు చంపుకోగలుగుతారు? "జనరల్ డయ్యర్‌కూడా నా ప్రియ మిత్రుడే" అని మహాత్మాగాంధీ అనగలిగి

—కొరవ 12 వ పేజీలో

జనవాణి

శ్రీ గోపాలరెడ్డికి మంచి అవకాశం

రాష్ట్రరాజకీయాలు చిత్రవిచిత్ర పరిణామాలు పొందాయి. వ్యక్తుల మధ్య సంబంధాలు మారాయి; వర్గాల పునర్ వ్యవస్థీకరణలు జరుగుతున్నవి. ఈ స్థితిలో ఒక విధంగా రాజకీయ అజ్ఞాతవాసంలో వున్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు వెలుగులోకి రావాలని, రాష్ట్ర రాజకీయ మార్పులు కల్గిస్తున్న సదవకాశాన్ని వారు వినియోగించుకోవాలని నాకోరిక. ముఖాముఖి వారితో ఈ సూచనచేసే సాహసం నాకు లేదు కాబట్టే, 'జమీన్‌రైతు'ను సాధనం చేసుకుంటున్నాను.

రాష్ట్ర రాజకీయాలలో స్పష్టమైన వర్గాలేర్పడినవి. కేంద్రమంత్రులైన సంజీవరెడ్డి, సంజీవయ్యగారలు ఒకటయ్యారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి వ్యతిరేక కూటాన్ని నిర్మించారు. ఇరువర్గాలమధ్య ఐక్యతకు ఇప్పట్లో అవకాశం కన్పించదు. ఇష్టంవున్నా లేకున్నా కాంగ్రెసువాదులు ఏదో ఒకవర్గంవైపు మొగ్గక తప్పదు.

శ్రీ గోపాలరెడ్డిగారు తాను తటస్థుడ్నని ప్రకటించుకున్నారు. ఈ వయస్సులో తనకు వర్గాలు అనవసరమన్నారు. గోపాలరెడ్డిగారు ఎప్పుడూ ఈ తాటస్థ్యాన్ని వహిస్తూనేవున్నారు. త్రికాలదృష్టితో ఆలోచిస్తే, ఈవైఖరిసముచితమైనది,సమంజసమైనది. నాయకుడనేవాడు అనుసరించదగినది. కాని రాజకీయాలలో వున్నపుడు, వుండదలచుకున్నపుడు, రాజకీయమైన కోర్కెలకు దూరం కానపుడు కాలాన్ని అనుసరించి వ్యవహరించడంకూడా అవసరమని నాఅభిప్రాయం. రాజకీయాలలోగోపాలరెడ్డిగారి పెద్దమనిషితనాన్ని గుర్తించిన వారెవరు? దానికి ప్రోత్సాహం లభించిందా? ప్రజలు గుర్తించారు, ప్రజలకు గౌరవభావం వున్నది; కాని దానివల్ల ప్రయోజనమేమి? పెద్దమనిషి, సీనియరు, ప్రజానురాగంగల

—కొరవ 11 వ పేజీలో



⊕ వైకుంఠపురం హత్యానేరం- ఒకరికి జీవిత ఖైదు; ఇద్దరికి శిక్షలు
⊕ ఆత్మకూరులో అధిక పన్నులు- రేట్ పేయర్ల సంఘ స్థాపన
⊕ పొదిలి సమితిలో ఈసారి అధికారపక్ష తీర్మానాలు నెగ్గాయట
⊕ దేకనకొండ బాధితులకు వస్త్రదానం
⊕ స్థాయిసంఘ సభ్యునిపట్ల ఆత్మకూరు బి. డి. ఓ. అసభ్య ప్రవర్తన
⊕ చెన్నారెడ్డిపల్లెలో దోపిడి

వైకుంఠపురం శిక్షలు

పొదిలితాలూకా వైకుంఠపురం వాసి తూము వెంకటరామరెడ్డి హత్యానేరాన్ని జిల్లాజడ్జి శ్రీ టి. చంద్రశేఖరరెడ్డిగారు విచారించి; మొదటి ముద్దయి కొప్పర్తి పోలయ్యకు జీవిత ఖైదు; రెండవముద్దయికి 1 సంవత్సరము, 3 వ ముద్దయికి 3నెలలు శిక్షలువిధిస్తూ 23 తేది తీర్పుచెప్పారు. తక్కిన 5 మందిని నిర్దోషులుగా వదలి వేశారు.

డిఫెన్సుకు శ్రీ తేటాల దశరథరామ రెడ్డి, శ్రీ ఎస్. శ్రీరామమూర్తి (కనిగిరి) వాదించారు. —మా. వి.

ఆత్మకూరు రేట్ పేయర్లు

ఆత్మకూరు పంచాయతీ రేట్‌పేయర్ల సమావేశం 21 తేది జరిగింది. రేట్‌పేయర్ల సంఘాన్ని స్థాపిస్తూ; దానికి శ్రీ చేజర్ల చెంచురెడ్డిని అధ్యక్షుడుగ, శ్రీ దొర్నాదుల చినపెంచలరెడ్డిని ఉపాధ్యక్షుడుగ, శ్రీ ఎచ్. వెంకటనరసయ్యని కార్యదర్శిగ, శ్రీయుతులు ఆత్మకూరు వెంకటసుబ్బయ్య, చింతలపల్లి చంద్రశేఖరరెడ్డి, వాయుగుండ్ల చెంచురామయ్య, చల్లా వెంకటసుబ్బారెడ్డి, ఇప్పగుంట ఓబులరెడ్డిగారలను సభ్యులుగా ఎన్నుకున్నారు.

పంచాయతీలో ఇండ్లపన్నులు విపరీతంగా పెంచబడి వున్నవని, వాటిని న్యాయంగా తగ్గింపజేయుటకు అవసర చర్యలు తీసుకొనుటకు కార్యవర్గానికి అధికారమిస్తూ తీర్మానించబడింది. —ఒ.బి.

పొదిలి సమితి

20 తేదిజరిగిన సమితిస్థాయి సంఘముల సంయుక్త సమావేశములలో అన్నితీర్మానములు అధ్యక్షుడు శ్రీ రామరెడ్డి వర్గానికి అనుకూలముగ ఆమోదింపబడినవని. గత నెలలో జరిగిన 7 వ స్థాయిసంఘ సమావేశములో రామరెడ్డిగారికి వ్యతిరేకంగా తీర్మానం జరిగినందుకు సంతోషించిన సభ్యులు ఇప్పుడు ఈ సమావేశముకు హాజరు కాకుండుటకు కారణం, వ్యతిరేక వర్గ 'ఛోటా నాయకుల మాయమాటలు సభ్యులు అర్థంచేసి కొనుటయే'నని శ్రీ ముప్పల శ్రీహరిరావుగారు వ్రాస్తున్నారు.

ఆ సమావేశంలో ఏమి జరిగిందో, ఎవరు హాజరయ్యారో. ఎవరు హాజరు కాలేదో తెలియదుకాని, శ్రీహరిరావుగారి వర్తమానాన్నిబట్టి, అధికారవర్గం కొందరు సభ్యులను మార్చుకోగలిగిందని అర్థమవుతుంది. అంతేనా? మారే సభ్యులున్న ఏ చోటైనా బలాబలాలు, తీర్మానాలుమారడం ఆశ్చర్యం కాదుగదా!

గ్రామ్సు : భారత్.　　*　　టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

:: రెడ్డీస్ కాఫీపొడి
:: భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని
ట్రంకురోడ్డు—కావలి

దేకనకొండ పంపకం

దర్శితాలూకా దేకనకొండలో అగ్ని ప్రమాద బాధితులకు భారత రెడ్‌క్రాస్ సంఘం వారిచ్చిన వస్త్రాల బహూకరణోత్సవం 26 తేది జరిగింది. నెల్లూరుజిల్లా రెడ్‌క్రాస్‌సంఘం కార్యదర్శి శ్రీ రేబాల సుబ్బరామరెడ్డి అధ్వర్యాన, సమితి అధ్యక్షుడు శ్రీ రాచిపాటి మహానందగారిచక్కని పర్యాటితో, కందుకూరు డిప్యూటికలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యేశ్వరరావుగారు వస్త్ర ప్రదానం చేశారు. నూరుమంది స్త్రీలకు చీరలు, నూరుమంది పురుషులకు పంచలు, నూరుమంది పిల్లలకు చొక్కాలు వర్షీలు, మరొక 600 పాతగుడ్డలు (పాతగుడ్డలంటే చిన్నపిల్లల ప్రక్కనవేసేవికావు-క్రొత్తవాటికంటే బాగున్నాయి) పంపకం చేయబడినవి. జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టరు టి. శేషాద్రిరెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ కమిటీసభ్యుడు శ్రీ గడ్డం వెంకటసుబ్బారెడ్డిగారలుకూడా దీనికి హాజరైనారు.

ఈ సందర్భంలో కనిగిరిలో రెడ్‌క్రాస్ వారి పాలపంపక కేంద్రంకూడా ప్రారంభించబడింది. మహిళాసంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి సుబ్బులక్ష్మి, శ్రీమతి కోమలగారలు పిల్లలకు పాలు పంపకం చేశారు. కలెక్టరుగారిచ్చిన గోధుమల పంపకంకూడా జరిగింది.

పెదారికట్ల, ఉప్పలపాడు, దర్శి, కురిచేడులలోకూడా ఆరోజే పాలు, గోధుమల పంపకం జరిగింది. జిల్లా రెడ్‌క్రాస్‌సంఘం నెల్లూరు టవునుకే పరిమితంకాకుండా, జిల్లాలోని దూరప్రాంతాలకు, అందులో అన్నివిధాల వెనుకబడిన మెట్ట ప్రాంతాలకు తనసేవను విస్తరింపజేయడం ముదావహం. అందుకు కార్యదర్శి శ్రీ సుబ్బరామరెడ్డిగారిని అభినందిస్తున్నాము.

, , ,

మడమనూరు అగ్నిప్రమాదబాధితుల సహాయార్థంకూడా భారత రెడ్‌క్రాస్ సంఘం గుడ్డలను పంపింది. అవి ఇంకా పంపకమైనట్లులేదు. జూలై 2 తేది పంపకం జరుగుతుందట. ఆకలిగొన్నవాడికి అప్పుడే అన్నంపెడితే సార్థకంకాని, ఆకలి తీరిపోయిన తర్వాత ఎందుకు? అసలు ఇలాంటి సహాయ కార్యక్రమాలకు సభలని, ఉత్సవాలని, దానికి ఆహ్వానితులని అదని ఇదనే తతంగము, మర్యాదలు అనవసరం. వీటి వల్ల అసలుపని అలస్యమైపోతుంది, కాలదోషం పట్టిపోతుంది.

సూళ్లూరుపేట వార్తలు

సమితి ఐ. ఏ. ఎస్. బి. డి. ఓ. శ్రీ రంగాచారిగారిని కలసుకున్నాను. సౌమ్యంగా, శాంతంగా, చక్కగా అడిగిన వాటికన్నిటికి సమాధానం చెప్పారు. తానువుండే మూడు నెల్లలో లోన్ల వసూలు మొదలు, ఇరిగేషన్ సౌకర్యాలవరకు అన్ని విషయాలపట్ల శ్రద్ధ వహించగలనని చెప్పారు. తాను మూడు నెలలుమాత్రమే ఇచ్చట వుండగలననికూడా వారన్నారు.


, , ,

22 తేది సూళ్లూరుపేట ప్రథమ పౌరుడు, అంటే పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ కాళంగి రాజగోపాల్‌శెట్టి ఇంటిలో దొంగలుపడి రూ 1000 లు విలువజేసే వెండి వస్తువులు తీసుకపోయినట్లు ఆ అవరణలోవుండే వారి సోదరుడు శ్రీ సుబ్బరామయ్య ఇంట్లో కూడా ప్రవేశించి రూ 3000 లు విలువచేసే నగలు దొంగలించుకపోయినట్లు తెలుస్తున్నది. పోలీసు దర్యాప్తుచేస్తున్నది.

, , ,

నాల్గు సంవత్సరాలపాటు పోస్టుమాస్టరుగావుండి ప్రజాభిమానానికి పాత్రుడైన శ్రీ గోపాలంగారు బదలీ చేయబడగా, పోస్టల్ సిబ్బంది అల్పాహారవిందుతో వారికి వీడ్కోలు సన్మానం జరిపింది. సభకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

—8 వ పేజీలో



కావలి కాలేజి జవ్హార్ భారతి: ప్రిన్సిపాల్‌కై అన్వేషణ- ఆల్బర్ట్‌ఫ్రాంక్లిన్‌కు ఆహ్వానం

కావలి కాలేజి 'జవ్హార్ భారతి'కయిసిన వ్యవహార వ్యవహారాలను గూర్చి నేను తెల్సుకున్నంతమేరకు కొంత వివరించడం జరిగింది మూడువారాలక్రితం. ఇప్పుడు ఆ కాలేజివారు కొత్త ప్రిన్సిపాల్ కోసం అన్వేషణలోవున్నారు. కొత్త ప్రిన్సిపాల్ ఎన్నిక జరిగేంతవరకు యిప్పటి ప్రిన్సిపాల్ శ్రీ భుజంగరాయశర్మగారే కొనసాగుతారట.

కాలేజి ప్రిన్సిపాల్ ఎన్నిక కోసం యింత హైరానా పడుతున్నారేమిటి-అని కొందరు నగటు మనుషులు అనేయ వచ్చును. ఎం. ఎ. లేదా ఎం. ఎస్‌సి. అయివుండి యేదో వొక కాలేజిలో 10–15 సంవత్సరాలు అధ్యాపకవృత్తి నెరపివుంటే చాలుగదా అయిన్ను వెయ్యి రూపాయల జీతంతో ప్రిన్సిపాల్‌గా నియమించుకోవచ్చునే. ఎవరూ ఏ అక్షేపణా చెప్పరే. కాని అట్లాంటి వారినా కావలి కాలేజివారు ఎన్నుకునేది? అది జన్మలో జరగదేమో.

అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా వుండేందుకు డిగ్రీలుగాని, పొట్టపొడిస్తే అక్షరంగాని రావల్సిన అవసరం లేకపోయినా, కాలేజి ప్రిన్సిపాల్‌గా వుండేందుకుమాత్రం కొన్ని డిగ్రీలు, అర్హతలు సూచించి వున్నారు. ఈరోజుల్లో విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ల పదవులకు డిగ్రీ, విద్యారంగంలో అనుభవం వగైరాలేవీలేకపోయినా కుప్పతిప్పలుగా కొందరి పేర్లు సూచింపబడుతూ ఎన్నికజరుపుతూవుంటే, పైనచెప్పిన ఆ నిర్జీవమైన కొలతబద్దలతో తమ కాలేజికి ప్రిన్సిపాల్‌ను ఎన్నిక చేసుకోవడం వారితత్వానికి గిట్టనివని.

వాళ్ళు ప్రధానంగా కోరుకునేది- dedication to the cause of education and academics- అంటే విద్యారంగ వికసనాన్ని కాంక్షిస్తూదానికే అంకితమైపోయివున్న వ్యక్తికోసమే వారు తపన చెందుతున్నారు. నేను వుండబట్టలేక వొకసారి కావలి కాలేజి రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డిగారిని అడిగాను-అయితే మీ ఉద్దేశంలో కాలేజి ప్రిన్సిపాల్ అంటే యెట్లావుండాలి?-అని సూటిగానే అడిగాను. ఆయన దానికి చెప్పిన సమాధానం కూడా వినండి: "నేనుగా చెప్పేదానికన్నా యీవిషయమై నేను వొక ప్రముఖ విద్యావేత్త, విద్యాసేవకునితో వుత్తర ప్రత్యుత్తరాలు జరిపినప్పుడు ఆయన వ్రాసిన కొన్ని అంశాలు చదివి విన్పిస్తాను" అని చెప్పి ఆయన తనకు వ్రాసిన లేఖలోని భాగాలను చదివి విన్పించారు. అదంతా విన్న తర్వాత నాతల తిరిగిపోయింది. ఎన్నోవున్నతమైన ప్రమాణాలు సూచించివున్నారాయన. శ్రద్ధ, అభ్యుదయ సుగుణాలలో ఆయనకుగల గతానుభవాలను జోడిస్తూ యెన్నోవిషయాలను ఆలేఖల్లో వ్రాసివున్నారు. "అదుగో అట్లా వుండాలి కాలేజి ప్రిన్సిపాల్ అంటే, సరిగ్గా అట్లనే గాకపోయినా కనీసం ఆ విధంగానైనా వుండాలి" అని అన్నారు డి. ఆర్. గారు. వెంటనే అనుకోకతప్పింది కాదు, యీ డి. ఆర్. గారి ఆదర్శాలా, దాదస్తాలు యీ దేశంలో యీడేరుతాయా అని కాస్త బాధపడకతప్పలేదు. ఆదర్శాలు అంతసులభంగా నెరవేరేవికావు గనుక వాటికి తిలోదకాలిచ్చుకుని, వాస్తవాలకు వొదిగిపోయి తలవంచుకొని తిరిగే మరుగుజ్జులుతయారవుతున్న యీసమాజంలో- యీడేరకపోయినా వొక కాంక్షతో, కామనతో, బలమైన స్వాప్నిక దృష్టితో ఆదర్శోన్ముఖమైన పథికుడు అపురూపంగా కాని కనపడరు. అట్లాకనపడినవ్యక్తుకోసార్లు సమర్థించకుండా వుండలేం. అట్లాంటికోసార్లనే ఈ డి.ఆర్. సమర్థించకుండా వుండలేకపోయాను.

డి.ఆర్.గారు విశ్వోదయుల్ని కొందర్ని వెంటేసుకొని యీమధ్యనే మద్రాసువెళ్ళి వొక ప్రముఖ విద్యావేత్తతో యీవిషయమై దీర్ఘంగా చర్చించివచ్చారు. అప్పుడు అనుకోవడం జరిగిందట-మద్రాసులోని అమెరికన్ కాన్సల్ జనరల్ శ్రీ ఆల్బర్ట్

—10 వ పేజీలో

In the Court of the Subordinate Judge at VISAKHAPATNAM.

O. S. No. 39 of 1961. E. P. No. 55 of 1965.

BETWEEN:

Takasi Kanna Rao —D. H. - (Plaintiff.)

AND

Boddeda Venk'ah & others —J. Drs. - (Defendants.

To:

12, 14 and 15 Judgment-debtors

12. Gidutburi Jogamma W/o late Jagannadham Veera Varam Garuvu Veedhi, Tuni (East Godavari Dt.)
14. Immandi Veerraju, wife of Apparao, rest—Do—
15. Gidutburi Janath D/o late Jagannadham, rest-Do-

NOTICE ISSUED TO 12, 14 AND 15 JUDGMENT-DEBTORS

Please take notice that the Decree Holder in the above matter is bringing the mortgaged properties for sale and for settlement of terms of sale, the Honourable Court fixes on 5—7—1966 and you may appear either personally or through an Advocate at 11 a. m. for filing objections if any, and if there are no objections the terms of sale shall be decided in your presence.

—J. NOOKA RAJU,
Advocate for the D. H. - (Plaintiff.)

వెల్వారు వలుచ్చట్లు

దివ్యదృష్టుడు

ఎస్.ఎస్.ఎల్.సి.లో నూటికి నూరుపాళ్లు ఫలితం- జిల్లాలో ఫస్ట్ దర్శి!

ఈ సంవత్సరమేకాదు, మాకుతెలిసి ఏ సంవత్సరమూ, జిల్లాలో ఏ స్కూలూ నూటికినూరుపాళ్లు ఫలితాన్ని సంపాదించలేదు. ఈ సంవత్సరం దర్శి హైస్కూలులో 34 మంది విద్యార్థులు ఎస్. ఎస్. ఎల్. సి. పరిక్షకు కూర్చోగా 34 మందీ ఉత్తీర్ణులయ్యారు. ఆ హైస్కూలును, ఆ హెడ్మాస్టరు శ్రీ పి. జె. డేవిడ్‌గారిని జిల్లాపరిషత్తు సమధికంగా సన్మానించడంకాగుంటుంది.

మరికొన్ని హైస్కూళ్ల ఎస్.ఎస్ ఎల్.సి. ఫలితాలు-

స్కూలు	పరీక్షకు కూర్చున్న వారు	ఉత్తీర్ణులైన వారు	శాతం
దర్శి	34	34	100 (60)
కలువాయి	33	23	70 (53)
చాకలికొండ	23	15	65
లింగనమోదం	13	10	77
ఉప్పలపాడు	19	12	63
దిల్లమానుచేను	13	9	69

7 వ ఫారం ఫలితాలు

మహమ్మదాపురం	33	18	55

" " "

నార్తురాజుపాళెం ఫలితం గతవారం తప్పబడింది. 10 మంది విద్యార్థులు హాజరుకాగా 4 గురు ఉత్తీర్ణులయ్యారట; 40 శాతం. ఈ సవరణను పాఠకులు గమనించవలెను.

ఇంకాకొన్ని హైస్కూళ్ల ఫలితాలు రావలసివుంది. వచ్చినవాటిలో ఉపయోగపడే ఇలాంటి విషయంలోకూడా హెడ్మాస్టర్లు సహకరించకపోవడం విచారకరం!

ప్రతిహైస్కూల్లో ఎస్. ఎస్. ఎల్. సి. లో ఎక్కువమార్కులొచ్చిన విద్యార్థిపేరు, మార్కుల మొత్తం తెలియజేస్తే ప్రకటించగలం. ఈనమాదారాన్నైనా హెడ్మాస్టర్లు అలస్యం లేకుండా పంపగలరని ఆశించవచ్చునా?

అభినందనలు

శ్రీ దివి కొండయ్యచౌదరి తానను మండలి నభ్యుడుగా ఎన్నికైనందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. కొండయ్యకు లభించింది మామూలు విజయంకాదు; మనవిజయం. ఎందువల్ల నంటే స్వతంత్రపార్టీకి శాసనసభలో వుండేది 15 ఓట్లు; కొండయ్యకు వచ్చింది 28. అంటే పదుమంది కాంగ్రెస్ అభ్యర్థుల కంటే, అమాటకొస్తే ఇరువురు కమ్యూనిస్టు అభ్యర్థులకంటేకూడా కొండయ్యకు ఎక్కువవచ్చాయి. అందువల్లనే కొండయ్యగారిది మనవిజయమంటున్నాము.

కొండయ్యగారికి 13 ఓట్లు యెక్కువ ఎట్లా వచ్చాయి? మితవాద కమ్యూనిస్టులు తమకు అదనంగావున్న 8 ఓట్లు స్వతంత్ర పార్టీకిచ్చే ఒప్పందం జరిగిందన్నారు. ఆ ఎనిమిది ఓట్లు కొండయ్యగారికి వచ్చాయనే అనుకొందాం. తక్కిన 5 ఎక్కడివి? ఇవి కాంగ్రెస్ ఓట్లని, అవి నెల్లూరువికాని- లేక, తత్సంబంధీకులవికాని అయివుండవచ్చునని వదంతి. నిజం వేసినవారికి, వేయించినవారికి, పొందినవారికి, దేవుడికి తెలియవలసిందే!

శ్రీ కొండయ్య విద్యాధికుడు, వాక్‌శూరుడు, శాసనసభలో రాణించినవాడు, రాణించగలవాడు. ఇక మంత్రి వెంకురామానాయుడుగారుమాత్రం ప్రత్యేకంగా వీరి విమర్శాస్త్రాలదాటికి సిద్ధంగా వుండవలసివుంటుంది. అంతే!

ఎద్దులరేవు వంతెన- రాజకీయాలు

నెల్లూరు, సర్వేపల్లి కాల్వకు తూర్పుగా దాలపెరిగిపోయింది. ఆ అభివృద్ధికి తగిన సౌకర్యాలను ఈనాటికీ పొందలేక పోతున్నది. పాతవైన లక్ష్మివరం, రామమూర్తి నగర్‌లోబిప్రాంతాలు ఈనాటికీ జలదారుల మయంగా, కనీస అవసరాలకుకూడా నోచుకోకుండావున్నప్పుడు; స్టోహవున్ పేటకు దక్షిణంగా పెరిగిన నగరానికి అన్ని సౌకర్యాలు ఒక్కసారి సమకూరగలవని ఆశించలేమనుకోండి! కాని రాకపోకలకు అత్యవసరమైన సౌకర్యంకల్గించలేకపోవడంమాత్రం సమర్థనీయం కాదు. ఇప్పుడు ఈ ప్రాంతానికి పోవాలంటే రెండుమైళ్ళకుపైగా దుట్టుతిరిగి పోవలసివుంటుంది. సర్వేపల్లికాల్వకు ఎద్దులరేవు వద్ద వంతెన నిర్మిస్తే ఈప్రాంతం చాలకుకు అత్యంత అందుబాటైపోతుంది.

ఈ వంతెన ప్రతిపాదన దాలకంవత్సరాలనుండి వున్నది. పి. సి. సుబ్బారెడ్డి గారి హయాంలోనే జరగవలసింది; జరగలేదు. తర్వాతా కార్యరూపం ధరించలేదు. ఇప్పుడు వెంకురామానాయుడుగారు మునిసిపల్ మంత్రిగావున్న అవకాశాన్ని తీసికొని, నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ టి. సి. కొండయ్య మునిసిపాలిటీకి సంపాదించిన అదనపు గ్రాంటులనుండి ఈ వంతెన నిర్మాణం కొనసాగించవలిస్తే, ఆ దాలవ పి. డబ్ల్యు. డి. వారిది గనుక దానికి పి. డబ్ల్యు. డి. శాఖవారి అనుమతి లభించవలదని తెలుస్తున్నది. రాజకీయమైన అసూయతో యిలా జరిగిందనే ఆరోపణ వినిపిస్తున్నది. ఇంకా స్పష్టంగా చెప్పవలస్తే ఆర్థిక వెంకురామానాయుడుగారికి, తనకు వస్తుందనే అసూయతో, పి. పి. సుబ్బారెడ్డిగారి అనుచరులు దీనిని పడగొడుతున్నారని కొండయ్యగారు ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోపణతో మనకు నిమిత్తం లేదు; ఇంతకాలానికి కార్యోన్ముఖుని కొచ్చిన ఆ వంతెన ప్రయత్నం చెనుకకు పోయిందనేది కాదనలేని సత్యం. ఎవరు చేసినా అది నెల్లూరు పౌరులకు; ఎవరి కాలంలో జరిగినా లాభపడేది నెల్లూరు పౌరులు. అంతమాత్రానికి ఈ స్పర్ధ లెందుకు? ఈ కార్యభంగానికెందుకు?

సోదరి మామను చంపినందుకు....

సంసారంలోని వేదనలు, క్షణిక ఆవేశాలు కుటుంబ కలహాలుగామారి ఎక్కడికైనా దారితీయగలవు. దర్శి తాలూకా అనంతవరం గ్రామవాసి పొడకారవు రాజయ్య అనే అతను తనసోదరిని వుట్టించి వంశమని అడిగితే వంశలేదని తన సోదరి మామ మేకనబోయిన చిన్నబోయన్ను 11-3-66 తేది కొట్టగా మరణించారని ముద్దాయిపై మోపబడిన నేరాన్ని నెల్లూరు సెషన్స్‌జడ్జి శ్రీ బి చంద్రశేఖర రెడ్డిగారు విచారించి ముద్దాయికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్ పరంగా శ్రీ శ్రీనివాసులు, ముద్దాయి పక్షంగా ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ పి. శేషావతారులు వాదించారు.

పార్లపల్లిదొమ్మి: దోపిడి చేయబడినవాటిలో లక్షరూపాయల ప్రోనోట్లు?

కోవూరు తాలూకా పార్లపల్లిలో దివ్వగుంట వెంకురెడ్డిగారింటిలో 21 తేది రాత్రి కొందరు వ్యక్తులు దొమ్మిగా ప్రవేశించి, డబ్బు, బంగారు నగలు దోచుకొనిపోయిన వుదంతం పాఠకులకు తెలుసు. ఈ దొమ్మికి సంబంధించి తెలిసిన కొన్ని వివరాలు దిగువ ఇస్తున్నాము.

ఈ దోపిడికి గురియైన శ్రీ వెంకురెడ్డి 80 పిండ్ల వృద్ధుడు; అనారోగ్యవంతుడు. ఈ దోపిడివల్ల కలిగిన మనోవేదనతో కాబోలు వారు మరణించారు.

ఈదొమ్మి రాత్రి ఒంటిగంట సమయంలో జరిగినట్లు చెప్తున్నారు. ఒక గుంపుగా (వది వది హేను మంది వుండవచ్చునని వూహ) కొంతమందినచ్చి, వాళ్ల ఇంటిలో ప్రవేశించి, బయట వదుకొనివున్నవారిని తట్టిలేపారట. వచ్చినవారిలో ఒకరు ముఖానికి మునుగుపేనుకొని వుండినాడట. మిగతావారు కత్తులు,కర్రలు, బార్సిలైట్లువగైరా ఆయుధాలు ధరించివుండినారని చెప్తారు. వెంకురెడ్డి, ఆయన భార్యతోపాటు, వారి బావమరిది కుమారుడొకరు, బంధువైన ఇంకొక స్త్రీ, పనిమనిషి వదుకొని వుండినారట. ముందు బావమరిది వద్దవుండిన వుంగరాన్ని, చేతి గడియారాన్ని తీసుకున్నారట. అతనిని, బందువును, పనిమనిషిని వారివారి మందాలకే కట్టివేశారట. వారివద్ద ముగ్గురు నలుగురు కావలి నిలబడినారట. తర్వాత వెంకురెడ్డి గారి భార్యను బండికాళం తియ్యమన్నారట. తీసిందట. ఇనపపెట్టికాళాలు తీసుకొని, ఆమెను తెరవ మన్నారట. ఆమె తనవల్ల కాదన్నదట. వెంకురెడ్డిగార్ని వచ్చి తియమన్నారట. కానురాలేనని, తీసేశక్తి కూడాలేదని చెప్పాడట. తర్వాత అతనిని ఎత్తుకొనిపోయి యినపపెట్టెముందువడేశారట. కానుతియలేనంచే అయన్ను వాలుగుగుద్దులు గుద్దారట తర్వాత ఇనపపెట్టెను వెంకురెడ్డిగారే తీశారో, లేక ఎట్లా తియ్యాలనో అడిగితెలుసుకొని వారే తీశారో తెలియదు. ఇనుపపెట్టెలోవున్న డబ్బు, బంగారు నగలు, ప్రామిసరినోట్లు, లెక్కవున్నపుస్తకాలు అన్నీ క్షుణ్ణంగా ఐదురు కున్నారట. డబ్బు, నగలు తీసుకుంటే తీసుకున్నారుగాని, ప్రామిసరినోట్లు, లెక్కవున్నపుస్తకాలు వదలిపెమ్మని వెంకురెడ్డి ప్రాధేయపడ్డాడటగాని, వారు వినిపించుకోలేదట. దోపిడిచేయబడిన ప్రామిసరినోట్ల విలువ మూడు లక్షరూపాయలుండవచ్చునంటారు. తర్వాత వెంకురెడ్డినికవ్వ, తక్కిన నలుగురినీ ఒక గదిలోవేసి, బయట దిలుకుపెట్టి పారిపోయారట. తర్వాత ఎంతసేపటికో ఇనపపెట్టెవద్ద వదివుండిన వెంకురెడ్డి కారాదుతూవచ్చి, దిలుబతీయగా అనల్లూరు బయటపడ్డారట ఇదీ ఆగ్రామంలో విచారించగా తెలిసిన వత్తాంతం.

జరిగిన నంగతినిగూర్చిగాని, ఎంత డబ్బు, ఎన్ని నగలు పోయిందికాని వెంకురెడ్డికాని, ఆయనభార్యకాని చెప్పలేదని; బహుశా వచ్చినవారు భయపెట్టిపోవడమే దానికికారణంగా వుండవచ్చునని వూహిస్తున్నారు. వెంకురెడ్డి పోలీసురిపోర్టు ఇవ్వలేదు. కాని 24 తేది ఆయనభార్య అన్నపూర్ణమ్మ పోలీసుకు రిపోర్టుఇచ్చింది. అందులో 3 వేల రూపాయల కొక్కము, 12 వేలరూపాయల విలువగలనగలు, ప్రామిసరినోట్లు, గుడ్డలు పోయినట్లు వుదహరించిందట. కాని ఇనపపెట్టెలో ఏమేమి ఎంతెంత వుండినది ఖచ్చితంగా చెప్పలేక పోతున్నారని తెలుస్తున్నది. పోయిన ప్రామిసరినోట్లలో కొన్ని దొరికినట్లుకూడా తెలుస్తున్నది. ఎ. ఎస్. పి. శ్రీ శ్రీరామకుమార్ అధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నది. ఈ సందర్భంలో వెంకురెడ్డి కుటుంబంతో సాన్నిహిత్యము, లావాదేవీలు కల ఒకవ్యక్తిని విచారణ చేస్తున్నట్లు, ఇంతవరకు ఆరెస్టు లేమీ జరగనట్లు తెలుస్తున్నది.

వెంకురెడ్డి భార్య అన్నపూర్ణమ్మను నిలువుదోపిడి చేశారని, గాజులు పీక్కోవడంలో ఆమెచేతి చెట్లుకూడా తగిలినవని; ఆమెబంధువైన కాటంరెడ్డి లక్ష్మమ్మ అనేఆమెకు మూడువంద్లు వూడిపోయినవని; వ్యవసాయ వెంకురెడ్డికికూడా చెట్లు తగిలినవని తెలుస్తున్నది.

—మా. వి.

నజీరియాకార్మికుల సమ్మె నాయకుల నిరాహారదీక్ష- ప్రయాణీకుల దురవస్థ!

నజీరియా బస్ కార్మికులు 27 తేది నుండి సమ్మె జేస్తున్నారు. జిల్లాలో ఆ మూలమండి ఈ మూలవరకు అల్లుకొనిపోయి, మండల ప్రజలకు ప్రధానరవాణా సాధనంగావున్న ఈ సర్వీస్ వారి 98 బస్సులు ఒక్కసారి నిల్చిపోవడంతో ప్రయాణీకులుదురవస్థలపాలైపోతున్నారు. కార్మికుల కోర్కెలను సాధించుటకు సమ్మెతోపాటు రైట్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వరుదూరు రామకోటయ్య, నజీరియా మెకానిక్‌యైన శ్రీ సుభాన్‌సాహెబు 27 తేదినుండేనిరాహారదీక్ష సాగిస్తున్నారు. ఈరోజుకూడా సమ్మె కొనసాగుతున్నది. సామరస్య ప్రయత్నాలు విఫలమైనవి.

కార్మికుల కోర్కెలలో ప్రధానమైనది కరువుభత్యం. రైట్‌కమ్యూనిస్టుల అధ్వర్యానవున్న మోటారు కార్మిక సంఘం ఈ విషయంలో ట్రిబ్యూనల్‌కుపోగా,వారు అవార్డు ఇచ్చారు. దానిప్రకారం రూ100ల కంటే ఎక్కువ జీతం తీసుకునేవారికి రూ 15 లు, రూ 100 లుకంటే తక్కువ జీతం తీసుకునేవారికి రూ 10 లు కరువు భత్యం ఇవ్వవలసిందిగా ట్రిబ్యూనల్ తీర్పు ఇచ్చింది. ఈ కరవు భత్యాన్ని 1-1-65 నుండి ఇవ్వవలసినట్లుకూడాట్రిబ్యూనల్ నిర్ణయించింది. ప్రభుత్వం ట్రిబ్యూనల్ తీర్పును అమోదిస్తూ,అమలుజరవవలసిందిగా యజమానులనుకోరింది. తమ ఆర్థికపరిస్థితులు సరిగాలేవని, అందువల్ల ఈ తీర్పును అమలు జరవలేమంటూ యజమానులు హైకోర్టులో రిట్ దాఖలు చేసి, తీర్పు అమలు జరగకుండా స్టే తెవడంజరిగింది. రిట్‌పై విచారణ జరగలేదు; హైకోర్టు నిర్ణయం రాలేదు. ఇంతలో ఈ సమ్మె, నిరాహారదీక్ష.

యజమానులమధ్య - కార్మికుల మధ్య రాజీకృషి జరిగింది. ప్రభుత్వ కార్మికశాఖ కూడా ప్రయత్నించింది. రూ 15 ల బదులు రూ 12-50 లు, రూ 10 లు బదులు రూ 8 లు అలవెన్సు ఇవ్వవలసినట్లు, అది ఆరునెలలముందు నుండి అమలు జరుపునట్లు మధ్యవర్తులు నిర్ణయించారని, దానికి కార్మిక సంఘం ఒప్పుకోలేదని తెలుస్తున్నది. ప్రస్తుత సమ్మె రైట్ కమ్యూనిస్టుల నాయకత్వాన జరుగుతున్నది. లెఫ్ట్ కమ్యూనిస్టులు సమ్మెను వ్యతిరేకించకపోయినా, యజమానులతో సంప్రతింది ఒక ఒప్పందానికి వచ్చారటకాని; ట్రిబ్యూనల్‌కుపోయి అవార్డుతెచ్చి, సమ్మె నడపుతున్న రైట్ కమ్యూనిస్టులుకూడా దానికి అంగీకరించడం అవసరమని యజమానులు చెప్పారని, దానిపై ఆర్బిషీ విఫలమైందని తెలుస్తున్నది. కలెక్టరుగారుచేసిన రాజీ ప్రయత్నమూ నెరవేరలేదట. ఈ విధంగా రాజీ ప్రయత్నాలు విఫలమైనాయి; సమ్మె, నిరాహారదీక్ష కొనసాగుతూ 90 బస్సులు నిల్చిపోయాయి; దాదాపు 650 మంది కార్మికులు, ఉద్యోగులు నిరుద్యోగంతో అల్లాడుతున్నారు; లక్షలాది ప్రయాణీకులు నానా ఇక్కట్లకు గురియవుతున్నారు.

ప్రస్తుత కార్మికులు సమ్మెచేసినా, బస్సులు నడుపుటకు యితరులు ముందు కొచ్చారని, కాని తామే నిర్బంధంగా నడవడం యిష్టంలేక బస్సులను మూలపెట్టామని యజమానులు చెప్తున్నారు. ఇదిట్లా వుండగా కోర్టు స్టేకి విరుద్ధంగా సమ్మె నడవడం కోర్టు ధిక్కారం క్రిందకువస్తుందని, సమ్మెను నిషేధించవలసిందిగా కోరుతూ యజమానులు తిరుగా హైకోర్టులో దావావేశారని ఈరోజు నెల్లూరులో తెలిసింది.

—మా. వి

రెడ్డి అండ్ రెడ్డి

నెల్లూరు-రేడియో ఇంజనీర్లు

ఫోన్ :: 264.

CALGAS

గూడూరులో

కాల్‌గ్యాస్ స్టవ్‌లు

గూడూరు పౌరులకు మాంచి సదవకాశం - గూడూరు గృహిణులకు ప్రత్యేకించి సువార్త. అంతర్జాతీయంగా ఖ్యాతినందిన గూడూరు పెట్టణ గృహిణులకు అధునాతన పంట సౌకర్యం ఇక ఇతోధికంగా లభించనున్నది.

భారత్ ఎలక్ట్రికల్స్

బజారుపిడి - గూడూరువారిని మా కాల్‌గ్యాస్ స్టవ్స్ డీలరుగా నియమించి వున్నాము. ఇకమీదట మీకే శ్రమలేకుండా స్టవ్‌లు దొరా భంగా లభించగలవు - మీ ఇళ్ళల్లో వంట ఒక వినోదంగాసాగిపోగలదు



శ్రీ గోపాలరెడ్డి



శ్రీ రామకృష్ణరావు

ఈ మాజీ ముఖ్యమంత్రుల వైఖరి నేటి ముఖ్యమంత్రికి అనుకూలమా?

గోపాలరెడ్డిగారి వైఖరి

(మొందటి పేజీ తరువాయి)

ప్రకటన ఒకటిచేస్తే, దాని విలువ ప్రయోజనం అంత ఇంత కాదన్నారు. వారిద్దరూ కలసి సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తారో లేదో కాని; మాకు విశ్వసనీయమైన వర్గాలనుండి తెలుస్తున్న దానినిబట్టి, ఈ ఇరువురు నాయకుల సుహృద్భావం బ్రహ్మానందరెడ్డి పట్లనే వుండవచ్చునని భావించబడుతున్నది.

బూర్గుల తెలంగాణావాడు. అందువల్ల వారి వైఖరినిగూర్చి ఆంధ్రలోని సామాన్య రాజకీయవాదులు, ప్రజలు అంతగా ప్రశ్నించరుకాని; గోపాలరెడ్డిగారి వైఖరిని గూర్చిమాత్రం ఆసక్తిజనకంగా ప్రశ్నించేవారు ఎక్కువగా కనపడుతున్నారు. ఏ వృప్పులూ తగిలించుకోకుండా, ఏ బురదలో దిగబడకుండా అన్నివర్గాలవారికి అందుబాటులోవున్న ఆంధ్ర కాంగ్రెస్‌నాయకుడు గోపాలరెడ్డిగారొక్కరుగానే కనబడుతారు. వివాదరహితుడుగా, గంభీర వర్తనుడుగా, గౌరవపాత్రుడుగా గోపాలరెడ్డిగారికి రాష్ట్రంలో ఒక విశిష్టస్థానంవున్నది రాజకీయాలలోనేకాదు, సాహిత్యకళారంగాలలోకూడా వారికి ఏ రాజకీయవాదికీలేని పలుకుబడివున్నది. అందువల్లనే వారి సహకారం, అది నైతికంగానైనాసరే, అవసరమని, దానివల్ల ఎక్కువ ప్రయోజనముంటుందని భావించడం జరుగుతున్నది. గోపాలరెడ్డిగారి స్నేహాన్ని, సౌహార్దాన్ని ఎక్కువగా బ్రహ్మానందరెడ్డి వర్గీయులే అభిలషిస్తున్నట్లు కనబడుతుంది. దానికి గోపాలరెడ్డిగారి వైఖరి ఏమిటో ఇదమిద్ధంగా చెప్పలేము. వారు అంత తేలిగ్గా బయటపడేవారుకాదు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పర్యటనలో శ్రీ గోపాలరెడ్డిగారుకూడా పాల్గొనడం వూహాగానాలకు దారితీసింది. గోపాలరెడ్డి–బ్రహ్మానందరెడ్డిగారలు సన్నిహితమైనందువల్లనే వారు ఈ సందారంలో పాల్గొన్నారని అభిప్రాయపడడం కూడా జరిగింది. గోపాలరెడ్డిగారు రాష్ట్రంలో రాజకీయ పరిణామాలకుముందే ప్రధానితో తిరిగే కార్యక్రమాన్ని నిర్ణయించుకోడం జరిగింది. అందువల్ల గోపాలరెడ్డి - బ్రహ్మానందరెడ్డి గారల మధ్య సాన్నిహిత్యానికి ప్రధాని పర్యటనను నిదర్శనంగా తీసుకోలేము; అయితే వారిరువురిమధ్య అవగాహనకు ఆపర్యటన ఒక సదవకాశంగా వుపయోగపడివుండవచ్చు.

రెండు కారణాలతో గోపాలరెడ్డిగారి సుహృద్భావం బ్రహ్మానందరెడ్డికి లభించవచ్చునని మావూహ. గోపాలరెడ్డిగారు పదవిలోవున్నవాళ్లే అగౌరవపరచడానికి, నిరుత్సాహపరచడానికి, కాళ్లుబట్టి క్రిందికి లాగడానికి పూర్తి వ్యతిరేకి. వ్యక్తి ఎవరైనాకాని, అసాంప్రదాయం తప్పని వారి అభిప్రాయం. ఈవిషయంలో వారివైఖరి దృఢమైనది, మార్పులేనిది. అందువల్ల ఈనాడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా జరుగుతున్న కార్యకలాపాలను గోపాలరెడ్డిగారు ఆమోదించలేరు; సంజీవయ్య–సంజీవరెడ్డి 'సయోధ్య' ను అభినందించలేరు. పరోక్షంగానైనా బ్రహ్మానందరెడ్డిగారికి ఇది అనుకూలమే!

రాజకీయంగా గోపాలరెడ్డిగారు సంజీవరెడ్డిగారికి అంతఅనుకూలుడుకాడు. మొదటినుండి సంజీవరెడ్డి గోపాలరెడ్డిగారి పురోభివృద్ధికి ప్రతిబంధకంగా వున్నవాడేకాని, వారి శ్రేయోభిలాషికాదు. అందువల్ల వారిద్దరిమధ్య సంబంధం ఎడబాటుది కాకపోవచ్చుకాని, సన్నిహితమైందిమాత్రం కాదు. ఇక కాంగ్రెస్‌కే కొత్తవారైన సంజీవయ్యగారితో గోపాలరెడ్డిగారికి సాన్నిహిత్యంవుండే అవకాశంలేదు. పైగా పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీలీడరు పదవికి గోపాలరెడ్డిగారు అభ్యర్థిఅయినప్పుడు ఆ అభ్యర్థిత్వం సిండికేట్ దన్న సంజీవయ్యగారి వక్రవాక్యం గోపాలరెడ్డిగారిలో కొంత కొరతను కల్గించినట్లు అప్పుడువినబడింది. ఏమైతేనేమి వారిరువురిమధ్యకూడా ఆప్యాయతలులేవు, అనురాగాలులేవు, అనుబంధాలులేవు. సంజీవరెడ్డి–సంజీవయ్యగార్లతో గోపాలరెడ్డిగారికున్న సంబంధం సైతం, బ్రహ్మానందరెడ్డిగారికి అనుకూలమైనదనే ఈ పరిశీలకుని నమ్మకం.

అయితే గోపాలరెడ్డిగారు గ్రూపుమనిషి కాదు. ముఖాముఖీ వ్యవహరించలేరు. వర్గదృష్టితో ఏంతకంటే అంతకు దిగజారలేరు. ఒకవేళ పరిస్థితులు ఆవిధంగా రూపొంది, గోపాలరెడ్డిగారు బ్రహ్మానందరెడ్డిగారిపట్ల సానుభూతి చూపవలసి వచ్చినా, సహకారం ఇవ్వవలసివచ్చినా అది వున్నతస్థాయిలో, పూర్తిగా గుణపక్షపాతంగా వుండగలదేకాని, ఇంకోరకంగా వుండదేమోనన్నదికూడా ఈ పరిశీలకుని వూహ. బ్రహ్మానందరెడ్డిగారితో గోపాలరెడ్డిగారు విభేదించిన సంఘటనలు ఇటీవల కొన్ని లేకపోలేదు. విశ్వవిద్యాలయాల బిల్లులు గోపాలరెడ్డిగారిలో అసంతృప్తిని కల్గించినవి. డి. ఎస్. రెడ్డిగారి విషయంలో ముఖ్యమంత్రి వైఖరి వారికి నచ్చలేదు. కాని ఇవి రాజకీయమైనవికాదు. రాజకీయంగా దృష్టి ఏకమైనపుడు, అనుసరించదగినమార్గం ఏకమైనపుడు, ఇలాంటి చిల్లర విషయాలు అడ్డుపడవు.

ఒక పాఠకుడు రాష్ట్ర రాజకీయాలకు సంబంధించి గోపాలరెడ్డిగారితో 'జమీన్ రైతు' ద్వారా మాట్లాడుతున్నాడు(చూడు- పేజీ 4 జనవాణి శీర్షిక) అతను కాంగ్రెస్‌వాదే. గోపాలరెడ్డిగారు ఈ అవకాశాన్ని తన భవిష్యదున్నతికి వినియోగించుకోవాలనేది అతని సూచన. గోపాలరెడ్డిగారి అనుయాయులకు, అభిమానులకు అది చాల బాగ నచ్చుతుంది. కాని గోపాలరెడ్డిగారికి హితవుకావాలగదా! పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీలీడరుగావుండి; కామరాజు పథకంలో తనతోటి పదవీ త్యాగం జేసినవారందరూ తిరుగా మంత్రివర్గంలో చేరగా, ఇందిరాగాంధీ మంత్రివర్గ నిర్మాణసమయంలో ఆమెను మర్యాదకొరకైనా చూడసిద్ధపడని రాజకీయ నియోగి అయిన గోపాలరెడ్డిగారు, ఈనాడు ఆంధ్ర కాంగ్రెస్ కల్లోలాన్ని తన స్వప్రయోజనానికి వినియోగించుకుంటాడంటే అది ఆశించదగిన విషయంకాదు. అయితే రాష్ట్ర రాజకీయాలలో గోపాలరెడ్డిగారు ఎన్నో రోజులు దూరంగా వుండలేకపోవచ్చు; ఆ వుండలేని పరిస్థితి బ్రహ్మానందరెడ్డిగారికి అనుకూలమైతే ఆశ్చర్యంలేకపోవచ్చు-ఇదీ మావూహ.

శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారుకూడా బ్రహ్మానందరెడ్డి పట్లనే సుముఖాభిప్రాయం కలిగివున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. రామకృష్ణరావుగారు తెలంగాణాలో ఆరితేరిన రాజకీయవాది; సముదితస్థానమున్న కాంగ్రెస్ నాయకుడు.

— —

మంత్రివర్గ విస్తరణ

(మొందటి పేజీ తరువాయి)

శ్రీ కామరాజ్‌ను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 29 తేది హైదరాబాదు విమానాశ్రయంలో కలసుకొని అర్ధగంటసేపు ఏకాంతంగా మాట్లాడారు. ఏమి మాట్లాడింది వారిద్దరికీతప్ప, మూడో మనిషికి తెలియదు. కాని రాజకీయ పరిశీలకులు వూహించడాన్నిబట్టి; రాష్ట్ర రాజకీయపరిస్థితులను, తన మంత్రివర్గ సహచరుల దర్యలను; మొన్న సంజీవయ్య వగైరాలు హైదరాబాదుకు వచ్చినపుడు జరిగిన తతంగాన్ని; రేపు 8, 9, 10 తేదులలో సంజీవరెడ్డిగారి హైదరాబాదు రాక కారణాలను కాంగ్రెస్ అధ్యక్షునికి వివరించి వుంటారని; మంత్రుల శాఖల పునర్విభజన విషయంలో వారి అనుమతినిపొందివుంటారని వూహించడం జరుగుతున్నది. మంత్రివర్గ విస్తరణనుగూర్చికూడా కామరాజ్‌తో సంప్రదించివుంటారని అనుకొంటున్నారు. ఏమైతేనేమి కామరాజ్‌తో ముఖ్యమంత్రి ఏకాంత సమావేశం రాష్ట్రరాజకీయ పరిణామాలకు సంబంధించే వుంటుందని నిర్ధారణగా చెప్పవచ్చు.

ప్రధాని ఆంధ్రలో పర్యటించిన మూడు రోజులు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను ఆమెకు తేటతెల్లం చేయడానికి ముఖ్యమంత్రి వినియోగించుకున్నాడనికూడా విషయజ్ఞులు చెప్తున్నారు. ఇందిరాగాంధీ శ్రీ బ్రహ్మానందరెడ్డినిగూర్చి, వారి పరిపాలననుగూర్చి మంచి ప్రశంసా వాక్యాలు పలికింది. సంజీవరెడ్డి – సంజీవయ్య సమైక్యతతో తనకెలాంటి సంబంధం లేదనికూడా ఆమె స్పష్టంగా ప్రకటించింది. ఇందిరమ్మ రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఇరువర్గాలలో ఏ ఒక పక్షం వహిస్తుందని ఆశించడం పొరపాటే అయినా; ఆమె పేరుమీద సంజీవయ్య - సంజీవరెడ్డి వర్గీయులు సాధించదలచుకున్న రాజకీయ ప్రయోజనాన్ని మాత్రం వమ్ముచేసిందని అంగీకరించక తప్పదు. అంతవరకు ఆమె, ఆమె పర్యటన ముఖ్యమంత్రికి, ఆయనవర్గానికి క్లిష్టసమయంలో అత్యంత వుపకారంగా పరిణమించడం గమనార్హం.

ఈనాటి మంత్రివర్గం బ్రహ్మానందరెడ్డిగారిదికాదు. సంజీవరెడ్డిగారు ఏర్పరచుకొన్నది, కేవలం ఆయన విశ్వాసపాత్రులతో కూడుకొన్నది. ముఖ్యమంత్రి మారినప్పుడు, వారి కనుకూలమైన సహచరులను తీసుకోవలసివున్నా, ఆ అభిప్రాయమున్నా అనాటి ప్రత్యేక పరిస్థితుల్లో శ్రీ బ్రహ్మానందరెడ్డి సంజీవరెడ్డి మంత్రివర్గాన్నే తన మంత్రివర్గంగా స్వీకరించక తప్పలేదు. దానిఫలితాన్ని బ్రహ్మానందరెడ్డిగారు ఇంతకాలం అనుభవించక తప్పలేదు. మధ్యలో ముగ్గుర్ని మాత్రం తనవారిని అతికష్టంమీద వేసుకోగలిగారు. తనది కాని మంత్రివర్గానికి తాను అధ్యక్ష్యం వహించడం, తనకు ఎంతనష్టదాయకమో, ప్రమాదభరితమో బ్రహ్మానందరెడ్డిగారికి ఇదివరకటికంటే ఇప్పుడు బాగా తెలిసివచ్చింది. ఈనాడు చూచుకుంటే ముఖ్యమంత్రి నాయకత్వాన్ని అంగీకరించేవారు, వారిమాటను గౌరవించేవారు, వారిని అనుసరించేవారు మంత్రివర్గంలో సగం మందైనా వున్నారా లేదా అనే పరిస్థితులు ఏర్పడినాయి. నిస్సహాయుడుగా, బలహీనుడుగా, అవ్యక్తుడుగా వుండి పోవడమా; లేక తనస్థానాన్ని భద్రపరచుకొని, తన ప్రతిష్ఠను కాపాడుకోవడమా అనేది బ్రహ్మానందరెడ్డిగారిని నేడు ఎదుర్కొంటున్న సమస్య. ఈ దృక్పథం నుండే మంత్రివర్గవిస్తరణ, శాఖల పునర్విభజన- అనే ప్రశ్నలు వుత్పన్నమయ్యాయి.

హైకమాండు ఆక్షేపణ లేకుంటే, తనమీద బహిరంగంగా యుద్ధం ప్రకటించిన ఏ. సి. – సూకల రామచంద్రారెడ్డి వంటి కొందరు మంత్రులను తొలగించుటకు ముఖ్యమంత్రి వుద్యమించి వుండవచ్చు. అట్లనే సంజీవరెడ్డి – సంజీవయ్య కలయిక అసరాచూచుకొని వారు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సంతకాలవుద్యమాన్ని ప్రారంభించి వుండవచ్చు. రెంటికీకామరాజ్ ప్రతికూలుడు. ఇవిరెండూ కొనసాగలేదు. కాని తనకు పూర్తి అనుకూలంకాని మంత్రివర్గంతో, క్రమశిక్షణలేని సహచరులతో ముఖ్యమంత్రి పరిపాలన సాగించడం సాధ్యంకాదని, దానికి ఏదోరకమైన ఏర్పాటును ముఖ్యమంత్రి చూచుకోకతప్పదని అంటున్నారు. మంత్రివర్గాన్ని విస్తరించడం జరుగవచ్చునని ఈ కారణంవల్లనే వూహించడం జరుగుతున్నది.

మంత్రివర్గాన్ని విస్తరించినా, శాఖలను మార్చినా, వాటి పర్యవసానంగా రాగల ధాటిని తట్టుకునేరకంగా వుండాల ముఖ్యమంత్రి. నీలం సంజీవరెడ్డిగారు ఏపని జేయడానికైనా సమర్థుడు. రేపు హైదరాబాదుకువచ్చి కూర్చొని ఏమేమి చేయబోతాడో, ఎవరెవర్ని రెచ్చగొట్టబోతాడో, ఎన్నెన్నిఎత్తులు ఎత్తబోతాడో ఎవరు చూచివచ్చారు? వీటన్నిటికీ ప్రతిక్రియలు ఆలోచించుకోవాలి; ఏపరిస్థితుల్లోనూ వెనుకంజ వేసేరకంగా, విఫలమయ్యేరకంగా వుండకూడదు. ఇలాంటి స్థిరచిత్తంతో, దూరదృష్టితో, తొందరపాటనేది లేకుండా శ్రీ బ్రహ్మానందరెడ్డి ముందడుగు వేస్తున్నారని అంటున్నారు. మంత్రివర్గ విస్తరణలోకాని, శాఖలమార్పులోకాని వారు తొందరపడకుండుటకు ఇదే కారణమంటున్నారు.

మంత్రివర్గ విస్తరణ విషయం ముఖ్యమంత్రి వర్గీయులనుండే వినబడుతున్నది. విస్తరణ వుండక తప్పదని వారు గట్టిగా నమ్ముతున్నారు. ఈసందర్భంలో కాబోయే మంత్రులపేర్లుకూడా ప్రచారంలోకి వచ్చేశాయి. వి. బి. రాజు, ఓబులరెడ్డి అని దినపత్రికలకుకూడా ఎక్కాయి. కె. వి. నారాయణరెడ్డిగారు, సర్కారులనుండి ఇంకొకరు వుండవచ్చుననికూడా వినికిడిస్తున్నది. మొత్తం నలుగురు కొత్తమంత్రులుంటారని ప్రచారంలోవున్న వదంతులు చెప్తున్నవి. వి. బి. రాజుగారు మంత్రి అవుతారో లేదో కాని; ఆర్. శే. సి. ఛైర్మెన్ పదవి వదలుకొని, బ్రహ్మానందరెడ్డిగారి వర్గ తంత్రభారాన్ని పైనవేసుకుంటారని నమ్మకంగా తెలుస్తున్నది. మంత్రి అయినా కావచ్చు.

మంత్రివర్గ విస్తరణనుగూర్చి ముఖ్యమంత్రి వర్గీయులనుండి వినిపించడమే కాదు; ముఖ్యమంత్రి వ్యతిరేక వర్గీయులు ఇలాంటి పరిణామాన్ని వూహిస్తున్నట్లే కనబడుతుంది. తనను మంత్రివర్గంనుండి తొలగించకపోయినా, తన శాఖలు వూడబెరకడమైనా ఖాయమనే అభిప్రాయం ఏ. సి. సుబ్బారెడ్డిగారిలో కలిగినట్లుంది. ఈమధ్య శ్రీ సుబ్బారెడ్డిగారు కామరాజ్‌ను కలుసుకొని ఈ విషయాన్నిగూర్చి మాట్లాడాడని, తనశాఖలు మార్చడం జరిగితే తాను రాజీనామా యివ్వగలనని చెప్పాడని; కామరాజ్ రాజీనామా యివ్వవద్దని, మంత్రివర్గాన్ని వదలిపెట్టవద్దని సలహా చెప్పాడని; రాజీనామా యిస్తే మరీ బలహీనమైపోతావనికూడా సుబ్బారెడ్డిగారిని హెచ్చరించారని రాజధాని రాజకీయవర్గాలలో వినిపిస్తున్నవి. దీన్నిబట్టికూడా మంత్రివర్గ విస్తరణ, శాఖల పునర్విభజన ప్రతిపాదన పొడచి వున్నదనేది స్పష్టం.

శాఖల పునర్విభజన జరిగేట్లుంటే ఏ. సి. గారి ఇరిగేషను, బలరామరెడ్డిగారి విద్యకూడా పోవచ్చునని రాజకీయజ్ఞుల వూహ. డాక్టరు లక్ష్మినరసయ్యగారి పంచాయతీ రాజ్యంకూడా చేయి మారవచ్చునంటారు. ఏమేమి మార్పులు జరగబోతాయో, ఏవి పరిణామాలు చూడబోతామో చెప్పలేము. ఏదైనా జులై 15 తేది తర్వాతే నంటున్నారు.

— —

WANTED DEALERS
All over Nellore Dist.
For our "METADOR"
(Challange Engineerings-Calcutta)
Steel Folding Furniture.
Please Contact:
RAO & GUPTA
4-A. C. Buildings,
Trunk Road - Nellore.

అన్ని స్కూళ్ళకు
యూనిఫారం గుడ్డలు
D. C. M. మెట్టూరు, బెన్నీ,
యూనిఫారంగుడ్డలు మావద్ద
వున్నవి. మేము రీటైల్‌డీలర్లు.
మాడర్న్ స్టోర్సు
టెలిఫోన్ : 421;
ట్రంకురోడ్డు–నెల్లూరు
కాఫీబోర్డు ఏజంట్లుగూడ మేమే

నెల్లూరు సబ్‌జడ్జివారి కోర్టులో

E. P. No. 145 of 1965.

Scs. No. 56 of 1960.

శ్రీ వెంకటేశ్వర యూనియన్ చిట్టుఫండ్ లిమిటెడ్–నెల్లూరు represented by the లిక్విడేటరు వీసం వెంకటేశ్వర్లు

—వాది–డిక్రీహోల్డర్.

(1) మునగా పద్మావతమ్మ (2) మునగా శేషయ్య —ప్రతివాద్లు–జె. డెట్టర్సు.

ఈ నెంబరులో ప్రతివాదులు తాలూకు "బి" షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇంగా కోర్టులో 9–7–66 తేదిన బహిరంగమైన వేలము జరుగబడును.

"బి" షెడ్యూలు:-

నెల్లూరు టవున్, సంతపేటలో నె. 10 వార్డులో డోర్ నె. 212 కు గల 10 అంకణములు మిద్దెకట్టుబడి - ఖాళీస్థలము 9 అంకణములు. మునిసిపల్ పన్ను అరియర్సుకు లోబడి సర్కారు పాట రూ. 7500/- లు.

—వి. శేషాచలం, వాదిఅడ్వకేటు

పల్లెలు - వార్తలు, విశేషాలు

నెల్లూరు

ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

O. S. No. 138 of 1965.

యల్. వి. రమణారెడ్డి & కో., రెప్రజెంటెడ్ By యల్. వి. రమణారెడ్డి వగైరాలు .... —వాదులు.

శ్రీ రామిశెట్టి వీరయ్య —ప్రతివాది.

పై నెంబరున వాదులు మీదిద దావా వేసినారు. ప్రతివాదికి నోటీసు నిమిత్తం వాయిదా 9-7-66 తేదికి చేసియున్నారు. ఆరోజు పైకోర్టులో పగలు 10 గంటలకు హాజరై మీ అక్షేపణలు తెలువుకొనవలయును.

—యం. ముల్లిఖార్జునరావు,
అడ్వకేటు.



కండల నొప్పులు
పోగొట్టుకోండి
ఇదిగో
అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి ఉండటంచేత ఒకే సీసా నెలంపాటు వస్తుంది. 70 ఏళ్ళ పేరు గడించిన అమృతాంజన్ తెలుపురంగు, తలనొప్పికి, గుండె ఆయుకు, ఇతర భాగాలు, ఆయుర్వేదమరియు నొప్పులను అమోఘమైనది.

గాలిమార్పు, నిత్యజీవితంలో తారతమ్యాలు నొప్పులను, ఆయుర్వేదమును ఇతర కారణము కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా, అద్దపెట్టెలో వస్తుంది. సీసా 'అలా'కాకతో సీదా చేయ వచ్చి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మిద్రాసు కొంబాయి - కలకత్తా - ఢిల్లీ

(5 వ పేజీ తరువాయి)

డాక్టరు దశరథరామరెడ్డి, యాగంటి రామలింగం శ్రీ గోపాల్‌గారి గుణగణాలను, వ్రతా సాన్నిహిత్యాన్ని, వుద్యోగ ధర్మ నిర్వహణలో వారి శ్రద్ధాశక్తులను కొనియాడుతూ మాట్లాడారు. వారి అభ్యున్నతిని అకాంక్షించారు. చెక్‌పోస్టు డిప్టీ కాసిల్దారు శ్రీ రామశేషయ్యగారు వందన సమర్పణం గావించారు. —మా. వి.

శ్రీ అబ్దుల్ సబ్ యిన్‌స్పెక్టరుగా వచ్చి ఎన్నోరోజులు కాలేదు. వచ్చినప్పటినుండి వ్యవిధాకారగృహాలు వగైరాలపై దాడులు జరుపుతూనే వున్నారు. ఏళ్ళు వూళ్లుగా పాతుకొనిపోయిన దురాచారాలు, అనాచారాలు ఒక్క సారి, ఒక్కవ్యక్తి రూపుమాపడం సాధ్యమయ్యేపనికాదు. తన డ్యూటీని నక్రమంగా నిర్వహిస్తున్నాడా లేదాఅని చూడాలగాని, వచ్చిన క్షణంనుండి దుమ్మెత్తిపోయుటకు ప్రారంభిస్తే, ఎవరైనా ఎట్లా వుత్సాహంగా పని చేయగలుగుతారు? అబ్దుల్ తనకు దిక్కిన కొద్ది వ్యవధిలో తీసుకున్న చర్యలకు పౌరులు సంతోషిస్తున్నారు.

గుడ్లూరు పరిక్షా ఫలితాలు

హయ్యర్ ఎలిమెంటరీస్కూలు 8 వ తరగతిలో 31 మందికిగా 28 మంది వుత్తీర్ణులైనారు. 90 శాతం. హెడ్మాస్టరు శ్రీ కె. సుబ్బరాయుడు శ్రద్ధతీసుకున్నట్లే!

చెన్నూరు కావ్యపఠనం

కోవూరు తాలూకా చెన్నూరు యువజనమండలి అధ్వర్యంలో శ్రీ ఆర్. లక్ష్మీకాంతరావు అధ్యక్షతన కావ్యపఠనం జరిగింది. శ్రీ ఆర్. అనంతపద్మనాభరావు తన 'రామకథా వివంది'ని పఠనం గావించారు. శైలి, భాష, కథనము చక్కని పాఠంలో నడిచాయి. కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణారెడ్డి దన్యవాదములు చెప్పారు.

—ఒ. వి.

ఆత్మకూరు టి. డి. ఓ.

ఆత్మకూరునుండి నమితి స్థాయినంమ నభ్యుడు శ్రీ చిన్న వెంకటసుబ్బయ్య ఇలా వ్రాస్తున్నారు. ఆ వ్రకటనకు ముందు శ్రీ వెంకటసుబ్బయ్యనుగూర్చి ఒక మాట: వెంకటసుబ్బయ్య ఆత్మకూరులో కాంగ్రెస్‌కు ఒకఅండ, కొండ. ఈనాడుకాదు; రెండు దశాబ్దాలనుండి వుండవచ్చు. బహుశా అనం నంజీవరెడ్డి ఆత్మకూరు రాజకీయాలలో ప్రవేశించకముందునుండి కాంగ్రెస్ సేవకుడు. పిసిసి నభ్యులు, డిసిసి నభ్యులు మిల్లుగుడ్డలు వేస్తారుకాని, ఈ వెంకటసుబ్బయ్యమాత్రం అడ్డరు తప్పదు. కాంగ్రెస్ వాదిగా కమ్యూనిస్టుల నెదుర్కొన్నవాడే, సోషలిస్టుల నెదుర్కొన్నవాడే, అనం నంజీవరెడ్డి ఎన్నికలలో రాత్రింబవళ్లు కృషిజేసినవాడే; వాళ్లు అగ్గిలో దూకమన్నా దూకినవాడే. అటిన్న వెంకటసుబ్బయ్య ఈనాడు తిరువతి నాయుడుగారివలె, ఇంకా అనేకమందివలె ఒక ''తగులంవెట్టబడిన తెవ్వ. త్రోసివేయబడిన నిచ్చెన''

ఇక టిన్న వెంకటసుబ్బయ్య ప్రకటన సారాంశం-

ఆత్మకూరు నమితి 7 వ స్థాయినంమ నసూవేశం 17-6-66 తేది వుండింది. అందులో నేనూ ఒక నభ్యుణ్ణి. ఆ నమావేశానికి నేను, పొంగూరు సర్పంచ్ శ్రీ శ్రీ పార్థవర్లి వుబ్బారెడ్డి మాత్రం హాజరైనాము. నమితి అధ్యక్షుడులేరు. వి. డి. ఓ. గారు వచ్చారు. వచ్చీరాగానే అజెండాన్ను రిజిస్టరు, బత్తాల ఆక్విటెన్సు రిజిస్టరు మా ముందు వుంచి నంతకాలు పెట్టమన్నారు. ఇద్దరం పెట్టేశాము. వి. డి. ఓ. గారు తన బొక్కా ఎడమతోటిలోనుంచి ఎడమచేత్తో మా బత్తాడబ్బుతీసి జేబిల్‌మీదవడేసి బయటకు లేచిపోయారు. మేమిద్దరం కూర్చొనేవున్నాం. 20 నిమిషాల తర్వాత వి. డి. ఓ. గారు తిరిగివచ్చారు. గుమాస్తాను పిలిచి అజండా చదవమన్నారు. కోరం లేదుకాబట్టి, అధ్యక్షుడు లేడుకాబట్టి నమావేశాన్ని వాయిదావేయమని నేను సూచించాను. ఏదైనా ఆనుమానాలుంటే తాను చెప్తానని, ప్రెసిడెంటు లేనంతమాత్రాన మీటింగు వాయిదా వేయడం అనవసరం అని, తర్వాత కొంతమంది మెంబర్లచేత నంతకాలు చేయిస్తాము, కాబట్టి గుమాస్తా నబ్బర్లు చదువుతాడు, మీరు నంతకాలు పెట్టిపొండి అన్నారు వి. డి. ఓ. దానికి నేను నమ్మశించలేదు. వాయిదా వేయమని కోరినాను. దానిపై వాయిదా వేస్తాలే అని చెప్తూ మిన్నుప్పున్తకం డ్రాయర్లో పెట్టుకున్నాడు. నాకు అనుమానంవచ్చి మా ముందే వాయిదావేసినట్లు వ్రాయమని కోరినాను. తాను వ్రాయడానికి వీల్లేదని, నన్ను వ్రాయమన్నారు వి. డి. ఓ. ఆ విధంగానే వ్రాశాను.

దీనితర్వాత నేనొక మాటన్నాను: ఎడమచేత్తో డబ్బుతీసి జేబిల్‌మీద విసరి వేయడం, నత్యుల వచ్చీరాకముందే వారి ముందు బత్తాల ఆక్విటెన్సు పున్తకం పెట్టడం నత్యులను గౌరవించే పద్ధతికాని, నేను బత్తాడబ్బులకోసం నమావేశానికివచ్చినట్లు వి. డి. ఓ. గారు భావించినట్లుంది అన్నాను. నాతోటి నత్యుడైన శ్రీ వుబ్బారెడ్డిగారుకూడా నాతో పీటీకి వచ్చారు. తర్వాత ఎవరి దారినవాళ్లం పోయాము. నేను వువ్వలపాటి వెంకయ్యతో కలిసి ఇంటికి వస్తుండగా వి. డి. ఓ. గారు ఇద్దరు గ్రామసేవకులతో, ఒక బవానతో అదే దారినవచ్చి, నన్నుఆపి-''ఇంచార్జ అపీసులో నాకు మర్యాద తెలియదని అడిగి అక్కడ నిలవకుండా వచ్చేశావు. ఏమి మర్యాద తెలియదో ఇప్పుడు చెప్పు'' అని అడిగారు. ఆఫీసులోచెప్పిన మాటలే మళ్ళి చెప్పాను. అందుమీదట వి. డి. ఓ. గారు ''నీ విషయము, వుబ్బారెడ్డి విషయము నాకు తెలును. నీవెవరినో, నానంగతి వీడిబో పూర్తిగాతెలునుకొని ప్రవర్తించు'' అని గద్దించాడు. నాతోవున్న వెంకయ్య వి. డి. ఓ. ను వారించాడు. అత్మకూరు వి. డి. ఓ. వ్యవహారం ఈ విధంగా వుంటున్నది- ఇదీ చిన్న వెంకటసుబ్బయ్యగారి ప్రకటన.

అత్మకూరు నమితి అధికార్లలో, ఉద్యోగులలో ఇలాంటి ప్రవర్తన తరచు పొడసూపుతున్నది. ఇలాంటివి నహించి పూరుకోవడం ఎవ్వరికైనా, ఎప్పుడైనా మంచిదికాదు. అనం నంజీవరెడ్డిగారు ఇది గమనించగలరనే ఆశిస్తాము. —మా. వి.

చెన్నారెడ్డిపల్లి దోపిడి

అత్మకూరు తాలూకా చెన్నారెడ్డివల్లెలో గత 18 తేది రాత్రి లక్కు రమణారెడ్డి ఇంటిలోకి ముగ్గురు వ్యక్తులు ప్రవేశించి, నిద్రపోతున్న అతనిని మందానికి కట్టివేసి, కత్తిచూపి బెదరించి తాళాలు తీసుకొని, పెట్టెలోని దొక్కం మనూరు 1600 లు తీసికొని పారిపోయారు.

ఈ ప్రాంతంలో 7 గురు దొంగలు తిరుగుతున్నట్లు, అందులో ఒకర్ని అత్మకూరు పొలీసులు పట్టించినట్లు తెలుస్తున్నది. ప్రజలు భయభ్రాంతులై, రాత్రులు నిద్రకూడా శేషజాగారాలుంటున్నారు. ప్రభుత్వం ప్రజలకు రక్షణ కల్పించడం అవనరం. —నరహరి కొండారెడ్డి
సర్పంచ్

సొత్ మోపూరు కళ్ళు

స్టూడెంట్సు యూత్ కళ్ళు-లైబ్రెరి క్రొత్త కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. శ్రీ నెల్లూరు ధాన్యకరరెడ్డి - అధ్యక్షుడు; శ్రీ డి. వి. కృష్ణయ్య- వైస్ ప్రెసిడెంటు; శ్రీ వి. వెంచలయ్య- కార్యదర్శి; శ్రీ సిహెచ్. నరసారెడ్డి కోశాధికారి; ఎఆ. వరంధామరెడ్డి, వి. ధనంజయరెడ్డి, కె. దశరథరామయ్య, ఎఆ. జనార్దనరెడ్డి, సిహెచ్. లక్ష్మయ్య-నభ్యులు.

అనుమనముద్రంపేట ఆరోపణ

సర్పంచ్ పంచాయతీ నిధులనుండి 22-1-66 నుండి 6-6-66 తేది వరకు అరుదఫాలుగా మొత్తం రూ 6684-14 లు డ్రా చేశారని; గ్రామంలో పంచాయతీ అభివృద్ధి కార్యాలేమీ జరగలేదని; ఈధనాన్ని వినియోగించినట్లు అని ప్రశ్నిస్తున్నాడు యువ జననంఘం ప్రెసిడెంటు శ్రీ పూటూరు వజ్రాలు. తిలాపంచాయతీ ఆఫీసరు పోయి తనిఖీచేస్తే యదార్థం బయటపడుతుంది గదా!

బల్లిపల్లి పిర్యాదు

మంత్రసానిశేక మాతా శిశు సంరక్షణ కేంద్రం 10-12-65 నుండి మూయబడి వున్నది. ఇదివరకొకసారికూడా యిదే విధంగా జరిగింది. దుష్టప్రభ్మ ప్రజలు అసౌకర్యానికి గురియవుతున్నారు. జిల్లా హెల్తాఫీవరుగారు వెంటనే మంత్రసానిని వేసి, ఇకముందైనా ప్రజలను ఇలాంటి అసౌకర్యానికి గురిచేయ కుండురుగాక యని కోరుతున్నాము. —గ్రామస్తుడు

తురిమెర్ల రేడియో

గ్రామంలోవుండే రేడియోగొంతు వూడిపోయి నెలరోజులకు పైగా అయింది. పైవారికి చెప్పవున్నా బాగుచేసిన పాపాన పోలేదు. వేసవికాలం. విద్యార్థులు శలవులకు ఇళ్లకు వచ్చివుంటారు. వార్తలుతెలిసే అవకాశంలేదు. అంతమాత్రానికి రేడియో ఎందుకు? —ఒక శ్రోత

మారెళ్ల హాస్టలు

దర్శికాలూకా మారెళ్ల హైస్కూలులో చేరదలచిన షెడ్యూల్డు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రభుత్వహాస్టలులో వుచితభోజనవసతి వున్నదని, కొద్ది సీట్లుకాబట్టి త్వరగా బి. సి. లతో వచ్చి స్కూల్లో చేరవలసిందని హెడ్మాస్టరుగారు కోరుతున్నారు.

మామిడిపూడి పంచాయతీ

గ్రామాభివృద్ధి తనపని కాదనుకున్నట్లున్నదిమావందాయతి.రేడియో,లైబ్రరీగ్రామస్థులకువుపయోగపడడంలేదు. ఇంటివన్నులుఅడిగేవారు, ఇచ్చేవారు శేకపోయినా, నూటికినూరుపాళ్లు వసూలైనట్లు కీర్తిరావడం సంతోషించదగిన విషయం. 1965లో దొరువుల చేవల వేలం జరిగింది. ఎంతవచ్చిందో ఏమైందో తెలియదు. ఐనువచ్చే రోడ్డు అధ్వానస్థితిలోవుంచే దాన్ని బాగుచేయకుండా, డొంకరిపేరుకు 10 వేలు ఖర్చు పెట్టబడింది. పంచాయతీ పొలిమేరల్లో విద్యుత్తు పోతున్నదికాని, మా గ్రామానికి మాత్రంలేదు. ఇక గ్రామ పారిశుద్ధ్యం నంగతి వ్రస్తావించనే వనిలేదు. ఇటువంటి ప్రెసిడెంట్లుండే పంచాయతీరాజ్య వలాలు ప్రజల అనుభవానికి ఎట్లా వస్తాయి?

—గ్రామస్తుడు

సిద్ధీపురం పిల్లలు

1964 లో స్థాపించబడిన ''శ్రీ నెహ్రూ పిల్లల నహకార నంఘం'' వార్షికోత్సవం యిటీవల జరిగింది. తమ నంఘస్థాపనకు తోడ్పడి, పెంది పెద్దజేసిన తల్లిదండ్రులకు కృతజ్ఞతాభివందనములు తెలువబడినవి. 100 మంది పిల్లలు నత్యులుగాగల ఈ నహకారనంఘానికి రూ 2650-40 లు వసూలైనవట. దీని అధ్యక్షుడు డేగా రామచంద్రారెడ్డి, నహకార ప్రెసిడెంటు కె. వీర రామవులు, కార్యదర్శులు ఎన్. పెంచలు నాయుడు- బి. కృష్ణయ్య, పరిశీలన సి. దయాకరరెడ్డి.

వార్షికోత్సవంలో డాక్టరు పి. సీతారామారావు శ్రీ కె. వీరయ్య; శ్రీ కె. గోపాలకృష్ణయ్య ప్రభృతులంతా పాల్గొన్నారు. నాటక, వాటిక ప్రదర్శనాలు జరిగాయి. శ్రీ ఎం. కాంసుబ్బారావు బహుమతి ప్రదానం చేశారు. —ఒ. వి.

దుత్తలూరు పిడ్కోలు

పొన్నలూరుకు బదిలీఅయిన పోస్టుమాస్టరు శ్రీ వి. సోమయ్యకు పోస్టల్ సిబ్బంది వీడ్కోలు ఇచ్చింది. శ్రీ సోమయ్య ప్రజలకు, తన సిబ్బందికి ప్రేమపాత్రుడుగా మెలిగినవారు. -ఒ.వి.

శివారెడ్డి పద్యాలు

కాంగ్రేసు సభ్యత్వం

బుద్ధి గడ్డిదింది బోల్తబడ్డానేను,
అందలొకటిగుండి అదినాల్గో
నాకు కాంగిరేనులోక దగిలిందారు.
చిక్కు, నన్తవుండ పీక్కొలేక!

నంజ్విరెడ్డి! నీకు నల్గాముజేస్తాను,
మోకరిన్త శిరము నీకు ఎఆ సి!
పట్టిమాడకండి పాతకాంగ్రేసోణ్ణి
బిడ్డలున్నవాణ్ణి వీదవాణ్ణి!

పీడుకొండలోడ హే తిరువతెంకన్న!
వడ్డికాసులోడ! దొడ్డవేల్పు!
స్వామి! కొండకొన్త యీముప్పదప్పించు
కవిని నన్నుకాన్త కనికరించు!

అభియోగం

అమెరికాదు తాను అమ్మజూపిందంట
యిండియాను గాంది యిందిరమ్మ,
కమ్యూనిస్టుపార్టి కస్నీరు వెడుతుంది,
మోసులెత్తె తమలో దేశభక్తి!

మడిమలొత్తవచ్చు మాస్కోకు, చైనాకు
గొడుగుబట్టవచ్చు గొవ్వజేసి,
కాని అమెరికాలొ పీనాడుస్నేహమ్ము
పనికిరాదు వాల్తొ వలకరాదు!


మాదీభారతదేశము,
మిది రహ్య నవ్వవైన, మికెందుకు యీ బాధ?
మిరాజకీయము
బోధపడిందయ్య, నమ్మబోవెవ్వారల్.

స్కూలుఫీజు

కట్టలేముస్కూలు కట్నాలుచెల్లించ
లేము, ప్రైమరీక లేటుజేస్తె
ప్రైను జట్టిమాన, వల్లేము యీబాధ
చేతినిండవుంచు చెప్పబల్ల!

ప్రాలుమాలకుండ ప్రతివాడు చదవాలి
బడికిపోకపోతె బాగుపడరు,
అరవడంల చదువురువు భారంగుంది
మనలొ నిమ్నజాతి మాటవేరు!

అడపిల్లలాల్నె అబ్బాయిలకుగూడ
ఎన్నసెల్వివరకు ఎట్టఫీజు
కట్టకుండజెయ్యి కాను బ్రహ్మానంద
రెడ్డి! వెంట్ను ఆర్డరెయ్యిరేపె!



★ ★ ★ మా మద్రాసు సినీవిలేఖరి ★ ★

* సత్యజిత్‌రాయిపట్ల ప్రభుత్వ పక్షపాత వైఖరి
* భానూపిక్చర్సు చిత్రంలో కృష్ణంరాజుబదులు రాంమోహన్?
* హంతకులొస్తున్నారు జాగ్రత్త!
* 'కన్నెమనసులు' పూర్తి అయినట్లే
* అగ్గిభరాటా తర్వాత అగ్గిదొరట!

సత్యజిత్ రాయ్‌పట్ల ప్రభుత్వ పక్షపాత వైఖరి

బెంగాల్ అంటే సంచలనరాష్ట్రం. ఆంధ్రకు ముందూ వెనుకగా వుంటుంది రాజకీయాల విషయంలో, ఉద్రేకాల విషయంలో. సినిమాలవిషయంలో బెంగాల్‌ది అగ్రతాంబూలం. అసలు మనదేశంలో చిత్రపరిశ్రమ కాలూనింది బెంగాల్‌లో. అలనాడు బారువాలాంటి వ్యక్తులు భారతదేశంలో సినిమా పెంపొందడానికి దోహదంచేశారు. పాదులువేశారు. కాదనం. దానికి ప్రపంచంలో గుర్తింపు కలిగేటట్లు చేసింది యీనాడు సత్యజిత్ రాయ్ అదీ కాదనం.

రాయ్ మహామేధావి. బెంగాలీల కొలబద్దప్రకారం అసలు బెంగాలీ అనేవాడు ప్రతివాడూ మహామేధావి. అలాఅని కేంద్రాన్ని కూడా నమ్మిస్తూవచ్చారు. పదేళ్ల క్రితం సత్యజిత్ రాయ్ ఓ అనామకచిత్రంతీశాడు. తీయలేని దస్థితిలో బెంగాల్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగావున్న ఆయన చుట్టం, ప్రభుత్వంచేత ఆర్థికసహాయం చేయించి, తన పలుకుబడి వుపయోగించి, దానికే కేంద్రంలో వుత్తమచిత్రం బహుమతి యిప్పించారు. అంతవరకు వోప్పుకుందాం. అభిమానంగదామరి.

అప్పటినుంచి రాయ్‌గారు తీసే ప్రతిచిత్రమూ విచిత్రంగా కళాఖండమూ, ఉత్తమచిత్రమూ అయిపోతూంది. మంచిచిత్రాలు తీసేవారు యెప్పుడూ మంచివే తీస్తారు–వారి మేధ మొక్కపోదు అనివాదిస్తే కాదనం. కాని అంతర్జాతీయ చిత్రప్రదర్శనాల్లో విధిగా రాయ్‌చిత్రమో, రాయ్ మార్కుచిత్రమో కాపదే బహుమతి పొందదు. ఒకటి రెండుసార్లు మినహా కేంద్రం కావాలనే రాయ్ చిత్రాలనే ఎన్నికచేస్తుంది. అది పక్షపాతమే పోటీలో అంతకుమించిన చిత్రం వున్నా, రాయ్ కాకపోతే, అంతర్జాతీయంగా మర్యాద దక్కదు అనే అనుమానం కలిగిందారు వారికి.

ఈ ఏడాది బెర్లిన్ వుత్సవాలకు భారతప్రభుత్వం మూడుచిత్రాలను ఎన్నికచేసింది. ప్రాముఖ్యంగా అవి మమత, గైడ్, నాయక్. యీ మూడింటిలో మమతనుగురించి, గైడ్‌నుగురించి ప్రజలకు తెలుసు. మమతలో సుచిత్రాసేన్, అశోక్‌కుమారుల నటన అపూర్వం, అనితరం. అలాగే గైడ్‌లో వహిదారెహ్మాన్ నృత్యాలు, నటన, కథావస్తువు సైతం ఉత్తమమైనవి. రెండూ భారత చిత్రాలస్థాయిని, అభిరుచిని విదేశాలకు చాటి చెప్పగలవే.


'మమత' తొలి వడపోతలోనే తప్పుకోవలసి వచ్చింది. చివరకు 'నాయక్' కోసం గైడ్ విరమించుకోవలసివచ్చింది. బెర్లిన్ వుత్సవ నిర్వాహకులు రాయ్ చిత్రం పంపమన్నారట. ఏం అన్యాయం యిది అంటే రాయ్ పూర్వమే, ఉత్సవ నిర్వాహకులతో ఏర్పాట్లు చేసుకుని వున్నారని చాలామంది అనుమానం. వారు పంపమన్న చిత్రం పంపడానికి మన ప్రభుత్వం గుడ్డిదా! తాము మంచిదని, యోగ్యమైనదని ఎన్నికచేసిన చిత్రం పంపాలిగాని. ఇదే బాధను పాపం దిలీప్‌కుమార్ వ్యక్తంచేశాడు ఎవరు విన్నారు అతని గోల. సత్యజిత్ రాయ్ సౌకర్యంకోసం యితర చిత్రాలు ఎంత విలువగలవి అయినా, త్యాగం చేయవలసి వస్తోంది.


మామూలు చిత్రాలు సాంఘికాలో జానపదాలో, పౌరాణికాలో, చారిత్రకాలో కానీ, అంతర్జాతీయ చిత్రప్రదర్శనాల్లోకి వచ్చే చిత్రాలు రెండురకాలు, ముఖ్యంగాప్రయిజు చిత్రాలు, సెయింట్ చిత్రాలు. అన్ని చిత్రాలకు ప్రయిజు రాదు. ప్రయిజువచ్చిన చిత్రాలు విధిగా అందరూ ప్రశంసించేవి (పెయిడుచేసేవి) కానవసరంలేదు. రాయ్ చిత్రాలు మొదటికోవకే చెందుతాయి. గైడ్ లాంటి చిత్రాలు రెండవశ్రేణికి చెందుతాయి.

ఇక్కడ కొంత వివరిస్తాను. రాయ్ చిత్రాలలో ఏమున్నది? రాయ్ చిత్రాలు భారతీయ సంస్కృతికి, నాగరికతకు, సాంప్రదాయానికి దర్పణాలని విదేశాలలో చిటికిడి. బాష్...శుద్ధాబద్ధం అంటాను. రాయ్ చిత్రాలు చూచేవారు, బెంగాలీలు కానివారు ఎవరైనా యిదే అంటారు. అతని చిత్రాలలో రాయ్ మాత్రమే కనిపిస్తాడు. దర్శకుని భావుకత, మేధస్సు, టాలెంట్, స్పార్కుమాత్రమే అవుపిస్తాయి. కాని ఆ చిత్రాల కథలు, ఆ పాత్రల తీరుతెన్నులు, జీవన విధానంచూస్తే భారతీయులమైన మనకే సిగ్గువ్వ, అసహ్యం కలుగుతుంది. ఏమిటీ మనదేశం, మన ప్రజ–యింత నికృష్టంగావుందా అనుకుంటాం. దేశంలో క్రమంగా అడుగంటి అంతర్థానమౌతున్న దారిద్ర్యాన్ని,విద్యావిహీనతను, దైన్యాన్ని, అరాచకాన్ని యింకా ముమ్మరంగా వున్నాయనిచెప్పే రాయ్ చిత్రాలా మన దేశసంస్కృతికి దర్పణాలు? వాటినా ప్రభుత్వం యెన్నికచేసి, విదేశాలలో ప్రదర్శనాలకు యెగుమతి చేయడం? అత్యద్భుత కళాఖండాలు ఎన్నిలేవు? మొఘల్–ఇ–ఆజాం లాంటి చిత్రాలేమైనాయి? పోనీ, భగత్‌సింగ్, వివేకానంద, సుభాస్‌చంద్రబోస్ జీవితాలపై తీసిన చిత్రాలేమైనాయి? ప్రభుత్వం కన్నుకప్పి ప్రజల్ని దేశాన్ని యిలాకూడా మోసంచేసి, ఆశ్రితులకు పక్షపాతం చూపుతోంది.

ఈవిడాది ఢిల్లీలో అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనలు అక్టోబరులో జరగవలసివుంది గాని, వీసాదణాన్నో, బహుశా రాబోయ్యే ఎన్నికలే కారణం అయివుండవచ్చు, వాయిదావేశారు. నిరుటి ఉత్సవాలలో నానా దేశాలనుండి వచ్చిన అతిథులకు మర్యాదలు జరగలేదని, కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వ నమాచారశాఖ కలిగించలేకపోయిందని అందరికీతెలుసు. చివరకు,

—కొరవ 12 వ పేజీలో


పి. ఎస్. అర్. పిక్చర్స్‌వారి 'హంతకులొస్తున్నారు జాగ్రత్త' లో చలంజుట్టు చిక్కించుకున్న గీతాంజలి



మిస్ లత కల్లూరు

ప్ర: నేను పెళ్లికాక ఉద్యోగం చేస్తున్నాను. నన్ను దగ్గరతీసిన ఒకతనిని మనసార ప్రేమించుచున్నాను. వారికి కొంచెం వయస్సుమీరింది. యువకుని ప్రేమించి పెండ్లిచేసుకోమని నా తల్లిదండ్రులు అంటున్నారు. నేను ప్రేమించడం తప్పంటారా? లేక మా పెద్దలమాట వినమంటారా?

జ: మీరు చెప్పిన వయసుమళ్లిన అతన్ని మనసారా ప్రేమించడం అన్నదినిజం కాదు. అతను మిమ్మల్ని దగ్గరకుతీశాడని, ఆదరించాడనే కృతజ్ఞతను, పరిస్థితుల వొత్తిడివల్ల ప్రేమగా చెప్పుకుంటున్నారు. ఈడైన వానిని పెళ్లిచేసుకోమనే పెద్దలు చెబుతారు. పెండ్లికి మనసుపడటం ఒక్కటే ప్రధాన యోగ్యతకాదు. అంతస్థు, ఆర్థికస్థితి, మనసు, వయసు ఎన్నోచూచుకోవాలి.

ఏ. వరదయ్య నెల్లూరు

ప్ర: ఏ. నాగేశ్వరరావు తీసిన తొలిచిత్రమేది? ఇప్పుడు తియ్యబోవుచిత్రమేది?

జ: శ్రీ నాగేశ్వరరావు ఇంతవరకూ చిత్రం తియలేదు. ఎన్నో చిత్రాలలో నటించారు. అన్నపూర్ణా సంస్థ కేవలం నాగేశ్వరరావుది కాదు. ఆయన భార్య పేరు అన్నపూర్ణ కావడంతో అది ఆయన స్వంతసంస్థ అనుకుంటారు చాలమంది. ఆసంస్థ తీయబోయేచిత్రం 'పూలరంగడు'.

ఇ. టి. రామారావు కావలి

ప్ర: సురేశావారి విజయశంఖంలో మొదట హీరోయిన్‌గావున్న రాజసులోచనను తొలగించి రాజశ్రీని, సిటాడెల్‌వారి 'ప్రేమలో ప్రమాదం' లో రాజశ్రీని తొలగించి కృష్ణకుమారిని, ఇందిరా కమలవారి చిత్రంలో కృష్ణకుమారిని తొలగించి రాజశ్రీని బుక్‌చేశారుగదా. వాటికి నిజమైన కారణాలు యేమిటో తెలుపుతారా?

జ: నిర్మాతలకు ఆయా తారలపై మోజు ప్రధాన కారణం. రెండవది నిర్మాతలు చెప్పేమాట ఆర్టిస్టు ట్రబుల్ ....ఇది అంతగా నిజంకాదు. రాజసులోచన షేప్ బాగాలేకపోవడం, కృష్ణకుమారి వయసు మళ్లడం, రాజశ్రీ నవయవ్వనంలో వుండటం కారణాలుగా అనుకోవచ్చు.

— —

గమనిక

ప్రశ్నలను

ఈ క్రిందవున్న కొత్త చిరునామాకు పంపండి:

'యామినీదేవి'

12 బి. సుబ్బారెడ్డి స్ట్రీటు,

వెస్టు మాంబళం,

మద్రాసు–33

మంచి

ఇండ్ల స్థలములు

నెల్లూరు జిల్లాకోర్టు ఎదుట కోథజ నగర్‌లో విక్రయించబడును.

వివరములకు:-

కోథజ పెయింట్సు–నెల్లూరు

లేక

అరుణాస్టోర్సు–ట్రంకురోడ్డు

జోను డి॥ ము॥ కోర్టులో

O. S. No. 44 of 1965.

E. P. No. 50 of 1966.

యస్. రామయ్య ... —వాది.

E. G. సోమశేఖరం వగైరాలు ... —ప్రతివాదులు.

వేలం ప్రకటన:-

2-వ ప్రతివాది తాలూకు, కొత్తకోట గ్రామంలోని:- (1) సర్వే నెం. 146 రు, య 6–93 ట్లు (2) సర్వే నెం. 147 రు, య 4–10 ట్లు భూములను పై కోర్టులో 25-8–1966 తేదిన వేలము వేయుదురు. కావలసినవారు సవాలు చేయవచ్చును.

—యస్. కిృష్ణమాచార్యులు. వాది అడ్వకేటు.

కావలి సబ్‌జడ్జి కోర్టులో

O. S. No. 65 of 1965.

నల్లపరెడ్డి వెంకటస్వామిరెడ్డి – సాకిన్, యినమడుగు - కోవూరు తా॥ —వాది.

(1) వెల్లంకి వెంకటరమణమ్మ, భర్త వెంకటసుబ్బయ్య - కామాక్షినగరు–వంతపేట - నెల్లూరు —ప్రతివాది.

వాది చేసిన ఆయకం దావాలో 1-వ ప్రతివాదికి దావా నోటీసుకున్ను, సదరు దావాలో 39 ఆ॥ 1-వ రూలు ప్రకారము పెట్టబడిన 1-A నె. 28/66 టులో 1-వ రెస్పాండెంటుయగు 1-వ ప్రతివాదికిన్ని, 4-వ రెస్పాండెంటుగా చేర్చబడిన పొంగూరు దశరథరామరెడ్డికిన్ని నోటీసుకున్ను 1-8-66 తేదికి వాయిదా వేసివున్నారు. వాయిదారోజు పై వారలు పై కోర్టుకు పగలు 10 గంటలకు హాజరై తమకు గల ఆక్షేపణలను తెలుపుకోనియెడల వారిపరోక్షమందు విచారించి తీర్మానంచేయబడును.

—యం. వెంకటనారాయణయ్య, వాది–పిటిషనరు ప్లీడరు.

నెల్లూరు మునసబు మేజిస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 2 of 1966.

Ses. No. 640 of 1961.

చిన్ని యతిరాజమ్మ —వాది.

(1) దూడల రోశయ్య వగైరాలు ... —ప్రతివాదులు.

యావన్మందికి తెలుపడ మేమనగా:-

ఇందుక్రింద వివరించిన 3-వ ప్రతివాది అయిన దూడల రమణయ్యతాలూకు స్థిరాస్తులను యీ కాకీకి పై కోర్టు వారి యెదుట 11–7-1966 తేదిన పగలు 11 గంటల నుంచి యేలము వేయబడునని తెలుపడమయినది.

యేలమువేయు స్థిరాస్తులు:-

నెల్లూరు తాలూకా, కుముందానపేటం గ్రామంలో 3-వ ప్రతివాదికి హక్కుకలిగి అతని స్వాధీనానుభవములో యుండు నెం. 28 రు పట్టా సర్వే నెం. 69/1 రు, య 1–15 ట్లు. కిృయం రు. 700/- లు. నెం. 28 రు పట్టా సర్వే నెం. 78/2 రు, య 1–66 ట్లు. కిృయం రు. 1000/- లు. కుల్లం- యు 2–81 ట్లు మాగాణి భూములున్ను, ఈ భూములకు పారుదలఆన్యోన్యిపారుదల కాలువలు హక్కులువగైరాలు యావత్తు హక్కులు.

—కె. కోదండరామయ్య. వాది అడ్వకేటు.

చంద్రభవన్

నెల్లూరు



31 సంవత్సరములుగా నెల్లూరులో అందరి మన్ననపొందుతూ యున్న నిలకడగల కాఫీ భోజన హోటల్

ప్రకటన

* * *

కావలి తాలూకా, గట్టుపల్లి మజరా, చింతలపాళెం గ్రామ కాపురస్థుడు ఘంటా వెంకయ్య కుమారుడు వెంకటసుబ్బనాయుడు అనే నేను యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా:-

నాది తొలుత రాపూరు తాలూకా, దొరువుపాడు గ్రామము - నేను కావలి తాలూకా, గట్టుపల్లి మజరా, చింతలపాళెం గ్రామమునకు ఇప్పటికి షుమారు 40 సం॥ ముల క్రిందట వచ్చి నా స్వార్జితముగా స్థిరచరఆస్తులను సంపాదించుకొన్నాను. నాకు దొరువుపాడు గ్రామంలో ఏలాంటి పిత్రార్జితమునులేదు. నాకు ఒక కుమారుడున్నూ, ముగ్గురు కుమార్తెలు కలరు. నా కుమారుడు 23-4-64 తేదిన నిస్సంతుగా చనిపోయినాడు. నా ఆస్తిని గురించి నేను నా తదనంతరము నా ముగ్గురు కుమార్తెలకు చెందులాగున 27-8-64 తేదిన రిజిష్టరు వీలునామా వ్రాయించి యిచ్చినాను. యిప్పుడు నా విరోధుల ప్రోత్సాహముతో నా కుమారుని భార్యలు నా ఆస్తిని ఇతరుల పేర అన్యాక్రాంతము చేయదలచినట్లు తెలియుచున్నది. అటువంటి అన్యాక్రాంతములు యేమిన్నీ చెల్లనేరవు. నా కుమారుని భార్యలకు యేలాంటి హక్కున్నూ లేదు. వరదరు అన్యాక్రాంతములు నన్ను బద్ధగించవు. ఇతరులు యెవరున్నూ కొనుగోలు చేసికొనగూడదు.

యిట్లు,

ఘంటా వెంకటసుబ్బనాయుడు

అనంతపురం సబ్ కోర్టులో

S. C. No. 87 of 1964.

E. P. No. 118 of 1965.

యం. పెద్దఓబళప్ప —వాది.

బి. అక్కసెట్టి —ప్రతివాది.

వాదివరం వస్తిశేషః:-

పై నెంబరులో ప్రతివాదిపైన పొందిన డిక్రీ అములుజరిపి కోర్టుద్వారా షెడ్యూలు దాఖలా అతని భూములు జప్తీ చేయించి యేలమునకు తేబడినది. వేలమువాయిదా 12-8-1966 తేదికి వేసినారు. ఆ దినం సవాలుదార్లు పై కోర్టులో హాజరై సవాలు చేయవచ్చును. అఖరు సవాలుదారు వేలం పాడిన మొత్తంలో ¼ భాగం డిపాజిటు చేయవలెను. మిల్లే ¾ భాగం మొత్తం సేలు సర్టిఫికేటు మొత్తం పదిహేనురోజులలో డిపాజిట్టు చేయవలెను.

ఐ. పి. షెడ్యూలు:-

అనంతపురం ఆర్. డి. సదరి సబ్ ఆర్. డి. కు చేరిన అనంతపురం తాలూకా, బయపురం గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవంగల జమీను - వివరము:-

బాబు సర్కారుకుష్కి, సర్వే నెం. 43/1 ఎకరు, యం 13-57 ట్లు, కులం: 21, తరం రు. 1-11-0 లు వెల: రు. 1200/- లు.

—పి. సుబ్బయ్యచౌదరి,
వాది అడ్వకేటు.

వారం... వారం...

(3 వ పుట తరువాత)

తిని వారు మరచినారు. ఇది ఒకటిన్నర సంవత్సరంక్రితం జరిగింది, యుగోస్లావియాలో... ఈ రూపాయి మారకం విలువ తగ్గింపు ప్రభుత్వానికి ఆనందం కలిగించే విషయంకాదు. ఇది మందిదికాకున్నా, తక్కువ చెరుపు. ఇది జరగకపోతే, ఇంకా చాలా బాధ కలిగివుండేది..."

ముక్తసరిగా యిదీ డీవాల్యుయేషన్ తర్వాతి కథ. దేశమంతా ప్రధాని అండన నిల్చి, ఆర్థికంగా దేశం వుంటుకునేట్లు చేయవలెను. జై జవాన్, జై కిసాన్ అని స్వర్గీయ శాస్త్రి నినాదమిచ్చినపుడు వీర్పడినస్థితి మళ్లీ రావలెను.

అప్పుడు యుద్ధం వుండెను. గనక అందరికీ ఏకదృష్టి వుండెను. ఇప్పుడు దేశాన్ని యీ గతికి తెచ్చినవారిపై కోపతాపాలున్నది. పైగా, ఈ సమయంలో ఎవరితో ప్రజలు సహకరించవలెనో, వారిపై ప్రజలకు ఆదరంలేదు. ఆనాడు సేన దేశాన్ని రక్షించింది. సేనకు అంతా సాయపడ్డారు. మధ్యలోవుండిన ప్రభుత్వం మీదకు విమర్శకదృష్టి పోలేదు.

అందువలన, పాలించే పక్షంలోని చెత్త చెదారంపోయి, ప్రజాభిమానాన్ని, ఆదరణను పొందగలవారు ఆ పక్షంలోకి ప్రవేశిస్తారనే నమ్మకం వుంటేతప్ప ప్రజల సంపూర్ణ సహకారం ఉత్సాహవంతంగా రాదు. ఇందిరాగాంధిని ఎదుర్కొన్న పెద్ద సమస్య యిది.

ఇది రాజకీయమైన రూపు కలిగివున్నది గాని, వాస్తవంగా నైతిక సమస్య.

ఇందిరాగాంధివలె ఆలోచించేవారూ ఆ విధంగా కృషిచేయడానికి సిద్ధంగా వున్నవారూ ఎందరో వున్నారు దేశమంతటా. కాని వారు ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని నడిపే సంస్థలో తగుమాత్రంగానైనా లేకపోవడం అత్యంత శోచనీయం. ఈ వైరుధ్యం వైదొలగేదెట్లా?

' ' '

పైనిచెప్పిన కౌల్ మహాశయుని వచనాన్ని 'హిందూ' ప్రత్యేకవిలేఖరి మాస్కో నుంచి (జూన్ 21, 'హిందూ') పంపిన విస్తృతమైన లేఖద్వారా ధృవపరచినాడు. "డీవాల్యుయేషన్ వర్తమానం రాగానే యిక్కడ ఎవ్వరూ హడావిడి చేయలేదు. దానిని ఆమోదిస్తూ లేక ఆక్షేపిస్తూ మాట్లాడలేదు, వ్రాయలేదు. డీవాల్యుయేషన్ జరగవలసిన సందర్భాలుంటవని మేమెరుగుదుము – ఈ చర్య ఇండియా తీసుకున్నదిగనక ఆక్షేపించే ఫలితాలు వస్తాయని అనలేం–అట్లాకాకుండాపోయి, రెండవసారి రూపాయమారకం విలువ తగ్గితే గొప్ప అపాయం వస్తుంది–డీవాల్యుయేషన్ సాధనమాత్రం, పరిణామం ఆర్థికాభివృద్ధి, భారతప్రజల జీవనం మరింత హాయిగా నడవడం – యిందుకై యింకా చేయవలసిన పనులెన్నో వున్నవి – ఇదీ సోవియట్ రాజ్యకర్తల మనోభావం."

మన ప్రధాని విజ్ఞప్తి అందుకనుగుణంగా లేదా?

అటువంటప్పుడు ఆమెపై గాలిదుమారాన్ని లేవదీయటమెందుకు?

మన దేశంలో పివత్రికనైనా తీసి చదవండి. జరిగిన చరిత్రను ఖండించడమే తప్ప, జరగవలసిన కర్తవ్యాన్నిగూర్చి నిర్మాణాత్మకమైనసూచనలేమీలేవు ఉదా:- కరెంట్, బ్లిట్జ్ వారపత్రికలు పరస్పరం కొనంతే కాదనేవి. అటువంటివి రెండూ ప్రభుత్వచర్యను నకారాత్మకంగానే విమర్శించినవి. ఒకరికి ఒకందుకు, మరొకరికి మరొకందుకు ఈ ప్రభుత్వం గిట్టదు. కాబట్టి, దేశిక్కిన యీ సంకటసమయాన్ని తారవిడువక, నెత్తిన నాలుగుబండలువేస్తే నరిపోతుందని వీరి తలంపు.

యువ పారిశ్రామికులు నడిపే 'ఇండస్ట్రియల్ టైమ్స్' వున్నది. అందులో కెనడా మార్గాన్ని అనుసరించవలెననే ఒక ధ్యానం తప్ప మిగిలినవన్నీ ఆక్షేపించేవే.

ఏమిటీ అన్వేషణలు? ప్రభుత్వం తెలుసుకుని ప్రజలకు బహిరంగంగా తెలిపేవే!

ఒక్క 'కవన్స్ జర్నల్'లో (1966, జూన్ 19) పాతపోకడల ఖండన, ముందుకు మార్గాన్వేషణ రెండూ జరిగినవి. ఈ ఖండనతో పూర్తిగా, ప్లానింగులో విశ్వసించే మనం ఏకీభవించజాలము. ముందు జరగవలసిన కర్తవ్యాన్నిగూర్చి ఆ పత్రికలో సంపాదక బాధ్యతగల పబ్లిషర్ శ్రీ యస్. రామకృష్ణన్ స్వయంగా తనపేరిట వ్రాసిన రచనలోని ఈభాగాన్ని అందరూ శ్రద్ధతో పరిశీలించవలెనని మా విజ్ఞప్తి.

"డీవాల్యుయేషన్ - ప్రజలు వెంటనే మెచ్చే కార్యక్రమంకాని యిటువంటిచర్యను (అందులో ఎన్నికలముందు, ఆర్థికకారణాలనేకం బలవత్తరమైనవి వున్నప్పటికీ) నిశ్చయంతో గావించిన ప్రధాని ధైర్యసాహసాలు శుభసూచకములు. ప్లానులో వ్యవసాయానికి ప్రథమ స్థానంలో తావును ఆమె యివ్వబోతుందని వినికిడి. ఆర్థికంగా దేశానికి పట్టిన బాధ్యానికి సంబంధించిన వాస్తవమైన విషయాలను (అవి కష్టసాధ్యంగా వున్నప్పటికీ) గుర్తించే ధైర్యం ఆమెకు గలదని తేలింది. ఊరికేచూస్తూ ఆటంకాలను దాటిపోలేమని ఆమె తెలుసుకున్నది."

ఇంకా వినండి: "ప్రధానమంత్రి అదే శించినట్లు దేశంకోసం కృషి ప్రథమ కర్తవ్యం అనే దృష్టితో నడవడి సాగితే, భారతదేశమంతా ఒక్క మానిసివలె నిల్పుంటిస్తుంది. 1962 అక్టోబరులో, 1965 సెప్టెంబరులో అవిధంగానే జరిగింది."

' ' '

దేశంలోని పరిస్థితి యిట్లావుంటే సరిహద్దున పరిస్థితి బాధాకరంగా వున్నది. అన్నివిధాలా మళ్ళీ పరీక్షాసమయం వచ్చింది.

మనతో స్నేహాన్ని దృఢంగా పెంచుకునే రష్యా తన తాష్కెంట్ ప్రవృత్తి మూలాన పాకిస్తాన్‌తోకూడా మంచి సంబంధాలను పెంచుకోవలసి వచ్చింది. దీనిని తన ప్రయోజనంకోసం పాక్‌సీమ లక్షణంగా వినియోగించుకుంటున్నదని వినికిడి. మునుపు అమెరికా, చైనాలైతే, యిప్పుడు పాక్ ఆర్థిక–మిలిటరీ విభాగాలకు సాయపడే పట్టికలో రష్యాకూడా చేరింది.

ఇదిగాక మరికొన్ని పరిణామాలు కనిపిస్తున్నవి. అమెరికాతో మిలటరీపొత్తు గల దేశాలకు జెక్ సీమవంటి దేశం ఆయుధాల నష్టయికి సిద్ధమవుతున్నది. రష్యా సంజ్ఞనుపొంది పాకిసీమకు సైతం ఆయుధాలను పంపడానికి జెకొస్లవాకియా తయారైనదని తెలిసింది.

ఇదంతా చూస్తూవుంటే, భారతప్రభుత్వం – కమ్యూనిస్టుపార్టీలకుతప్ప మిగిలిన వారందరికీ రష్యా వైఖరి మనపట్ల రాజకీయంగా చప్పుడులేకుండా మారిపోయిందని కరెంట్ ఢిల్లీ బ్యూరో ప్రతినిధి స్పష్టంగా ఆరోపిస్తున్నాడు. కరెంట్ పూర్తిగా అంటీ కమ్యూనిస్టు (కమ్యూనిస్టులంటే బొత్తుగా పడిరాని) పత్రికగనక, ఈ వ్యాఖ్యను మనం గమనించవలసిందేగాని, వెంటనే విశ్వసించజాలము.

కాని, మరొకవైపునుండి వచ్చినవార్తను బట్టి రష్యానాయకులు గొప్ప కృతజ్ఞులనీ, వారి వైఖరిలో మార్పేమీ వుండబోదనీ తోస్తుంది. ఆవార్త రుమేనియానుంచి వచ్చింది.

రుమేనియా ఎర్రటి సీమ. దీనికి రష్యా పెత్తనం గిట్టలేదు; స్వేచ్ఛను కోరింది; ఆ గశలిడలో అది చైనా వైపుకు మొగ్గింది. అది బాగాయెకు, ఓపికతో రుమేనియాను వట్టి, నచ్చుకులాగి, పాలెవుకుగువద్ద నేర్పిన బ్రాస్‌వనే ప్రయత్నించి, తనవట్ల వైరుధ్యాన్ని రష్యా మాన్పించుకున్నది.

మనం నమీక్షించేవారంలోనే చైనా ప్రధాని స్వయంగా రుమేనియావెళ్ళి, రష్యాకు వ్యతిరేకంగా రుమేనియాచేత ప్రకటించలేకపోయినాడు.

ఈ విజయాన్ని రష్యా చాల శాంతియుతంగా సాధించింది.

అట్లే పాకిస్తాన్ విషయంలో కారాదా? ఏమో? ఎవ్వరెరుగు?

రాజకీయాలలో మనం లోగా నమ్మి చెడినాము. అందువలన, జాగ్రత్తపడటం ఎందుకైనామంచిది.

—

లోకసంచారి

(3 వ పుట తరువాత)

నాటో, వార్సాపాక్టుప్రయోజనాలేనాటో మరుగున పడినవి. అందువలన రష్యా – ఫ్రాన్సులపాత్ర సార్థకమైనది. ఇతర పశ్చిమ యూరప్ రాజ్యాలతో రష్యా పాత్ర యిట్లే సాధ్యంకావలెనని డీగాల్ అన్నాడు. ఇది అసాధ్యమైన విషయం కాదు.

' ' '

రష్యా - అమెరికాలు కలిసి వియత్నాం సమస్యను పరిష్కరించుకునే సూచనలు సైతం కన్పిస్తున్నవి. ఈ రాజ్యాల పేరితే లావోస్ – కాంగో – వియత్నాం సీమలలో పరిస్థితులను విషమింపజేసినవని మేమనేకసార్లు ఈ శీర్షికలో తెలియజేసిన సంగతి పాఠకులెరుగుదురు.

శత్రువుకు శత్రువు మిత్రుడు – అనే పద్ధతిలో యిదివరకు రాజకీయం నడిచింది; ఆ విధంగా చూచినా, చైనా వైరి అయిన రష్యాతో అమెరికా కలయిక తప్పదు; ఇదివరకు జరిగిందంతా తప్పు. అమెరికా వివేకంతో రష్యాతో సంప్రదించి వియత్నాం రంగంలో, ఆ తర్వాత ఆగ్నేయాసియా రంగంలో చైనా ఆక్రమణ వ్యాపారాన్ని డీకొనవలెను – ఈ ధోరణిలో అమెరికాలో బుద్ధిమంతుల (పలుకుబడిగల బుద్ధిమంతుల) ఆలోచన పోతున్నది.

అమెరికన్‌సేనలా అల్లకల్లోలపు సీమలోవుండిపోవడం రస్సెల్‌వంటి శాంతికాముకులందనకు గురియైనది. జనరల్ గావిన్ వియత్నాంయుద్ధం అర్థరహితంతోకూడి నడుస్తున్నదని వ్యాఖ్యానించాడు. వియత్నాంలో తమబిడ్డలను బలియివ్వడానికి అమెరికా తలిదండ్రులు వెనకాడుతున్నారని వినికిడి.

ఏదోవిధాన అమెరికా ఆ రంగంలో నుంచి తరలిపోవడం గౌరవప్రదంగా వుంటుంది.

' ' '

ఇండోనీషియాలో సుకర్నో యుగం పూర్తిగా ముగిసిపోయిందని తేలింది. సుహార్తోయే తాత్కాలికంగా సర్వాధికారి.

చైనా ఆసీమలో తన మనుష్యులచేత చేయించిన గడబిడ మూలాన కమ్యూనిజం అంటేనే ఆ సీమలో అసహ్యం పుట్టినట్లయినది.

—

పాకిస్థాన్ - రష్యా

(3వ పేజీ తరువాత)

అంతే పడడంలేదు; దక్షిణంలో తమకు అనుకూలంగా వుంటున్న దేశాలంతే కంటగింపుగా వుంటున్నది. ఈ పరిస్థితుల్లో రష్యా ఎంత దూరమైనావెళ్ళి ఇండియాకు యిబ్బంది కరంగావున్నా, పాకిస్తాన్‌ను సమాధాన పర్చాలని, లాలన చేసుకోవాలని ఎత్తుగడలు వేస్తున్నది. రష్యా ధోరణిలోని యీమార్పు యిటీవల కొంత బాహాటంగానే గోచరమవుతున్నది.

ఢిల్లీలోని మాజీ రష్యా రాయబార కార్యాలయోద్యోగి వొకరు హెచ్చరించకపూడా హెచ్చరించారు – ఇండియాకు రష్యాచేసే సాయాన్ని నిలుపుదల చేయాలని కొన్ని రష్యన్‌వర్గాలు భావిస్తున్నాయని గట్టిగానే హెచ్చరించి పోయారు. రష్యన్ డిప్యూటి ప్రధాని మజురోవ్ రావల్పిండిలో పాక్–రష్యాలమధ్య అనాదిగా మైత్రీ సంబంధాలున్నాయనిసాంత్వన వచనాలు పలికాడు.

అసలు "తాష్కెంట్ స్పిరిట్" అనేది పాకిస్థాన్‌తో 'డైలాగ్' యేర్పర్చుకోవాలనే రష్యన్ల కోర్కెయుంటే వుత్పన్నమైందనీ, ఆపేరుతో ఇండియామీద వత్తిడితెస్తారనీ కూడా విషయజ్ఞులుకొందరువాదిస్తున్నారు.

జెకొస్లవేకియావారుకూడా పాకిస్తాన్‌తో మిలిటరీసాయం గురించి సంభాషణలు జరుపుతున్నారని వొక అమెరికా విలేఖరి వర్తమానం. జెకొస్లవేకియా బహుశా రష్యా నుంచి సంజ్ఞలనుపొంది వుంటుందేమోననికూడా భావిస్తున్నారు.

అసలు కీలకమైన కాశ్మీర్ సమస్యపట్ల రష్యా వైఖరి చాలా మారింది. కాని మన ప్రభుత్వమూ, మన దేశవాళీ రష్యాకామ్రేడ్లు మాత్రం దీన్ని పట్టుకోవడం లేదనుకోండి. కాశ్మీర్ ఇండియా భూభాగం – అని యిన్నాళ్లూ రష్యావారి వాదం. ఇప్పుడు కాశ్మీర్ విషయంలో తగాదాలాంటిది లేకపోలేదు, రాజీ చేసేందుకు మధ్యవర్తులము మేమున్నాము–అని యిప్పటి రష్యన్ల నినాదము. ఇది సామాన్యమైన మార్పా? ఈ మార్పువెనుక రష్యా–పాక్ రహస్య సంబంధబాంధవ్యాలు అర్థం కావడంలేదా?

—

కూనిరాగాలు

(5 వ పేజీ తరువాత)

ప్రొఫెసర్‌గార్ని కావలి కాలేజి–జవహర్ భారతి ప్రిన్సిపాల్‌గా ఎందుకు నియమించకూడదు అని. ప్రాంక్లిన్‌లో మీకు యేదో విజ్ఞానతత్వాలను, వ్యక్తిత్వ వైభవాన్ని దర్శించివుండాలి; ఆకర్షితులై వుండాలి. ఒకప్పుడు అమెరికన్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకులుగా పనిచేసినవారే కదా ప్రాంక్లిన్. ఈమార్గంలో ప్రస్తుతానికి వారి ప్రిన్సిపాల్ అన్వేషణ, కృషి కొనసాగుతున్నది.

ఈ ఎన్నిక మంచిదో, చెడ్డదో మనం అప్పుడే నిర్ణయించలేమనిగాని, మాజీ విశ్వోదయుడైన వొక క్రామేడు సోదరుడు యీ వార్తవిని అప్పుడే వొకమాట అనేశాడు– అమెరికన్ సామ్రాజ్యతత్వపువిద్యావిధానం దీనితో కావలికి దిగుమతి కావడం నేను హర్షించలేను–అని, తన సహజ క్రామేడు పరిభాషలో. నేను వెంటనే అనకతప్పలేదు-మిత్రమా! అయినా మీరైనా, రష్యాల విద్యావిధానం కావాలనే వారిక్కడ ఎవరూ లేరు. ఏ విద్యావిధానం అయితేమాత్రమేం, అందులో గట్టివునాదులే వుంటే చాలు. అయినా ప్రాంక్లిన్‌గారు కావలి కాలేజి ప్రిన్సిపాల్‌గా వచ్చినంత మాత్రంచేత, ప్రాంక్లిన్ అమెరికన్ అయినంతమాత్రంచేత, అమెరికన్ సామ్రాజ్యవాద విద్యావిధానానికి యిక్కడ బీజంపడినట్లు ఎందుకనుకోవాలి? విద్యాకుయీదేశాలసరిహద్దులు రుద్దకు–అని అన్నాను.

ఏమైతేనేం, కావలి కాలేజివారు ఏదేవో కలలుగుండెలో ప్రిన్సిపాల్‌కోసం వొక 'స్వయంవరం' లాగా అన్వేషణా కృషి సాగిస్తున్నారు. వారి ఆదర్శాలకు అనువైన విద్యావేత్త, విద్యాసేవకుడు, విద్యాభిమాని ప్రిన్సిపాల్‌గా లభించగలడనీ, కావలి జవహర్ భారతిలో విద్యావైభవమే వెల్లివిరియగలదని ఆశిద్దాం, విశ్వసిద్దాం.

—

జమీన్ రైతు

సంవత్సరం చందా	...	రు. 12-00
6 మాసములకు	,,	7-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

చికోరి

(4 వ పేజీకొరవ)

టుంది. భూమిలోని హ్యూమస్ పదార్థం (పచ్చిలకు నత్తువ పశువుల ఎరువుల్లో అధికంగా లభిస్తుంది) చికోరి పైరుపై ఎక్కువ ప్రభావం కల్గివుండడంవల్ల హ్యూమస్ పదార్థం సమృద్ధిగావుండే సేంద్రియపు పెరువులను ఎక్కువ పరిమితిలో నేలకు చేర్చితే ఋతోదికంగా ప్రవకరిస్తుంది.

తగిన సేంద్రియపు పెరువులు వేసినప్పుడే రసాయనికపు పెరువులు ఆశించిన ఫలితాల్నిస్తాయి. కేవలం రసాయనికపు పెరువులు వాడినందువల్ల యీపైరుకు మేలుకన్నా కీడేమెందు. కనుక సేంద్రియపు పదార్థాలతో కృత్రిమ ఎరువులను వంటకనుగుణంగా వాడితే పుష్టికరమైన అధిక ఫలసాయాన్ని పొందవచ్చు.

గడచిన ఏప్రెల్, మే మాసాల్లో పైరేమీ పెట్టివుండకపోతే తొలకరింపులు పడిన తర్వాత దున్ని కొంచెం సూపర్ వేసి జనుము చల్లుకొని, పూతకువచ్చినతర్వాత నీటిలోదున్ని, ఎరువులు చల్లుకొని చికోరి పైరు పెట్టుకొంటే అత్యధిక ఫలితాన్ని సాధించవచ్చు.

దుక్కిసాళ్లు

వర్షాన్నిబట్టి అరుదల చూసుకొని దేశవాళీ నాగలితో లోతుగాను, మెత్తగానూ దుక్కిదున్నాలి. అడ్డంగా రెండు, నిడివిగా రెండు, మూలసాలుగా రెండు – మొత్తం ఆరు సాళ్ళు సామాన్యంగా సరిపోతాయి. ఆఖరు దుక్కిలో 100 కిలోల సూపర్, 100 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష్ వేసి బాగా కలియదున్ని తర్వాత బోదెలు, నీటి కాల్వలు చేసుకోవాలి. ఇంచుమించు ఒక అడుగు లోతువరకు వేరుసాగి పూరుతుంది. నేలను వీలైనంతలోతుగా దున్ని దమ్ము చేయకుంటే పంటకు నష్టం వాటిల్లవచ్చు.

బోదెలు

భూసారాన్నిబట్టి బోదెలమధ్య దూరం 1 అడుగునుంచి 1½ అడుగులోపు; ఎత్తు ముప్పాతిక అడుగునుంచి 1 అడుగు లెక్కన బోదెలను గడ్డ పూరేదానికి అనువుగా చేసుకోవచ్చును.

ఎకరానికి 1 కిలోగ్రాము విత్తనాలు సరిపోవచ్చు. వీటిని ఫాలశేరు యిసుకలో కలిపి బోదెలమీద రెండంగుళాల లోతుకు మించకుండా షుమారు జానెడు దూరంలో బోదెలమీద గుచ్చిపెట్టాలి. లోతునబడ్డ విత్తనాలు మొలవడం ఆలస్యంగనుక విత్తనాలు కొంచెం యిసుకతో కప్పడం మంచి పద్ధతి.

విత్తనాలు—మొలకలు

విత్తిన తక్షణమే కొంచెంగా నీరు పెట్టాలి. బోదె మునిగేటట్లుగాకుండా పుపరి భాగం చెమరు మొదురుగా నెమ్ముకొనేట్లు నీరు పెస్తే, నాలుగురోజులకల్లా మొలకెత్తడం ప్రారంభించి, వారం దినాలకల్లా మొలకెత్తడం పూర్తవుతుంది.

అంటుకడివేస్తే, తొలి పదిరోజుల్లో దగ్గర దగ్గర తడవడంవల్ల గింజలు సంపూర్ణంగా మొలకలెత్తుతాయి. ఆతర్వాత భూస్వభావం, శీతోష్ణస్థితిగతులనుబట్టి వారం పది దినాలకు పుష్కలంగా నీరు పెట్టడం అవసరం.

విత్తిన పక్షంరోజుల దనంతరం, తొలి ప్రత్యేకం జాగ్రత్తగా త్రవ్వి, కలుపు మొక్కలను సమూలంగా నిర్మూలించాలి. అక్కడక్కడా లెక్కకుమించివున్న మొక్కలను పీకి, మొలకెత్తనిదగ్గర నీరు పెస్తే బవ్వరు నాటే పద్ధతికి అనుభవజ్ఞులు ప్రాధాన్యమిస్తారు.

ఆలస్యం చేయరాదు

పంటకాలం నాలుగు, నాలుగున్నర నెలలు. అతి శీతల నేలల్లో ఒక పక్షం రోజులముందుగానే పంట తయారౌతుంది. పైరుకాలం పూర్తయి పంటకు వచ్చిన వెంటనే త్రవ్వి శుభ్రపర్చవలసివుంటుంది. ఆలస్యంచేస్తే వరకు నాణ్యతగ్గి, నష్టం వాటిల్లుతుంది. ఊడ్చడానికి పదిహేను రోజులు ఆలస్యమైనందువల్ల చికోరి సహజ గుణం బాగా క్షీణించిందని రైతులు తమ స్వీయానుభవాలు వెల్లడించారు.

పనుప, గెణుసులను త్రవ్వినట్లు యీ గడ్డలను త్రవ్వవచ్చును. విదేశాల్లో యంత్ర పరికరాలతో పెళ్లగిస్తారు.

ఒక ఎకరానికి 800 కిలోగ్రాముల పచ్చిదుంపల దిగుబడివస్తే ఆశాజనకంగా వుంటుంది. కోయంబత్తూరు ప్రాంతాల్లో శ్యరితగతిన నత్పలితాలనిచ్చే పుత్తమ మార్గాలను అన్వేషించిన రైతులు కొందరు ఎకరానికి 1500 కిలోగ్రాములదాక దిగుబడిని సాధించినట్లు ప్రశస్తి.

దీని ఆకులు పశుగ్రాసంగాను, పచ్చి ఆకు ఎరువుగాను బాగా వుపయోగపడుతుంది.

చీడలు పీడలు

మనదేశంలో యీ పైరుకు హానికరమైన చీడపీడల బెడద స్వల్పమే. నీరు ఎక్కువపెట్టినా, వర్షాలెక్కువైనా, నీరు పోయేవసతి లేక నేల పూరెక్కి, మొక్కలు పెరిగినతర్వాత దశలో 'పల్పీ రూట్' (Pulpy root) అనే రోగం ఆశిస్తుంది. ఇది వంగ కుపచ్చే దొల్లుడులాంటిది. వేరుపై బొబ్బర క్షీణించి, క్రమేణా వేరు పూర్తిగా కుళ్ళి మొక్క ఎండిపోతుంది. మురుగు నీటివసతి కల్పించి దీన్ని అరికట్టవచ్చును.

'ఆకుమచ్చ' అనే తెగులు యీపైరుకు రావడంకూడాకద్దు. ఒకశాతం బోర్డోమిశ్రమంలో విత్తనాలను ముంచి నాటడం, పిమ్మట మొక్కల మొదళ్లలో నేలపై పోయడం, ఆ తర్వాత నిర్ణయించిన మోతాదులో నకాలంలో పైరుపై చల్లడంవల్ల యీ తెగులును నివారించవచ్చును. పైవాటిల్లో యేదైనా ఒకదాన్ని నిర్వర్తిస్తేచాలు.

త్రవ్వకాలు

గడ్డలను త్రవ్వగానే నీటితో శుభ్రపరచి ఒక సెంటీమీటరు పరిమాణం గల చిన్న చిన్న ముక్కలుగా తరిగి, మన్ను లేని ప్రదేశంలో పరచి, వారం పదిరోజులు ఎండబెట్టాలి. ఆరిన ముక్కలను సైజులవారీ మూడు నాలుగు తరగతులుగా యేరడం వల్ల చిన్నా పెద్ద ముక్కలు అన్నీ ఒకే విధంగా వేగడానికి బాగుంటుంది. త్రవ్విన వెంటనే యీ దుంపలను తరగక పోతే వాటిలో వుండే పంచదార (ferment) పులిసి రుచి, పరిమళం హరించిపోతాయి.

తరిగిన ముక్కలను తొలుత కళాయిలో మితంగా ఆరబెట్టి, కొత్తగా వచ్చిన పనుపు బిస్కెట్లలో పరిపక్వమయ్యేటట్లు షుమారు అర్ధగంట సేపు వేపుడు పెట్టాలి.

వేపుడు పెట్టేటప్పుడు డాల్డాగాని, వనస్పతిగాని (dehydrated oil) కొద్దిగా చల్లితే చికోరివన్నె, వాసన వృద్ధిచెందుతాయి. వేచిన దుంపముక్కలను చేతులతో తీసుకుని దుమ్ము, ధూళి, చెత్తను శుద్ధి చేసి పరిశుభ్రం చేయాలి. తర్వాత వాటిని పొడిచేసి పరిమళం, రుచి వచ్చేందుకు కాఫీపొడిలో కలుపుకోవచ్చు.

ఫ్రెంచికాఫీ

చికోరి మిశ్రమ కాఫీపొడిని ప్రపంచ విఫణివీధిలో ఫ్రెంచి కాఫీ అంటారు. అందులో 65 శాతం కాఫీపొడి, 35 శాతం చికోరిపొడి వుంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కాఫీలో కలిపే చికోరి గరిష్ఠపరిమితి 49 శాతం మాత్రమే.

కోయంబత్తూర్లో యీ వ్యవసాయాని కయ్యేఖర్చు ఎకరానికి రు300లకుమించదు. ఎకరానికి రు 1300 లకు మించి రెండు టన్నుల ఎండిన దుంపలు లభిస్తాయి. ఇప్పుడు చికోరిధరకూడా బాగాపెరిగింది. రసాయనికపుపెరువులజోలికి పోకుండానే మధ్యరకపునేలల్లో ఎకరానికి నిఖరంగా వెయ్యిరూపాయలలాభం గడించవచ్చును.

విత్తనాలను స్టేన్స్ కంపెనీ వారుగానీ, బ్రూక్‌బాండ్ కంపెనీవారుగాని రైతులకు సరఫరాచేసి, వచ్చిన దిగుబడిని పూర్తిగా వారికే అమ్మేటట్లు రైతులచేత అగ్రిమెంటు తీసుకొంటారు. ఇది గిట్టనివారు వ్యవసాయశాఖవారి సాయంతో కోయంబత్తూరు ప్రాంతాలనుండి నేరుగా విత్తనాలను సేకరించవచ్చు. ఈ పైరును మన ప్రాంతాల్లో వేసినవారు కోవూరుతాలూకా పాటూరు రైతు శ్రీ చిట్టమూరు రమణారెడ్డి. వారితో కల్సి మాట్లాడితే మరికొన్ని వివరాలు తెల్సుకోవచ్చు. అభ్యుదయ రైతుసోదరులు కొందరైనా యీ పైరు చేపట్టగలరని విశ్వసిస్తున్నాను.

—

జనవాణి

(4 వ పేజీకొరవ)

గోపాలరెడ్డిగారిని క్రిందకునెట్టివేసి, అందరూ పైకిపోయారు, పోతున్నారు. వర్గ రాజకీయాలనండి, లేక తాము చేర్చుకున్న స్వజనమనండి, వాటిని పూతగా జేసుకొని సంజీవరెడ్డి, సంజీవయ్యగారలు కేంద్రంలో వున్నత పదవులధిష్ఠించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం తనవారు కావడం సంజీవరెడ్డిగారికి కేంద్రంలో బలాన్ని చేకూర్చింది, అనుల్లంఘనీయుడైన వ్యక్తిగా గుర్తింపజేసింది. ఈనాడు ఆ ముఖ్యమంత్రి, ఆ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం తనవారు కాకుండా పోయారనేవరకు, సంజీవరెడ్డిగారికి ఆందోళన కలిగింది, వెరిఎత్తింది, ఢిల్లీలో తాను బలహీనుడనైపోతున్నాననే భయం కలిగింది. అందుకే తన స్వంతవర్గాన్ని సృష్టించుకోవాలనే తాపత్రయంలో సంజీవరెడ్డిగారు తనకు పరమశత్రువైన సంజీవయ్యగారితో చేతులుకలుపుటకుకూడానందేహించలేదు. తనస్థానాన్ని భద్రపరచుకొనుటకు, రాష్ట్రంమీద తన ప్రభావాన్ని నిలుపుకొనుటకు సంజీవరెడ్డిగారు ఎంతకైనా తయారవుతున్నారు.

ఈ పరిస్థితులు గోపాలరెడ్డిగారి వుజ్జ్వల భవిష్యత్తుకు అవకాశం కల్పిస్తున్నవని నా అభిప్రాయం. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి గోపాలరెడ్డిగారంటే అభిమానముంది, గౌరవముంది. ముఖ్యమంత్రి అంటే గోపాలరెడ్డిగారికి అలాంటి సదభిప్రాయమే వుండవచ్చు. అలాంటప్పుడు ఇరువురూ స్నేహంగా, సమైక్యంగా వ్యవహరింతగలిగితే అది ఇరువురి వున్నతికి సోపానమవుతుంది. గోపాలరెడ్డిగారికి కేంద్రంలో సముచితస్థానముండాలని కోరేవారు, ప్రయత్నించేవారు, పోరాడేవారు వుంటారు. ఇన్ని సంవత్సరాలు తన రుజువర్తనవల్ల, నిలకడైన నడతవల్ల, సీనియారిటీవల్ల గోపాలరెడ్డిగారు రాష్ట్రంలో పొందిన విశిష్టస్థానం, ప్రతాభిమానం బ్రహ్మానందరెడ్డిగారికి అండగా వుంటాయి. గోపాలరెడ్డిగారు ఈ సదవకాశాన్ని జారవిడుచుకోకూడదని, తన వుజ్జ్వల భవిష్యత్తును వమ్ముచేసుకోకూడదని వారి అభిమానులమైన అన్నదాతులం గాఢంగా ఆభిలషిస్తున్నాము.

నెల్లూరు —'బియారార్'

♣

కౌన్సిల్ ఎన్నిక—స్వతంత్రపార్టీ

శాసనసభనుండి శాసనమండలికిజరిగిన ఎన్నికలో స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీ చిది కొండయ్యచౌదరి ఎన్నికయ్యారు. శాసనసభ్యుడుగా శ్రీ కొండయ్యచౌదరిగారికున్న అర్హతలనుగూర్చి ఎవ్వరూ ప్రశ్నించలేరు.

కాని తమ అభ్యర్థి నిర్ణయంలో స్వతంత్రపార్టీ అవలంబించిన వైఖరి పీమాత్రం సమంజసంగాలేదని నా అభిప్రాయం. నెల్లూరుజిల్లాలో స్వతంత్రపార్టీ భారాన్ని మోస్తున్నవాడు శ్రీ ఘనెంటల నరసింహం. ఆస్తిపాస్తులు, ఆర్థికవనరులు లేకపోయినా, తన పూర్తికాలాన్ని పార్టీ కొరకు వినియోగిస్తున్నవ్యక్తి శ్రీ నరసింహం. రెండుసార్లు పార్టీ అభ్యర్థిగా శాసనసభకు పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి శ్రీ నరసింహం. ఒకవిధంగా పార్టీ కొరకు, రంగాగారి కొరకు స్వవయోజనాలకు త్యాగంజేస్తున్న వ్యక్తి శ్రీ నరసింహం. కొండయ్యగారు స్వతంత్రపార్టీయుడు కావచ్చుగాని, పార్టీ నిర్మాణంలో గాని, పార్టీ కార్యకలాపాలలోగాని పాల్గొనేవాడు కాదు. అసలు పార్టీ సమావేశాల్లో అరుదుగాకాని కనపడరు. పార్టీకోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న వ్యక్తికి ఒక హోదా కల్గిస్తే అది పార్టీ బలపడుటకు వుపయోగిస్తుంది. పనిజేసేవారికరు, ఫలితం అనుభవించే వారొకరనే చెడుసాంప్రదాయం కాంగ్రెస్ ఒక్కదానిలో వున్నదనుకునేవాళ్లం. ఈ సెలక్షను చూచిన తర్వాత స్వతంత్రపార్టీకూడాఅదేధోరణిలో పోతున్నదనిపిస్తుంది. రాష్ట్రస్వతంత్రపార్టీ, అందులో ఆదార్య రంగాగారు ఈవిషయంలో పెద్దపొరపాటు చేశారనే నా అభిప్రాయం.

నేనివిధంగా అభిప్రాయం వెలిబుస్తున్నానంటే, వ్యక్తిగతంగా శ్రీ కొండయ్యచౌదరిగార్ని వుద్దేశించి కాదని, అభ్యర్థుల నిర్ణయంలో పార్టీలు అనుసరించదగిన సాధారణ న్యాయసూత్రాన్ని వుల్లేఖించుటకేనని మనవి చేస్తున్నాను. శ్రీ కొండయ్యచౌదరికూడా నాకు అభిమానపాత్రుడేనని తెలియజేస్తున్నాను.

నెల్లూరు —ఒక స్వతంత్రుడు

—

పంచాంగం

వర్షం

జూన్ 29 తేదీపైగా జూలై 18 తేదీలోగా వర్షించు యోగావకాశములుగలవు

పునర్వసుకార్తె

జూలై 2 తేదీ పగలు గం 9-29 లకు పునర్వసుకార్తె ప్రవేశం. వృష్టిప్రదం.

జూలై తిథులు

2 శని	పూర్ణిమ	రా. 12-02 గం.వ.
3 ఆది	కృష్ణపాడ్యమి	రా. 12-44 గం.వ.
4 సోమ	విదియ	రా. 1-51 గం.వ.
5 మంగళ	తదియ	రా. 3-16 గం.వ.
6 బుధ	చవితి	తె. 4-57 గం.వ.
7 గురు	పంచమి పూర్తి.	
8 శుక్ర	పంచమి	ఉ. 6-44 గం.వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

రైసుమిల్లు అమ్మబడును

* *

నెల్లూరు జిల్లాలో రైసుమిల్లుకు సంబంధించిన మెషినరి రైసెస్సుతోటి అమ్మబడును. పలయువారు క్రిందిఅడ్రసుకు వ్రాయండి.

Advt. Box No. 155
Zamin Ryot,
NELLORE.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. నెం. 24/1965.
Messrs చిన్ని చంద్రయ్య & కంపెని, దాని భాగస్తులు:- (1) చిన్ని చంద్రయ్య (2) యడ్లపల్లి నాగరత్నమ్మ - పీకుబియ్యలు వ్యాపారం - సంతపేట-నెల్లూరు.
.... — ఇజాసాల్వెంట్లు.

పై నెంబరు యిజాసాల్వెంట్లు తాలూకు నెల్లూరు సంతపేటలోని చిన్ని చంద్రయ్య అండ్ కంపెనీ కొట్టులో వుండబడిన యావత్తు పేకు కొయ్యసామానులు, శానిటరీ సామానులు వగైరా 6-7-66 తేది నుండి ప్రతిదినము సాయంత్రము 4 గంటలనుండి సదరు సంతపేటలోని కంపెనీ ఆవరణములో బహిరంగ యాలము జరుపబడును.

—వి. విశ్వనాథం,
అఫిషియల్ రిశీవరు - నెల్లూరు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

S. O. No. 681 of 1964.
E. P. No. 118 of 1966.
అళ్ళగడ్డ వెంకటసుబ్బమ్మ — వాది.
లాలాభాయిగారి చిన్నహుస్సూభాయి
... —ప్రతివాది.

ఈ నెంబరు ప్రతివాది తాలూకు ఈ దిగువకనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టువారి యెదుట 20-7-66 తేదిన పగలు 10 గంటలకు యాలము చేయు లాగున యిస్తిహారు జారీకాబడినది. సదరు వాయిదారోజు సవాలుదార్లు హాజరై సవాలు పాడవచ్చునని ఈ నోటీసు మూలకముగా తెలుపడమయినది.

పె డ్యూలు:-

నంద్యాల తాలూకా, ఆయలూరు గ్రామంలోని ఆస్తి:- డోర్ నెం. 109/2 కు మిద్దెయిల్లు:- [తూ] రస్తా [ప] నరికిరెడ్డి యింటిరస్తా - బయలు స్థలము [ది] పెద్ద హుస్సూభాయి యిల్లు [ఉ] పుల్లేజాపాటు యిల్లు. [తూ - ప] 6 గజాలు [ఉ - ద] 4 గజాలుగల యిల్లు.

—డి. శ్యామరావు - వాదిఅడ్వకేటు

NELLORE MUNICIPALITY

TENDER NOTICE

FOR BUILDING CONSTRUCTION

Sealed tenders will be received for the work noted below in the prescribed forms at the Municipal Office up to 11 a. m. on 12-7-66 by the under signed. Tenders received will be opened at 11-30 a. m. on the same day in the presence of the tenderers present. Tender documents can be had on payment of Rs. 25/- for the work in the Municipal Treasury on or before 9-7-66 in the Municipal Engineer's Office. Tender deposit should be paid on or before 11-7-66 in the Municipal Treasury and the challan should be enclosed along with the tender. Intending tenderer should produce a solvency certificate of Rupees one lakh at the time of purchase of tender schedule.

Name of the work	Estimate Amount.	Tender Deposit
(1) Construction of Sri Chenchurama Naidu Municipal Buildings.	Rs. 2,40,000	Rs. 12,000.

Municipal Office, Nellore, 27-6-66. —S. M. MURTUZA, Special Officer.

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

తమ తమ సందేహాలను వెలిబుచ్చారు. సంజీవయ్యగారికి సంబంధించినంతవరకు అటు బ్రహ్మానందరెడ్డి వైఖరి (అది ఏదైనా కానీయండి) చూసినతరువాత సంజీవరెడ్డితో కలిసిపోవడం మినహా మరోదారి లేదు, ఇదికూడా విఫలమైతే, వారికి ప్రత్యేకంగా కలిగేనష్టమేమీలేదు, ఉందదు, అనేధోరణిలో ఉన్నారు.

సంజీవరెడ్డిగారు మళ్ళీ జులై 8, 9, 10 తేదీల్లో ఇక్కడకువచ్చి అందరినీ కలుసుకొని వారి అనుమానాలను తొలగిస్తామని చెప్పారు. అంతేగాక ఇంతవరకు దూరంగా ఉన్నవారినికూడా కలుసుకుంటామని చెప్పారు.

వీరు వచ్చేలోపల సాధారణంగా తెర చాటునఉండే సంజీవరెడ్డి అనుయాయులు కొందరూ కార్యశీలురై తమ ప్రయత్నాన్ని ప్రారంభించారు. చిత్తూరులోని గణపా రామస్వామిరెడ్డి, అనంతపురంలోని చిన్నప్పరెడ్డి ప్రభృతులు ఇటు బ్రహ్మానందరెడ్డినికూడా కాస్త మందలించి, సంజీవరెడ్డి వైఖరిలో మార్పుకోసం కృషి నారంభించారు. ఇందుకు ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తిమ్మారెడ్డిగారు ఈ ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్నారని నమ్మకంగా తెలుస్తున్నది. కాని సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి మధ్య ఏర్పడిన విభేదాలు ఎంత ప్రగాఢమైనవో తెలిసినవారు ఈయత్న సాఫల్యం పట్ల అనుమానం ప్రకటిస్తున్నారు.

మరెవరికి కాకపోయినా బ్రహ్మానందరెడ్డిగారికీవిషయం బాగాతెలుసు. అందుకే ఆయన చడీ చప్పుడు కాకుండా తమ "రక్షణ" ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. వివిధ జిల్లాలకు చెందిన శాసనసభ్యులను, జిల్లాకాంగ్రెస్‌నాయకులను, పి సి సి సభ్యులను వ్యక్తిగతంగా సమష్టిగా ఆహ్వానించి, సంజీవరెడ్డిగారి విచ్ఛిన్నకర వన్నాగాలగూర్చి వివరించి పార్టీపైన సంస్థపైన తమ పలుకుబడిని సుస్థిరం చేసుకుంటున్నారు. సంజీవరెడ్డిగారు వచ్చేనెల ఇక్కడకు తిరిగి వచ్చినప్పుడు, బ్రహ్మానందరెడ్డిపై కత్తిగట్టడం నల్లేరుమీద బండి లాంటిదికాదని చూపడమే వీరి ఆశయం. ఆయన పత్రికా విలేఖరులను, సంపాదకులనుకూడా విస్మరించడంలేదు.

సంజీవరెడ్డిగారు ఇక్కడకువచ్చి క్యాంపు పెట్టినప్పుడుకాని కథ రక్తికట్టదని భావించవచ్చును. అప్పటిదాక మునుకులో గ్రుద్దులాటగానే ఉంటుంది.

ఈనాటికీ బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి మధ్యన విభేదాలువైరుధ్యాలు ఏవిషయంపై ఏర్పడ్డాయో ఎవరికీ అర్థంకావడంలేదు. బ్రహ్మానందరెడ్డిగారిని అడిగితే "నాకు తెలీదు బ్రదర్" అంటారు. ముఖ్యమంత్రితో "నాకు విభేదాలేమీలెవ్వే" అని సంజీవరెడ్డిగారంటారు. ఏమీ అర్థంకాక అయోమయంలో పడినవారిని తమ తమ వైపుకు త్రిప్పుకొనడానికి ఇరుపక్షాల ప్రయత్నం జరుగుతున్నది.

ఒకప్పుడు సంజీవరెడ్డిగారు స్వయంగాను, బ్రహ్మానందరెడ్డిలాంటి సహచరుల సహాయంతోను, తమ వర్గానికి చెందని కాంగ్రెస్ వాదులపై వత్తిడితెచ్చి, వారిని తమ కనుకూలంగా మార్చుకొనడానికి అత్యంత హీనమైన పద్ధతుల నవలంబించడానికి వెనుదీయలేదు. ఇలాంటి కార్యాలను పదేపదే నిర్వర్తించిన బ్రహ్మానందరెడ్డికి ఈనాడు ఆంధ్ర కాంగ్రెసువాదుల్లో, వారి పుట్టుపూర్వోత్తరాలు, ఉద్దేశాలు, ఆశయాలు తెలియని వారెవరూలేరు. ఈ పరిజ్ఞానాన్ని ఈనాడు తనకోసం బ్రహ్మానందరెడ్డిగారు ఉపయోగించుకొనడంలో ఆశ్చర్యపడవలసిందేమీలేదు. ఇప్పటివరకు స్పీకరు సుబ్బారెడ్డిగారు, కందుల ఓబులరెడ్డిగారు, విజయభాస్కరరెడ్డిగారు బ్రహ్మానందరెడ్డికి అనుకూలంగావున్నారు. డాక్టర్ లక్ష్మీనరసయ్య ఈనాడుకాకపోతే రేపైనా సంజీవరెడ్డి నాయకత్వాన్ని నిరసించక తప్పదనుకుంటున్నారు. హైదరాబాదు జిల్లాలో చెన్నారెడ్డి అనుయాయులు వ్యతిరేకిస్తే డాక్టర్ లక్ష్మీనరసయ్యకు "నా" అన్నవాళ్లు వుండరు. పి. వి. జి. రాజుగారు అనందిగ్ధంగా వుంటూనే తమ వర్గానికి అనుకూలమైన కన్సెషన్లు రాబట్టుకుంటున్నారు. కౌన్సిలుకు నామినేట్ చేయవలసిన సభ్యులలో వీరికి కావలసిన పసల సూర్యచంద్రరావు వుండితీర్తారనుకుంటున్నారు.

ప్రధాని ఇందిరా పర్యటన బ్రహ్మానందరెడ్డి ప్రతిష్ఠకు నూత్నబలాన్ని ఇచ్చినమాట నిజం. అయితే ఇంతమాత్రంతో ఆమె సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డిగార్లలో రెండవవారినే పూర్తిగా సమర్థిస్తున్నారనుకోవడం అవిజ్ఞత అవుతుంది. ఎన్నికల ముందు అధికారంలోనున్నవారిని బలహీనపరిస్తే కాంగ్రెస్‌కే ముప్పువస్తుంది. పైగా ఆమె అప్పుడే ఒక నిర్ణయానికి ఎందుకు రావాలి? ఎన్నికలైన తరువాత, బలం ఎవరికుంటే వారిని సమర్థించవచ్చును.

In the Court of the District Judge - CUDDAPAH.

O. P. No. 32 of 1966.

A. B. Adisesha Reddy & others —Petitioners.

Nil —Respondents.

ఈ నెంబరు పిటీషనర్లు కీర్తిశేషురాలైన A. B. Chngamma (wife of 1st పిటీషనరు) 28-2-50 తేదిన గుంతకల్లులో గతించుటచేత ఆమె తాలూకు యావదాస్తికి పిటీషనర్లు హక్కుదార్లు అనియు Postal Endorsement Assurance Policy నెం. 12311-C రు, 4-11-1935 తేదిన రూ. 5500/- లు రావలసి యుండుటచేత సదరు మొత్తమును పిటీషనర్లు రాబట్టుకొనుటకుగాను సక్సెషన్ సర్టిఫికేటుకు కోరి పిటీషన్ దాఖలుచేసి వుండేటందునవాయిదా 13-7-1966 తేదికి యున్నది. ఎవ్వరికైనా ఆక్షేపణయున్నయెడల సదరు తేదిన పై కోర్టువారి యెదుట హాజరై మనవి చేసుకోవలయును.

—జి. కృష్ణమూర్తి,
అడ్వకేటు - కడప.

ఈ వారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

బెంగాల్‌లోకూడా యిట్లానేవుంది పరిస్థితి. మాజీ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ అజయ్ కుమార్‌ముఖర్జీని కాంగ్రెస్‌నుండే బహిష్కరించేశారు. క్రమంగా పొక్కొక్కరాష్ట్రంలో కాంగ్రెస్‌లోనే కల్లోలాలు పుడుతున్నాయి. ఇవన్నీ ఎక్కడకు దారితీస్తాయో?

' ' '

వచ్చే ఎన్నికలతర్వాత ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, కేరళలలో కాంగ్రెస్ అధికారంలో వుండబోదని జనసంఘం అధ్యక్షులు శ్రీ మధోక్ జోస్యం చెప్తున్నారు. ప్రతిరాష్ట్రములో కాంగ్రెస్‌వాళ్లు యిట్లా సిగపట్లు పట్టుకొంటుంటే ప్రతిపక్షాల జోస్యాలు నిజంగాకుండా ఎట్లాపోతాయి?

' ' '

స్వతంత్రపార్టీ జనకులు శ్రీ రాజాజీగారు మొన్నొకసభలో మాట్లాడుతూ కామరాజ్‌గార్నికూడా తమ పార్టీలో చేరిపొమ్మని ఆహ్వానించారు. పూర్వం ప్రధాని ఇందిరాగాంధీకి యిట్లాంటి ఆహ్వానమే అందజేశారు. మళ్ళీ ఆమె ప్రధానిగా వుండడం తమకుఆక్షేపణలేదని మొన్ననేగదా ఆయన అన్నది. ఆహ్వానించినంతమాత్రం చేత వాళ్ళతో చేరిపోతారని కాదుగాని యిట్లా అందర్నీ ఆహ్వానించుకొంటూ పోతుంటే స్వతంత్ర సిద్ధాంత స్వరూపం మాసిపోయి అదికూడా నానా గోత్రక్యం కాదా అని సందేహం. అంతే!

' ' '

మళ్లీ అజ్ఞాత నాగనాయకులతో ప్రధాని ఢిల్లీలో చర్చలు జరుపుతారట. ఈచర్చలు తెగేదెప్పుడు? తెల్లారేదెప్పుడు?

' ' '

మళ్లీ బొంబాయివద్ద రైల్లు ఢీకొని ప్రమాదం జరిగింది. చాలమంది గాయపడ్డారు. ఏమిటీ రైలుప్రమాదాలు! సిగ్నలింగ్‌సిస్టమ్‌లో, సిబ్బందిలో తీవ్రలోపాలున్నాయని స్పష్టంగావడంలేదా?

' ' '

అశోకమెహతాగారు 28 తేది నుంచి రష్యాలో పర్యటిస్తున్నారు. ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి పశ్చిమయూరప్ రాజ్యాల పర్యటనలో వున్నారు. భిక్షాపాత్ర నింపుకొని రావడమేగదా వీరి వుద్దేశ్యం!

ప్రధాని ఇందిరాగాంధీ స్వర్ణసింగ్ సమేతులై జులై 8 తేదినుండి అరబ్‌రిపబ్లిక్, యుగొస్లావియా, రష్యాలు చూచుకొని 17 వ తేదికి తిరిగివస్తారు.

' ' '

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా ప్రఖ్యాత ఆంగ్ల ఆచార్యులు శ్రీ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్‌గారు నియమితులయ్యారు. దౌర్భాగ్యమైన రాజకీయాలతో కల్లోలమైవున్న ఆ విశ్వవిద్యాలయం వీరి నియామకంవల్లనైనా బాగుపడగలదేమోనని విశ్వసిద్దాం.

చిత్ర జగత్

(9-వ పేజీ తరువాయి)

ఇకపై భారతదేశంలో చిత్ర ప్రదర్శన పోటీ జరపకూడదని ప్రపంచ ఫిలిం సంస్థ సభ్యులు నిర్ణయించుకున్నారు. ప్రదర్శనలు బాయ్‌కాట్ చేస్తామన్నారు. ఎంత అవమానం! బయటవారికేకాదు, ఆసియాపత్రికల వారికి అలాగేఅవమానంజరిగింది. చివరకు ప్రపంచసంస్థ అధ్యక్షుని ఒప్పించి మరలా పోటీలు జరపడానికి అనుమతి తీసుకున్నారు.

తీరా జరిగాక, బహుమతిపొందినచిత్రం ఉత్తమచిత్రంగానే బహుమతి యిచ్చారు, 'గాంపరాలయ' అనే ఓసింహళ చిత్రానికి. దానికి బహుమతియిచ్చారుగదా అదేంతటి కళాఖండమో అని పోయిచూస్తే నాలుగు అస్పోలు కావలసివచ్చాయి. అంత చచ్చు చిత్రానికి బహుమతి, అందునా ఉత్తమచిత్రంగా. అచిత్ర దర్శకుడు రాయ్‌గారి శిష్యుడట. ఆ పోటీలలో న్యాయనిర్ణేతల సంఘం అధ్యక్షుడు సత్యజిత్ రాయ్‌గారే. సాక్షాత్తు. ఈ ఏడాది ఏ గంపకు ప్రథమ బహుమతియిస్తారోననే భయంగావుంది.

ఆ 'గంపరాలయా' కన్న ఇరవై, ముప్పయిఏళ్లనాడు వచ్చిన తెలుగుచిత్రాలు వెయ్యిరెట్లు నయం...ప్రభుత్వం గుణాన్ని గ్రహించి అభిమానాలకు స్వస్తిచెప్పాలి.

ఛానూపిక్చర్స్‌లో కృష్ణంరాజు బదులు రామ్మోహన్?

ఛానూపిక్చర్స్‌పతాకంలో శ్రీ బి.రామిరెడ్డిగారు ఒక సాంఘికాన్ని తీస్తారని, దానికి ప్రత్యగాత్మ దర్శకుడని వినిపించింది. ఆ చిత్రంలో కృష్ణకుమారి కృష్ణంరాజు కొత్తరకం దాంపత్యం నెరపుతారని, అందుకు అవకాశం యిస్తానని శ్రీ ప్రత్యగాత్మ హామీ యిచ్చారు. అయితే చిలకా గోరింకా విడుదలైంది. దానితో నిర్మాతలు కృష్ణంరాజుబదులు రామ్మోహన్‌ను తీసుకోవాలని పట్టుబడుతున్నట్లుతెలుస్తోంది. ఒక్క చిత్రంతోనే కృష్ణంరాజుపై ఆశ వదులుకున్నారా? శ్రీ ప్రత్యగాత్మ యిచ్చినమాట ప్రకారం కృష్ణంరాజునే వుంచుకుంటారో, ప్రొడ్యూసర్లు యిష్టపడడం లేదన్నసాకుతో కృష్ణంరాజును వదలుకుంటారో చూడాలి. ఏమైనా, చిలకాగోరింకా పేద్ద విజయం పొందడంలేదని తెలుస్తున్నది. మద్రాసులో పత్రికలకు చిలకా గోరింకా చూపించలేదు గనక, ఏ నిర్ణయంచేసినా పాఠకులే చేయాలి.

ఆగస్టులో 'హంతకు లొస్తున్నారు' జాగ్రత్త!

తెలుగులో క్రైమ్, డిటెక్టివ్ చిత్రాలు తీయాలంటే యిబ్బందే. ప్రేక్షకులం ఏమంటారోనని, జానపదాలు శ్రీ విఠలాచార్యతో తీసిచూసి, విసుగెత్తి శ్రీ ఎస్. డి. లాల్ పూర్తిగా క్రైమ్, డిటెక్టివ్ థ్రిల్లర్ అయిపోయివాడు. మొనగాళ్లకు మొనగాడు తర్వాత ఈ 'హంతకులొస్తున్నారు జాగ్రత్త' ప్రారంభించాడు. పూర్తి చేస్తున్నారు. పి. యస్. ఆర్. పిక్చర్స్ వారి ద్వితీయ చిత్రంగా వస్తోన్న దీని నిర్మాత శ్రీ పింజల సుబ్బారావు.

నటవర్గం:- అంజలి, గీతాంజలి, గుమ్మడి, పద్మనాభం, చలం, రామకృష్ణ, రామనాగయ్య, ప్రభాకరరెడ్డి, ఉదయకుమార్, త్యాగరాజ మాలి. తమిళంలో విజయవంతమైన 'నావల్' దీనికి ఆధారం. నావల్‌కు ఇంగ్లీషు చిత్రం 'డెస్పరేట్ అవర్స్' ఆధారం. దాని బాగోగులు చూడడానికి తెలుగు ప్రేక్షకులకు లాల్ బ్రదర్స్, పింజల సుబ్బారావు ఆధారం. ఒకే సెట్, ఏకబిగిని, అనతికాలంలో తయారయ్యే ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తే, తెలుగుపరిశ్రమ మరో కొత్తబాట తొక్కడానికి కొంత అవకాశం వుంటుంది.

మూగమనసుల్ని మరిపించి మురిపించే 'కన్నెమనసులు'

"సుక్కలాంటి సిన్నోడు సోకుచేసుకున్నాడు" అనేపాటను ఇటీవల శ్రీరంగపట్టణంప్రాంతంలో చిత్రీకరించడంతో 'కన్నెమనసులు'షూటింగు దాదాపు పూర్తి అయింది. చిత్రంలోని 9 పాటలలో 7 పాటలను నీలగిరి, హార్సిలీ మొదలైనచోట్ల చిత్రీకరించారు. ఎక్కువ భాగం ఔట్‌డోర్‌లో చిత్రీకరించడంవల్ల ఒక్కసారి 'మూగమనసులు' జ్ఞాపకంవస్తుంది. కొద్ది పాటి పాచ్‌వర్కుమాత్రం మిగిలివుంది.

ఇందులో ఒకపన్నివేశచిత్రీకరణ సందర్భంలో కృష్ణ పడిపోవడంవల్ల ఒకరోజు షూటింగ్ ఆగిపోయింది. హార్సిలీకొండలలో ఆడుతూ పాడుతూంటే సుకన్యమోచేతులు, మోకాళ్లు విరగగొట్టుకునే పర్యంతంఅయింది. అలాగే స్నానఘట్టంలో ఒకపెద్దపాము సుకన్యను లా చేయడానికి వచ్చింది. అయితే యూనిట్‌లోని హేమాహేమీలు ఆ నీటిపాముకు ఆ చాన్సు కలుగనీయలేదు.

అగ్గిబరాటా తర్వాత విఠలాచార్య 'అగ్గిదొర'

అగ్గిబరాటా రికార్డులు పగలగొట్టడంతో కలిగిన వుత్సాహంతో శ్రీ విఠలాచార్య శ్రీ ఎన్. టి. రామారావుతో ఈసారి 'అగ్గి దొర' ప్రారంభిస్తున్నారు. 'అగ్గి' బాగా అచ్చివచ్చినట్టుగావుందికాబోలు! అసలు సాంఘిక చిత్రంతీసే సంకల్పం శ్రీ విఠలాచార్యకు లేనట్లు కనిపిస్తోంది.

పి. ఏ. పి. సంస్థ చిత్రాలు తియ్యదా?

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ విజయపతాక క్రింద శ్రీ అనుమోలు వెంకటసుబ్బారావుగారు నిర్మించినవి కళాఖండాలే. భార్యాభర్తలు, పునర్జన్మ, మనుషులు మమతలు, ఇల్లరికం, నవరాత్రి యిటువంటి చిత్రాలు నిర్మించిన శ్రీ సుబ్బారావుగారు ఇతరత్రా వ్యాపారమిషతో సినిమారంగానికి దూరం రావడం, అభిలషణీయంకాదు. శ్రీ సుబ్బారావు తన సంకల్పాన్ని మార్చుకుని, తెలుగు చిత్ర చరిత్రలో అపూర్వసృష్టి జరపాలని కోరుదాం.

—

భావకెరటాలు

(4వ పేజీ తరువాయి)

గారు. అంటే శత్రువునుకాదు శత్రుత్వాన్ని చంపాలి అనేది స్థితప్రజ్ఞుని దృష్టి.

జీవితం అనేది పొరవరం. ఊపిరిపీల్చి జీవించడానికి ప్రతిపాణికీ హక్కువుంది. అంతేకాదు ఇతరులకి కష్టంకలుగని పద్ధతిలో జీవించేహక్కు కూడావుంది. దానికి అడ్డువెళ్ళేదానికి ఎదుటివాడికి హక్కులేదు, తనకు కష్టం కలిగితేనప్పు, కష్టంకలగడం వేరు, కలిగించనుకోవడం వేరు. కలిగించటూ అలజడి పెట్టడం ప్రస్తుతం మనలో చాల యెక్కువగానేవుంది. అహల్య అంత రాన్ని రాయిచేసిన గౌతముడు, సీతమీద నిందమోపిన చాకలివాడూ యీ కోవకు చెందినవారే.

ఇరుకుబ్రతుకు బ్రతికేకన్నా స్వేచ్ఛగా, విశాలంగా జీవించడంలో యెంతో ఆనందం, తృప్తి, శాంతి, సుఖం వున్నాయో తెల్సుకోవాలి. ఈ పట్టిలోని 'ఎలిమెంట్స్' తోనే మానవుల్ని చేశాడు ఈశ్వరుడు. కాని ప్రతి ప్రతిమలోనూ తనలోని పొరవన్ను కదుకుకొని కాంతి కలిగించుకొంటాడు వున్నతుడు. నీచుడు అమృతం తను భరించడమేగాకుండా యితరుల ముఖాలకు పులుముతాడు.

మనలను పాలించేశక్తులు ఎన్నోవున్నా మనలోని సు...శితదృష్టి, విజ్ఞానంతో లోపాల్ని చూడగలగడంకన్నాఔన్నత్యాన్ని చూసి అంగీకరించి, ఆదరించడానికి పువయోగపడితే ఎంత బాగుండు!

మైత్రి, కరుణ, ముదిత కావాలంటారు జ్ఞానులు. The best portion of a good man's life is little, nameless, unremembered acts of kindness and love- అని అంటాడు పాశ మహాకవియిత.

లోక దౌష్ట్యాలను అనుభవించి వాటివల్ల కలిగిన అనుభూతులను ఎందరో మహానుభావులు వ్యక్తంచేశారు. లోకాన్ని సంస్కరించాలనుకొనేవారు యితరులకు బోధకాదు, లోకాన్ని సంస్కరించేది ఆదరణ పరత్వం. లోకం సంగతి లోకేశుడు చూసుకొంటాడు, ముందు నిన్ను నీవు మార్చుకో.- ముందు నీ కంట్లో వున్న దూలాన్ని తీసేసుకో, తర్వాత పరునికంట్లో నలుసును వెతుకుదువుగాని– అని క్రీస్తు పూరకే అన్నాడా? "స్వీయలోపమ్ము నెరుగుట పెద్దవిద్యె, లోపమెరిగినవాడె పూర్ణుడగునరుడు." అని గాలిబ్ పూరకే అన్నాడా?

మానవుడు దైవసమానుడు (Superman) గా మారాలని మహనీయుల సాధన. మనిషి మనిషిగానైనా జీవించను మనం సాధన చేయాలిగదా ముందు. కుజీవులను, బలహీనులను, దుర్మార్గులను, వ్యసనపరులను సహించి ప్రోత్సాహమిచ్చే యీ రోజుల్లో ప్రపంచానికి విముక్తి వుందా?

—

శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ అగ్రికల్చర్

తిప్పరాజువారివీధి — నెల్లూరు

సెంట్రల్ గవర్నమెంటు రికగ్నైజుడు కోర్సులు ఆంధ్రప్రదేశ్ – మద్రాసు గవర్నమెంటు పరీక్షలు కోర్సు 8 నెలలు మాత్రము. S. S. L. C., P. U. C. మెట్రిక్యులేషన్ ప్యాసు లేక ఫెయిల్ అయినవారు చేరవచ్చును. ప్రాస్పెక్టసు (వివరములు) 50 పై. దరఖాస్తు ఫారము రూ. 3/- లు చెల్లించి పొందవచ్చును- వివరములకు:- కరస్పాండెంటుకు పై అడ్రసుకు తెలుపవలెను.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipprajuvari Street Nellore (A. P.)